# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 1 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 41

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం శుద్ధ ఏకాదశి మ.2.18, రేవతి రా.7.49, వర్జ్యం ఉ.8.24 నుంచి 9.55 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.10 నుంచి 12.54 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు

## అంగారకుడి తరహా వాతావరణంలోనూ
# డ్రోన్లను ఎగరేశారు

- యువత శక్తి పై మోడీ ప్రశంసలు
- పుణె యువత వీడియోను చూడగానే 'చంద్రయాన్ 2 గుర్తుకొచ్చిందని వెల్లడి
- హైదరాబాద్ ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం
- 'ఆ వైఫల్యం శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది'
- మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ

వివరాలు-6లో

అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు.



## నేటి నుంచి పార్లమెంటు శీతాకాల
# సమావేశాలు



6 లో

- సర్, ఢిల్లీ పేలుడుపై చర్చించాలని విపక్షాలు డిమాండ్
- దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ఢిల్లీ వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ నిలదీత షురూ

## గత అనుభవాలు
# భవిష్యత్తు ప్రణాళికలు

- అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నాం
- బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్ తయారీ
- "విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ.. రెండు ప్రధాన అంశాలు
- ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలి
- పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుంది
- మీడియా సమావేశంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి



3 లో

గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో పలువురు మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నట్టు చెప్పారు.

## సీఎం మార్పు లేనట్టే
# కలిసిపోయిన నేతలు



6 లో

కర్ణాటక రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న అస్థిరతకు ఎట్టకేలకు విరామం లభించింది. సీఎం మార్పు ఊహాగానాలు, అంతర్గత విభేదాల ప్రచారంతో వేడెక్కిన వాతావరణాన్ని చల్లార్చుతూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య జరిగిన బ్రేక్ఫాస్ట్ భేటీ రాజకీయ వర్గాల్లో కీలక చర్చకు దారి తీసింది. బెంగళూరులో చోటు చేసుకున్న ఈ భేటీ అనంతరం ఇద్దరు నేతలు మీడియా ముందుకు రావడం, తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది.


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## 2080కల్లా భారత్‌లో జనాభా
# పెరుగుదల ఆగిపోద్ది

- 190 కోట్లకు మించి జనాభా పెరగకపోవచ్చు
- గత రెండు దశాబ్దాలుగా సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం
- ప్రస్తుతం సగటు సంతానోత్పత్తి రేటు 1.9 : ఐఏఎస్‌పీ సర్వే



6 లో

భారత్లో జనాభా పెరుగుదల క్రమంపై కీలక అప్డేట్ వచ్చింది. 2080 సంవత్సరం నాటికి 180 కోట్ల నుంచి 190 కోట్ల రేంజులో దేశ జనాభా స్థిరీకరణ జరగొచ్చు. ఈవిషయాన్ని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా భారత్లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' (టీఎఫ్ఆర్) క్రమంగా తగ్గుతోందని, ఈ అంశం ప్రభావంతోనే 2080 నాటికి జనాభా స్థిరీకరణ జరుగుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గానే ఉందని, ఇది 'రీప్లేస్మెంట్ లెవల్' 2.1 కంటే తక్కువని ఆయన చెప్పారు. జనాభా పెరుగుదలలో వేగం తగ్గిన తీరుకు ఈ గణాంకాలు నిదర్శనాల లాంటివన్నారు.

## వీ హబ్ ఆధ్వర్యంలో తొలి వీ ఎనేబుల్
# ప్రోగ్రామ్ గ్రాడ్యుయేషన్



2 లో

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు
- 21 కళాశాలల నుండి 600 మంది యువతకు తొలి బ్యాచ్‌గా గ్రాడ్యుయేట్
- మహిళలు ఇప్పుడు ఇన్నోవేటర్లు, నాయకులుగానూ ఎదుగుతున్నారన్న మంత్రి

మహిళా పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన దేశంలోనే తొలి సంస్థ వీ హబ్ తన ప్రతిష్టాత్మక విద్యార్థి కేంద్రిత కార్యక్రమం వీ ఎనేబుల్ తొలి కోహోర్ట్ గ్రాడ్యుయేషన్‌ను ఘనంగా నిర్వహించింది.

## తెలంగాణ వ్యాప్తంగా
# ఉత్సవాలు


తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ రోడ్ మ్యాప్ ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




3 లో

తెలంగాణ రాష్ట్రం దేశంతోనే కాదు, ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్ మంత్రులు తయారు చేసిన తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ రోడ్ మ్యాప్ ను సమాజం ముందు ఉంచ బోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు సెక్రటేరియట్ లో తెలంగాణ రైజింగ్- 2047 పాలసీ డాక్యుమెంట్ , తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పైన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటు అయ్యి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ పేరిట డిసెంబర్ 1 నుంచి ఆరవ తేదీ వరకు ఉమ్మడి జిల్లాల వారిగా ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు.

## అంతా ఇంతే!




ఇందిరమ్మ చీరేమో...

## మంత్రి కోమటిరెడ్డిపై
# బీసీల ఆగ్రహం

- రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేపథ్యం బీసీల నిరసనలు
- బీసీలకు పదవి అడ్డుకోవడంపై సర్వత్రా నిరసన
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నేతలు
- బీసీ నేతను అడ్డుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- తెలంగాణ ఉద్యమ నేత పున్న కైలాస్ నేత



తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో ఉద్యమ నాయకుడు బీసీ నేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇస్తేనే మంత్రి కోమటిరెడ్డికి నచ్చడం లేదు.



8 లో

తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు బీసీ ఉద్యమం ఉధతంగా జరుగుతున్న పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి బీసీ నేతకు పదవి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నారు.

## సీఎం పర్యటన
# విజయవంతం చేయండి

- హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు
- శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్
- హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



వివరాలు-2లో

హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్ది ఉత్తర తెలంగాణ కోనసీమ చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డిసెంబర్ 3వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటిస్తుండడంతో సిద్దిపేట కలెక్టర్ హైమవతితో కలిసి సీఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## సర్ గడువు పెంపు



6 లో

- వారం పాటు పొడిగిస్తూ ఈసీ ప్రకటన
- తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
- ఈనెల 11 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించిన ఈసీ

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వారం పాటు కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది.



"ధైర్యం అనేది తరచుగా ఎవరైనా గమనించడానికి చాలా కాలం ముందే నిశ్శబ్దంగా తీసుకునే నిర్ణయం."
- లియోరా వెన్షర్



"ఉత్సుకతతో నీరు పోసినప్పుడు మనస్సు వికసిస్తుంది."
- డ్రావెన్ సోలారి



"దయ అనేది నిశ్శబ్దం కూడా అర్థం చేసుకునే భాష."
- మీరా తల్వెన్

# సీఎం పర్యటన విజయవంతం చేయండి

- హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు
- శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం
- గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్ది ఉత్తర తెలంగాణ కోనసీమ చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డిసెంబర్ 3 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటిస్తుండడంతో సిద్దిపేట కలెక్టర్ హైమవతి తో కలిసి సీఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభకు జన సమీకరణ బాగా జరుగుతుండడంతో పాటు వచ్చే వారికి తాగునీటి సౌకర్యాలు , పార్కింగ్ ప్రదేశాలు ,బద్రత తదితర వాటిపై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కి ,ఏటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)కు శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాజీవ్ రహదారి నుండి హుస్నాబాద్ వరకు 4 లేన్ కు, అక్కన్నపేట నుండి హుస్నాబాద్ రోడ్డుకు ,కోహెడ లో నిర్మించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి ,గిరిజన గ్రామాలకు లింక్ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే స్విమ్మింగ్ పూల్ ,వెటర్నరీ హాస్పిటల్ ,ఫిష్ మార్కెట్ , వెజిటబుల్ మార్కెట్ ప్రతిపాదనలు చేశారని వాటికి సంక్షన్ రాగానే వాటి శంకుస్థాపన చేస్తామని తెలిపారు.హుస్నాబాద్ మున్సిపాల్టీ అభివృద్ధికి కేటాయించిన 20 కోట్లు అభివృద్ధి పనులకు , 8 కోట్ల రూపాయలతో హుస్నాబాద్ లో అధునాతన డ్రైవింగ్ ట్రాక్ తో కూడిన ఆర్టీఏ కార్యాలయానికి ,6 కోట్ల రూపాయల తో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు కు , ఉమ్మాపూర్ లో ఉన్న ఫారెస్ట్ లో వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలతో 10 కోట్ల రూపాయల తో అర్బన్ పార్క్ ఏర్పాటు కు శంకుస్థాపన చేస్తారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల కింద బస్సులు ఇస్తారు. హైదరాబాద్ నుండి హుస్నాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభిస్తారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్ కి వెళ్లడానికి దూరం అవుతుండడంతో 70 మంది విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఫేజ్ 1 కింద కరీంనగర్ కొత్తపల్లి హుస్నాబాద్ కి ఫోర్ లైన్ రోడ్డు కి ,250 పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చూసుకొని పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎల్లమ్మ చెరువు , మహా సముద్రం గండి టూరిజం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.పల్లె చెరువు ,కొత్త చెరువు అభివృద్ధి జరుగుతుందన్నారు. హుస్నాబాద్ లో రింగ్ రోడ్డు ఉండాలి ,కబడ్డీ అకాడమీ , డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ , స్టేడియం అభివృద్ధి ,డిగ్రీ కాలేజీ పక్కన స్థలంలో పార్క్ అభివృద్ధి కి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నారు. వంగర లో నవోదయ పాఠశాలకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్కతుర్తి లో జంక్షన్ అభివృధి చేసుకున్నామని అక్కడే ఐటీ బాసర ఏర్పాటు కు కృషి చేస్తున్నాంమని హామీ ఇచ్చారు. గోడౌన్ ల నిర్మాణాలకు మంజూరు అయిందనీ,హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ కి భూసేకరణ పూర్తయిందని దీని ద్వారా ఉపాధి కల్పన జరిగి ఆర్థిక వృద్ధి సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.గౌరవెల్లి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు అవుతున్నాయని ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ సస్య శ్యామలం చేస్తామని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు , మహిళలకు చీరలు, సున్నా వడ్డీ రుణాలు , పంపిణీ జరుగుతుందని ,గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సర్పంచ్ ఎన్నికలపై చిగురు మామిడి, హుస్నాబాద్ రూరల్ , టౌన్ , ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి జన సమీకరణ లో భాగంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరు పై నేతలకు దిశా నిర్దేశం చేశారు.నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయాలనీ సూచించారు. అందుకోసం నేతలంతా సమన్వయం చేసుకోవాలని సూచించారు. పార్టీ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటూ ఇతర పార్టీల నుండి చేరాలనుకునే నేతలు స్థానిక నేతల సమ్మతితో చేరేలా చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షులకు సూచించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థి ఒక్కరే ఉండి వారు గెలవడానికి మిగిలిన నేతలంతా ఐక్యంగా పని చేయాలనీ ఆదేశించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అయిన నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్న వడ్లు బోనస్ , రుణమాఫీ ,రైతు భరోసా , ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తన గెలుపు కు ఎలా పని చేశారో మీ అందరి గెలుపు కోసం పనిచేస్తా అని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు , ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు

**సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్ : బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం**

అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి బస్ స్టేషన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ. సంగీత శ్రీనివాస్ చేత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్. సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగీతం శ్రీనివాస్ ను సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సీనియర్ నేత విహెచ్, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప ,ఇతర ముఖ్య నేతలు.. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సంగీతం శ్రీనివాస్ కు అభినందనలు శుభాకాంక్షలు. యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ,జిల్లా కాంగ్రెస్ నాయకులుగా పని చేసి పరిశీలకులు , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఎంపిక జరిగింది.. కరీంనగర్ కు మేడిపల్లి సత్యం ను నియమించారు. సర్పంచ్ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో ధైర్యంగా కాంగ్రెస్ పార్టీ



కార్యకర్తలు పోటీ చేయాలి.. విజయం సాధించాలి. ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చెప్పాలి. ఉచిత బస్సు ప్రయాణం,రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, నియోజకవర్గంకి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుంది ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుంది ,రైతు రుణమాఫీ ,రైతు భరోసా, వడ్లు కి బోనస్ అందిస్తుంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

2009 లో ఎంపీ గా గెలిచినప్పుడు 5 నియోజకవర్గాల్లో మెజారిటీ వచ్చి ఇక్కడ రాలేదు..అయిన ఇక్కడ జడ్పీటీసీ గెలిచాం. సర్పంచ్ లు మనవారు అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు గెలవవచ్చు. సిరిసిల్ల చేనేత వర్గానికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంది. ప్రాజెక్టులు ,రైతాంగానికి సంబంధించి అనేక కార్యక్రమాలు తీసుకుపోయింది. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయలేదు ,ఉద్యోగాలు ఇవ్వలేదు , డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదు. మంచి వర్షాలు కురిసి ప్రాజెక్ట్ లు నిండితే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అంటున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అందరినీ కలుపుకొని పోతూ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కూడా విజయం సాధించాలి అని మంత్రి పొన్నం తెలిపారు.

**హుస్నాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

సెంబర్ 3వ తేదీన హుస్నాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని, బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పరిశీలించారు. అక్కన్నపేట రోడ్డులో ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఆయన, అధికారులకు పలు సూచనలు చేశారు.సభలో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు, నీటి సదుపాయం, పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ"ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులు, భవిష్యత్తు కార్యాచరణను వివరించేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గానికి వస్తున్నారు. ఈ పర్యటనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు" అన్నారు. హుస్నాబాద్‌ను విద్య, వైద్యం, పారిశ్రామికీకరణ, ఉపాధి అవకాశాలు, ఇరిగేషన్ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాల కేంద్రంగా ఉన్న హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి వేగవంతం చేయడానికే ఈ పర్యటన దోహదం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు పలువురు కేబినెట్ మంత్రులు హాజరవుతున్నారని తెలిపారు."హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని మనవి చేస్తున్నాను" అని మంత్రి పిలుపునిచ్చారు.

# నేడు మక్తల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

- మక్తల్- నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతలకు శంకుస్థాపన చేయనున్న సీఎం
- ఈ పథకానికి రూ. 5 వేల కోట్లతో శ్రీకారం
- బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి వాకిటి శ్రీహరి
- పడమటి ఆంజనేయ స్వామి కోనేరు పునః ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటన సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు మంత్రి వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టపోతున్నామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ నేను గెలిస్తే ఊహించని అభివృద్ధి చేస్తా అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం వేలకోట్ల రూపాయల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారని మంత్రి తెలిపారు. మక్తల్- నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథకానికి దాదాపు 5వేల కోట్ల రూపాయలతో సీఎం శంకుస్థాపన చేస్తున్నారని తెలిపారు. భూ నిర్వాసితులకు 14 లక్షలతో పాటు అదనంగా ఆరు లక్షలు కలిపి మొత్తం ఎకరాకు 20 లక్షలు ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది అన్నారు. అలాగే మక్తల్, ఆత్మకూర్ మున్సిపల్ పరిధిలో సుమారు 1000 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూడుతున్నారని తెలిపారు. జూరాల వద్ద ఆత్మకూరు గద్వాల పట్టణాలను కలిపే బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలియజేశారు. ఆత్మకూరు పట్టణంలో 50 పడకల ఆసుపత్రిని సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభిస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేడు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు చాపర్‌లో హైదరాబాద్ నుండి నేరుగా ఆత్మకూరు చేరుకుంటారని, ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి రెండున్నర గంటలకు బయలుదేరి మక్తల్ చేరుకుంటారని తెలిపారు. అనంతరం మక్తల్ పట్టణంలో బహిరంగ సభ ఉంటుందని సభ ను విజయవంతం చేయాలని కార్యకర్తలకు మంత్రి వాకిటి శ్రీహరి పిలునిచ్చారు.

పడమటి ఆంజనేయ స్వామి కోనేరు పునః ప్రారంభం

నిన్న ఆదివారం రోజు మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయస్వామి పునర్ నిర్మించిన కోనేరును రాష్ట్ర క్రీడా,పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘనంగా ప్రారంభించారు. గత కొన్ని దశాబ్దాలుగా మరుగున పడి ఉన్న ఈ కోనేరును మంత్రి సొంత నిధులతో పునర్ నిర్మించారు. పునర్ నిర్మించిన కోనేరుకు నిన్న ఆదివారం నాడు పూజలు చేసి మంత్రి సతీ సమేతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.... పడమటి ఆంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుండి ప్రారంభం కానున్నాయని తెలిపారు వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని తెలియజేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆంజనేయ స్వామి కోనేరు మరుగున పడిపోయిందని విమర్శించారు. కాగా నారాయణపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి పుష్కరిణి (కోనేరు) పునరుద్ధరణ పనులను మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో చేపట్టడంతో పనులు



ముమ్మరంగా సాగుతూ వచ్చాయి.

గత నెల రోజులుగా కొనసాగుతున్న కోనేరు పునరుద్ధరణ పనులు ఊపందుకుంటూ వచ్చాయి. అపమృత్యు దోష పరిహారకుడిగా కోరిన కోరికలు తీర్చే స్వామిగా భక్తులచే పూజలందుకుంటున్న శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారిని స్వయంగా జాంబవంతుల వారి ప్రతిష్టించారని ప్రతీతి. పశ్చిమముఖంగా ఆంజనేయ స్వామి దేవాలయాలు భారతదేశం మొత్తంలో రెండే ఉన్నట్లు అందులో దక్షిణ భారతంలో ఉన్న ఆలయం మక్తల్ పట్టణం లోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంగా ప్రసిద్ధి చెందింది .గత కొన్ని దశాబ్దాలుగా కోనేరు మరుగునపడగా తాజాగా దీనికి పునర్వైభవం తెస్తున్నారు. ముఖ్యంగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తున్న స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో కోనేరు పునరుద్ధరణ జరపడం విశేషం. ఈ బ్రహ్మోత్సవాలకు కోనేరును పూర్తి చేయించి భక్తులకు స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించడం గమనార్హం.

# వీ హబ్ ఆధ్వర్యంలో తొలి వీ ఎనేబుల్ ప్రోగ్రామ్ గ్రాడ్యుయేషన్

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు
- 21 కళాశాలల నుండి 600 మంది యువతకు తొలి బ్యాచ్‌గా గ్రాడ్యుయేట్
- మహిళలు ఇప్పుడు ఇన్నోవేటర్లు, నాయకులుగానూ ఎదుగుతున్నారన్న మంత్రి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మహిళా పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన దేశంలోనే తొలి సంస్థ వీ హబ్ తన ప్రతిష్టాత్మక విద్యార్థి కేంద్రిత కార్యక్రమం వీ ఎనేబుల్ తొలి కోహొర్ట్ గ్రాడ్యుయేషన్‌ను ఘనంగా నిర్వహించింది. తెలంగాణలోని 21 ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల నుండి మొత్తం 600 మంది యువ మహిళలు ఈ తొలి బ్యాచ్‌గా సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్‌లోని భవనం వెంకట్రాం ఆడిటోరియం, బీఆర్‌అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు మహిళా విద్యార్థులను అభినందించారు. ఆయన మెరిట్ సర్టిఫికెట్లు, అవార్డులు, ప్రశంస పత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ప్రముఖ సినిమా నిర్మాత ప్రియాంక దత్, ఒలింపియన్, బ్యాడ్మింటన్ ఛాంపియన్ మరియు ఫౌండర్ జ్వాల గుత్త అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ శ్రీమతి జ్వాల గుత్త హాజరై విద్యార్థులకు ప్రేరణనందించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ "మహిళలు సమస్యలు పరిష్కరించేవారు. ఇప్పుడు వారు ఇన్నోవేటర్లు, నాయకులుగా మారుతున్నారు" అని మంత్రి అన్నారు."మీ గురించి చెప్పడానికి ఒకే పదం ఉంది. మహిళ. అది పేరు కాదు, నినాదం కాదు. అది మీ కథ" అని ప్రారంభించారు. "నిజమైన మహిళా సాధికారత ఆదేశాలతో, ఆవిష్కరణలతో ప్రారంభం కాదు. అది ఇంట్లోనే మొదలవుతుంది. తండ్రి 'నీపై నాకు నమ్మకం ఉంది' అని చెప్పినప్పుడు మొదలవుతుంది. 'ఎప్పుడు సెటిల్ అవుతావు?' అన్న ప్రశ్న మారి, 'ఏమవ్వాలనుకుంటున్నావు?' అన్న ప్రశ్న వచ్చినప్పుడు సాధికారత నిజమౌతుంది" అన్నారు. వీ హబ్ 1.0 మహిళలు ప్రారంభించగలరని నిరూపించింది. వీ హబ్ 2.0 మహిళలు పెరుగుతారని, వ్యాపారాలను స్కేలు చేస్తారని నిరూపిస్తుంది. దేశంలో మహిళలు వ్యాపారం ప్రారంభించడానికి, కొనసాగించడానికి, విజయవంతం కావడానికి తెలంగాణను ఉత్తమ రాష్ట్రంగా చేయడం మా లక్ష్యం" అని తెలిపారు. తదుపరి మహిళా ఉపాధి వేగంగా పెరుగుతున్న గణాంకాలను వివరించారు: 2017–18 నుండి 2023–24 వరకు మహిళల ఉద్యోగాల్లో పాల్గొనడం 22 శాతం నుండి 40.3 శాతంకి పెరిగింది. మహిళా నిరుద్యోగం 5.6 శాతం నుండి 3.2 శాతంకి తగ్గింది. గ్రామీణ మహిళా ఉపాధి 96శాతం పెరిగింది, పట్టణాల్లో 43శాతం పెరిగింది. స్వయం ఉపాధి 51.9 శాతం నుండి 67.4 శాతంకి పెరిగింది. తెలంగాణలో మహిళల ఎల్ఎఫ్‌పీఆర్ 52.7 శాతం జాతీయ సగటు 45.2శాతం కంటే గణనీయంగా ఎక్కువ. "మీరు మార్పుకు రూపం. మీ వల్లే రాష్ట్రం, దేశం మారుతోంది. ఎవరో మార్పు జరిగిందా అని అడిగితే, వాదించవద్దు చిరునవ్వుతో 'నన్ను చూడండి' అని మాత్రమే చెప్పండి" అని మంత్రి శ్రీధర్ బాబు ఈసందర్భంగా విద్యార్థులను ప్రేరేపించారు. వీ హబ్ సీఈఓ సీత పల్లాచొల్ల మాట్లాడుతూ: వీ ఎనేబుల్ ఒక ప్రోగ్రామ్ కాదు ం ఇది ఒక ఉద్యమం. సరైన ఎక్స్‌పోజర్, నైపుణ్యాలు, విశ్వాసం ఇస్తే యువ మహిళలు ఏమి చేయగలరో ఈ 600 మంది గ్రాడ్యుయేట్లు నిరూపించారు. వారు భవిష్యత్తులోకి అడుగు వేయడం కాదు భవిష్యత్తునే సృష్టిస్తున్నారు" అని చెప్పారు. వీ ఎనేబుల్ ప్రోగ్రాం ప్రభావం 7,500ం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాము. 21 కళాశాలల 600 మంది విద్యార్థులకు నిర్మిత శిక్షణ, పరిశ్రమ పరిచయం, ఎంట్రప్రెన్యూర్షిప్ మార్గదర్శనం చేశాం. 125 మంది విద్యార్థుల ద్వారా వ్యాపారాలను అన్వేషించడం ప్రారంభించారు. 30ం మంది సోషల్ ఇన్నోవేషన్ క్లబ్ నాయకులు, 18,900ం గంటలు మెంటరింగ్, నిపుణుల సెషన్స్ నిర్వహించడం జరిగింది. 4,000ం గంటలు లింక్డ్ లెర్నింగ్ కోర్సుల పూర్తి చేశారు , 20 లైవ్ ఇండస్ట్రీ ప్రాజెక్టులు 100ం ఇంటర్న్‌షిప్‌లు చేశారు , 580ం మంది విద్యార్థులకు వాస్తవ పరిశ్రమ అనుభవం సంపాదించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లు, అబ్లీవర్స్ వంటి ప్రత్యేక సామాజిక ఆవిష్కరణ ఆలోచనలు,హెచ్‌సీఎస్‌సీ లో చేరిన విద్యార్థుల విజయ కథలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# రైతాంగ పోరాటం నుండి ఎదిగివచ్చిన ఉపాధ్యాయ నాయకుడు కె.నారాయణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రాంత బలమైన రైతాంగ పోరాటం నుండి ఎదిగి వచ్చిన ఉపాధ్యాయ నాయకుడు కామ్రేడ్ కె.నారాయణ అని తెలంగాణ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. ఆదివారము స్థానిక బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ టీపీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కె.నారాయణ ఎల్లప్పుడూ అలసట లేకుండా తాము ఎంచుకున్న రాజకీయాల కొరకు, ఉపాధ్యాయ సమస్యల కొరకు సమాజంలో అందరికీ సమాన అవకాశాలు అందాలని చివరి వరకు పనిచేశారు. పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల హక్కుల కొరకు పిఆర్టియు సంఘం స్థాపనలో క్రీయాశీలక భూమికను పోషించిడమే కాకుండా ఆ సంఘానికి రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారని, తదుపరి సమాజంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా సమాజ మార్పు కొరకు కృషి చేయాలనే ఆలోచనతో ఏపీటీఎఫ్ తెలంగాణ ప్రాంతానికి విస్తరింప జేయడంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు.

ఏపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను అభ్యుదయ భావాలు గల వారిగా నిబద్ధతతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే వారుగా మార్చడంలో కె.నారాయణ ముందున్నారని, ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపకల్పనలో క్రియాశీలకంగా పనిచేశారని, విద్యా రంగంలో ఏర్పడిన అనేక సమస్యల పరిష్కారానికి ముందున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ చక్రధరరావు మాట్లాడుతూ విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడిన వారిలో నారాయణ గారు ఒకరని విద్యా పరిరక్షణ కమిటీ ఉపాధ్యక్షుడుగా పనిచేస్తూ అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో ముందు వరుసలో కృషి చేశారన్నారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ నారాయణ గారు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఫెడరేషన్ కు సహాయం అందించేవారని, అడ్వకేట్ గా ఉపాధ్యాయుల సమస్యలను న్యాయస్థానంలో పరిష్కరించటంలో ఎంతో చేయూత ఇచ్చారని నారాయణ గారు లేని లోటు ఫెడరేషన్ తో పాటు ఉపాధ్యాయ లోకానికి సమాజానికి తీరని నష్టం అని అన్నారు. ఈ సంతాప సమావేశం లో ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పీ.రంగారావు, న్యూ డెమోక్రసీ నాయకులు గోవర్ధన్, ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు టి.హనుమాండ్లు, టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి కొండల్రెడ్డి, అశోక్ కుమార్ పూర్వ ప్రధాన కార్యదర్శి




వి మనోహర్ రాజు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మాణిక్ రెడ్డి ,ట్రైటా రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, ఉపాధ్యాయ దర్శని ప్రధాన సంపాదకులు పి.నాగిరెడ్డి, ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎ.శంకర్ తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో నారాయణ సార్ కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన ఉపాధ్యాయులు నారాయణ సార్‌కు జోహార్లు తెలియజేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామంలో ఆసక్తికర ఘటన

- సర్పంచ్‌గా మాజీ మావోయిస్టు ఏకగ్రీవం
- సీఎం చొరవతోనే ఏకగ్రీవం అయినట్లు ప్రచారం



తెలంగాణ బ్యూరో\ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సంబరాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఏకగ్రీవాలు మిన్నంటాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఊర్లో ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. సీఎం సొంతూరు నాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి సర్పంచ్‌గా మాజీ మావోయిస్టు, మల్లేపాకుల వెంకటయ్య (అలియాస్ మోహన్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ స్వయంగా ఈ విషయంలో చొరవ తీసుకుని గ్రామస్థులతో చర్చించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి, సర్పంచ్ పోటీకి అనేక మంది ఉత్సాహం చూపారు. అయితే.. చివరకు సీఎం చొరవతో గ్రామాభివృద్ధికి పాటుపడ తారనే ఏకైక లక్ష్యంతో గ్రామస్థులంతా ఏకమయ్యారు. వెంకటయ్యను ఏకగ్రీవంగా అంగీకరించారు. అయితే.. వెంకటయ్యా మాజీ మావోయిస్టు.. 1972లో కొండారెడిపల్లిలో జన్మించిన ఆయన 1994లో గ్రామంలో మావోయిస్టులు పార్టీలో చేరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, గంగన్న, పాన్‌గల్ దళాలలో ర2000 సంవత్సరం వరకు చురుగ్గా పనిచేశారు.

ఉద్యమంలో ఉన్నప్పుడే.. 1999లో నల్గొండ జిల్లా డిండి మండలం వాయిల్‌కోల్‌కు చెందిన మేనమామ కుమార్తె అరుణను ఆయన వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే, 2001లో వెంకటయ్య హింసా మార్గాన్ని విడిచిపెట్టి, కల్వకుర్తి పోలీసుల సమక్షంలో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. అనంతరం.. 2023లో కల్వకుర్తి పోలీసు స్టేషన్‌లోనే హోంగార్డుగా ఎంపికయ్యారు. దాదాపు 20 ఏళ్లకు పైగా పని చేశారు.

## తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



హైదరాబాద్: తెలంగాణలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టుల కోసం డిసెంబర్ 8 నుంచి 29వ తేదీ వరకు తెలంగాణ హైకోర్టు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించనుంది. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 29న రాత్రి 11.59గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. నియామక పరీక్ష తేదీలు, సమయం, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, కంప్యూటర్ ఆధారిత పరీక్ష (%జదీ%)కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని త్వరలోనే హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అందువల్ల అభ్యర్థులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని సూచించారు.

## ఘట్‌కేసర్, మైసమ్మ గుట్ట వద్ద రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ వరంగల్ హైవే ఏర్పడిన తర్వాత ఘట్కేసర్, ఎన్టిపిసి ప్రాంతాలలో రోడ్ యాక్సిడెంట్స్ వల్ల చాలామంది చనిపోయారు. ఈ హైవేపై 5 అండర్పాసులు 150 కోట్ల రూపాయలతో సాంక్షన్ చేయడం జరిగింది. మైసమ్మ గుట్ట కాలనీకి, హాస్టల్స్ కు, విద్యార్థులకు రోడ్డు క్రాస్ చేయడం ఇబ్బంది అవుతుందని ప్రజల కోరిక మేరకు ఈ ప్రాంతంలో అండర్పాస్ నిర్మించడానికి అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశం ఇవ్వడం జరిగింది. సంవత్సర కాలంలో పాత అండర్పాస్లతో పాటుగా మైసమ్మ గుట్ట దగ్గర శాంక్షన్ అయినా అండర్ పాస్ కూడా పూర్తిచేసి ప్రజలకు సౌకర్యం కల్పించే ప్రయత్నం చేస్తాం అన్నారు.

## ఎన్నికల నిబంధనను ఉల్లంగిస్తున్న సీఎం రేవంత్

### సీఎం జిల్లాల పర్యటనపై కవిత ఫైర్

తెలంగాణ బ్యూరో\ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనలు చేయడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు గుప్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కవిత ట్వీట్ పెట్టారు. పట్టణ ప్రాంతాల్లో సీఎం పర్యటనలకు.. ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం చేస్తున్నారా.. ?? అని ప్రశ్నించారు. ఎన్నికలు గ్రామాల్లో ఉంటే .. జిల్లా కేంద్రాలకు వెళ్లి ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారా అని ఎద్దేవా చేశారు. అక్కడికి జిల్లా ప్రజలు అందరినీ ప్రభుత్వ సొమ్ముతో తరలించి ఏం సందేశం ఇస్తారని దెప్పిపొడిచారు. ఇది ముమ్మాటికీ ఎన్నికల నిబంధనను ఉల్లంఘించటమేనని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఈ విషయంలో జోక్యం చేసుకుని, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనను వెంటనే నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు.

## కొండగట్టు స్టేజీ వద్ద భారీ అగ్ని ప్రమాదం

### 20కి పైగా షాపులు మంటల్లో పూర్తిగా దగ్ధం

తెలంగాణ బ్యూరో\ప్రతినిధి: జగిత్యాల జిల్లాలోని కొండగట్టు గుట్ట కింద( స్టేజీ వద్ద) ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మొదలైన చిన్న స్పార్క్ క్షణాల్లోనే పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడేలా చేసింది. కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి వరకు దాదాపు 32 బొమ్మల దుకాణాలకు నిప్పంటుకొని సామగ్రి కాలి బూడిదైంది. అగ్ని తీవ్రత ఎక్కువగా ఉండటంతో 20కి పైగా దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు అదుపు చేయడానికి స్థానికులు ప్రయత్నించినా, ప్లాస్టిక్, చెక్క సామగ్రి ఎక్కువగా ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాపించాయి. ఫైరింజన్లు చేరుకునేలోపే ఎక్కువ శాతం దుకాణాలు బూడిదైపోయాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం కోటి రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వ్యాపారులు భారీ మొత్తంలో బొమ్మలు కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నారు. పూజా సామగ్రి, నీటిబాటిల్లు, భక్తులకు అవసరమైన ఇతర వస్తువులు అమ్మే షాపులు ఈ ప్రమాదంలో పూర్తిగా నష్టం చవిచూశాయి. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం ఏదీ సంభవించలేదు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాన్ని తెలుసుకునేందుకు విచారణ ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. మళ్లీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా విద్యుత్ కనెక్షన్లు, షాపుల సేఫ్టీ ప్రమాణాలను పునఃసమీక్షించనున్నట్లు అధికారులు వెల్లడించారు.




"పురోగతి అరుదుగా మర్యాదగా వస్తుందిబి అది గోడలను పడగొడుతుంది."
- జాలెన్ ఆర్వెస్ట్



"ఆశ చివరి నిప్పు, కానీ అది అతిపెద్ద మంటలను వెలిగిస్తుంది."
- సెలా రోవాన్



"జ్ఞానం సమాధానాల నుండి కాదు, మంచి ప్రశ్నల నుండి పెరుగుతుంది."
- కోరిన్ వేల్

# గత అనుభవాల పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు

● అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నాం ● బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్ తయారీ ● "విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ.. రెండు ప్రధాన అంశాలు ● ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలి ● పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుంది ● మీడియా సమావేశంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%=వఝుత్‌స్త్రతీవసఽఎ%) తెలిపారు. సచివాలయంలో పలువురు మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నట్టు చెప్పారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్ తయారు చేసినట్టు పేర్కొన్నారు. "విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ.. రెండు ప్రధాన అంశాలు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలి. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుంది. ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ సంస్థల సహకారంతోపాటు విజన్ డాక్యుమెంట్ తయారీలో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలి. కోర్ అర్బన్ రీజియన్‌ను సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తాం. కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నాం. ఆదాయం పెంచి.. పేదలకు పంచే విధానంతో బలమైన ఆర్థిక వ్యవస్థను తయారు చేస్తాం. 2034 నాటికి ఒక ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం. భారత ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ నుంచి 5శాతం అందిస్తున్నాం. దీన్ని 10 శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నాం. తెలంగాణకు మరో 4 విమానాశ్రయాలు తీసుకొస్తున్నాం. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు ఏర్పాటు కానున్నాయి. హైదరాబాద్-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రంతో అంగీకారం కుదిరింది. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తాం" అని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలను భవిష్యత్తు తరాల కోసం పాలసీ డాక్యుమెంట్ గా జాతికి అంకితం ఇవ్వబోతున్నాం.. ప్రపంచ దేశాల్లో ఉన్న దిగ్గజ కంపెనీలను మన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాం. విజన్ డాక్యుమెంట్ ను తెలంగాణ



రైజింగ్ 2047 గా పిలుస్తున్నాం. విజన్, స్ట్రాటజీ .. రెండు అంశాలు ఇందులో ఉంటాయి. విజన్ డాక్యుమెంట్ లో లక్షలాది మంది భాగస్వాములను చేస్తున్నాం. నీతి అయోగ్,ఐఎస్ బీ లాంటి సంస్థల సహకారంతో డాక్యుమెంట్ ను తయారు చేస్తున్నాం. ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషించి భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించాం. అవుటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని మొత్తం ప్రణాళిక బద్ధమైనఅభివృద్ధి కోసం కోర్ అర్బన్ రీజన్ ఏకానమి గా చూస్తున్నాం.

కాలుష్య రహిత సిటీ గా మార్చడం కోసం ప్రయత్నం చేస్తున్నాం. మెట్రోపాలిటన్ సిటీలు ప్రస్తుతం కాలుష్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. కోర్ అర్బన్ రీజన్ ను సర్వీస్ సెక్టార్ గా మారుస్తున్నాం. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను కోర్ అర్బన్ రీజన్ నుంచి తరలిస్తున్నాం. కోర్ అర్బన్ రీజన్ లో మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. అవుటర్ రింగ్ అవతలి భాగంలో రీజనల్ రింగ్ రోడ్డు రాబోతున్నాయి. రీజనల్ రింగ్ రోడ్డు 360 కిలోమీటర్ల దూరం ఉండనుంది. సెరి అర్బన్ రీజనల్ ఏకానమి గా దీన్ని పిలుస్తాం. భారత్ ఫ్యూచర్ సిటీ తో పాటు అనేక ఈ రీజనల్ లో ఉండబోతున్నాయి. గ్రీన్ ఫీల్డ్ హై వే, బుల్లెట్ ట్రైన్ వంటివి ఇక్కడ రాబోతున్నాయి. మచిలీపట్నం పోర్టుకు కనెక్టివిటీ తీసుకువస్తున్నాం. తెలంగాణ లో ఇంకా ఎయిర్ పోర్టులు రావాల్సి ఉంది. వరంగల్ ,ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండం లో ఎయిర్ పోర్టులు తీసుకురాబోతున్నాం. హైవే,పోర్ట్, ఎయిర్ పోర్టు కనెక్టివిటీ వల్ల పెట్టుబడులు తీసుకువచ్చి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేస్తాం. రీజనల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు మూడో రీజియన్ గా చూస్తున్నాం. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను నిర్వహణ చేయం.. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తాం. తెలంగాణ భూములు విత్తనాలకు ఉత్పత్తి చేయడానికి బాగా అనుకూలం. క్యూర్, ప్యూర్ ,రేర్ లా తెలంగాణ ముఖ చిత్రాన్ని చూస్తున్నాం. ఈ మూడింటిని క్రోడీకరించి తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఉండబోతుంది. తెలంగాణలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నాం. దేశానికి అవసరం అయిన దానికంటే ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నాం. కాని న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వలేకపోతున్నాం. అందరికి విద్య అందుబాటులో ఉన్నప్పటికి నాణ్యమైన విద్య , సాంకేతిక విద్య అందుబాటులో లేదు. అంతర్జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రానికి రప్పించి నాలెడ్జ్ హబ్ ను క్రియేట్ చేస్తాం.

2034 కి వన్ ట్రిలియన్ , 2047 త్రి ట్రిలియన్ డాలర్ ఎకానమి గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. దేశంలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, మా దార్శనికతనే మా భవిష్యత్తు ప్రణాళికలు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు అనేక మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతలో వార్ రూం ఏర్పాటు చేశామని, చైనా, జపాన్ , సౌత్ కొరియా, సింగపూర్ మాకు రోల్ మోడల్.. వాళ్లనే ఆదర్శంగా తీసుకుని పోటీ పడతాం. అంధ్రా, తమిళనాడు ,మరో రాష్ట్రం మాకు పోటీ కాదు. విదేశాల నుంచి నేరుగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా ఉత్సవాలు

### తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ రోడ్ మ్యాప్ ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం దేశంతోనే కాదు, ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్ మంత్రులు తయారు చేసిన తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ రోడ్ మ్యాప్ ను సమాజం ముందు ఉంచ బోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాడు సెక్రటేరియట్ లో తెలంగాణ రైజింగ్- 2047 పాలసీ డాక్యుమెంట్ , తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పైన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ పేరిట డిసెంబర్ 1 నుంచి ఆరవ తేదీ వరకు ఉమ్మడి జిల్లాల వారిగా ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. నేడు డిసెంబర్ 1న నారాయణపేట జిల్లాలోని మక్తల్ , డిసెంబర్ 2న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, డిసెంబర్ 3 న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని హుస్నాబాద్ , 4న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో, 5 న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట , 6న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగే ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు. ఉమ్మడి జిల్లాల మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ ఉత్సవాలకు హాజరవుతారు. రాష్ట్రానికి ఐకానిక్ గా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. విద్యా వ్యవస్థకు సంబంధించిన అంశాలపై విధివిధానాలతో కలిసి ఆలోచన చేస్తారు. డిసెంబర్ 8,9 న ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం. 8 నాడు జరిగే ఉత్సవాల్లో ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో అందించిన ప్రజాపాలన చేపట్టిన అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమాలను చాటి చెప్తాం. తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ లో భాగంగా డిసెంబర్ 9 న త్రి మిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చడానికి భవిష్యత్ లో ఏం చేయబోతున్నాం. ఎలాంటి అభివృద్ధి చేస్తామో దానికి సంబంధించిన విజన్ డాక్యుమెంటరీని విడుదల చేసి సమాజం ముందు ఉంచుతాం. గ్లోబల్ సమ్మిట్ లో విడుదల చేసే తెలంగాణ విజన్ తిలకించడానికి దేశంలో పాటు ప్రపంచంలో వివిధ రంగాల్లో విజయాలు సాధించిన వ్యవస్థలు వాటికి నాయకత్వం వహించిన దిగ్గజాలను ఆహ్వానిస్తున్నాం . గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను



ప్రజలందరూ చూసేలా డిసెంబర్ 11, 12,13 తేదీలలో అవకాశం ఇస్తాం . తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ సెలబ్రేషన్ లో భాగంగా తెలంగాణ ప్రపంచాన్ని ఆకర్షించడానికి ఫుట్బాల్ క్రీడారంగంలో అత్యున్నత స్థాయి సాధించినటువంటి దిగ్గజ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ ని హైదరాబాద్ కు ఆహ్వానించి డిసెంబర్ 13న ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్ ను నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## స్త్రీ, పురుషులు కలిసి అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

### హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమాజ భవిష్యత్తులో కీలకంగా ఉండే స్త్రీ, పురుషులు అన్ని రంగాల్లోకలిసి ముందుకు సాగాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరిచందన దాసరి అన్నారు. తెలంగాణ వాణిజ్య %ు% పరిశ్రమల సమాఖ్య (ఎఫ్‌టీసీసీఐ ) మహిళా నాయకత్వ సమ్మిట్ 2025ను హైదరాబాద్ రెడ్ హిల్స్‌లోని ఫీక్కీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించింది. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి , ముఖ్య అతిథిగా పాల్గొని సమ్మిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "భవిష్యత్తును మార్చగల అత్యంత శక్తివంతమైన పెట్టుబడి అయిన అమ్మాయిని విద్యావంతురాలిని చేయడం. కానీ అంతే ముఖ్యమైనది అబ్బాయిలను కూడా విద్యావంతులుగా చేసి ఇంట్లో, పాఠశాలలో, సమాజంలో ప్రతి అమ్మాయిని గౌరవించడం నేర్పడం. నిజమైన మార్పు కుటుంబాల్లోనే ప్రారంభమవుతుంది. కొడుకు%-%కూతురు మధ్య తేడా చూపడం ఆపినప్పుడు, మనం న్యాయం, మానవతా విలువలు, సమానత్వం ఉన్న ప్రపంచాన్ని నిర్మిస్తున్నాం. పురుష%-%మహిళలు పోటీ కోసం పుట్టలేదు. పరస్పరం ప్రేరణ ఇచ్చుకునేందుకు, కలిసి ఎదిగేందుకు పుట్టారు. సమాజం లేదా దేశం యొక్క నిజమైన విజయం సమానత్వం, ఆమోదం, పరస్పరాభివృద్ధిలో ఉంది. ఈ మార్పు ఒక చిన్న అడుగు నుంచే మొదలవుతుంది అది కూడా ఇంటి నుంచే." అని అన్నారు. ఆరుణ రవి కుమార్ (తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా ప్రసార జర్నలిస్టు) మోడరేట్ చేసిన 'లీడర్‌షిప్ కంటిన్యూటీ డెవలప్‌మెంట్ ప్యానెల్ చర్చలో', ప్యానెల్ సభ్యులు మరియు సీఐఐ తెలంగాణ మాజీ చైర్‌పర్సన్ వనితా దాట్ల "ఆరు -ఆర్ ఫార్ములా" గురించి పేర్కొన్నారు. 15 సంవత్సరాల క్రితం జపాన్‌లోని ఒక లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఈ మోడల్‌ను తెలుసుకున్నానని, అది నన్ను నేడు ఉన్న నాయకురాలిగా తీర్చిదిద్దిందని చెప్పారు. కాగా ఈ కార్యక్రమంలో చర్చలు జరిగిన ప్రధాన అంశాల్లో నాయకత్వ నైపుణ్యాలు, వ్యక్తిగత అభివృద్ధి , ఆరోగ్యం, వెల్‌నెస్, సమ్మతం, బ్రాండ్ బిల్డింగ్ %ు% లీడర్‌షిప్, సమగ్ర %ు% సమాన పనిస్థలాల నిర్మాణం, మహిళా వ్యవస్థాపకుల ఆర్థిక ప్రతిభ, టెక్నాలజీ, ఇన్నోవేషన్ %ు% లీడర్‌షిప్ పై ప్రధానంగా జరిగాయి.మరో ప్యానెలిస్ట్ అనంత ముఖర్జీ సిన్హా, మహిళలు ఎదుర్కొనే స్టీరియోటైపులు, విమర్శలు, వ్యంగ్యాలను అధిగమించాలంటూ ధైర్యంగా మాట్లాడుకోవాలని సూచించారు. మోడరేటర్ శ్రీమతి ఆరుణ రవి కుమార్ తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటూపురుష సహచరులందరికీ ఫోన్ ఇచ్చినప్పుడు, తనకైతే ఇవ్వకుండా ముందు తన సొంతపుస్తున్ని నిరూపించుకోవలసి వచ్చిందని తెలిపారు. గెస్ట్ ఆఫ్ హానర్ అయిన డా. ప్రీతి రెడ్డి, వైస్ చైర్పర్సన్, మల్లారెడ్డి విశ్వవిద్యాలయం, తన కుటుంబం నుంచి పొందిన సమాన ప్రేమ, ప్రత్యేకించి తన అత్తమామలను "తల్లిదండ్రులు" పేర్కొంటూ, మహిళల అభ్యాసం, పఠనం, గౌరవం, ఉత్పాదకత మీద దృష్టి పెట్టాలని సూచించారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు రవి కుమార్ మాట్లాడుతూ "పురుషులు%-%మహిళలు అనే తేడా కన్నా మనమందరం ముందుగా మానవులు. మానవత్వంతో పని చేయటం అత్యంత ముఖ్యం." అన్నారు. చైర్పర్సన్ డాక్టర్ తస్నీమ్ షరీఫ్ మాట్లాడుతూ "మహిళలు ఎదిగితే ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుంది. లింగ అంతరాన్ని ఎప్పుడో ఎవరో తగ్గిస్తారనే నమ్మకంతో ఎదురు చూడకూడదు. దాన్ని మనమే తగ్గించాలి." అన్నారు . మహిళా అధ్యక్షులతో సంస్థలు ఎక్కువ ఉద్యోగావకాశాలు, బలమైన స్థానిక ఆర్థిక వృద్ధి, లోతైన సమాజ సేవా ప్రభావం చూపించేలా ఉన్నాయని పేర్కొన్నారు.

# మేజర్ పంచాయతీలకు భారీగా డిమాండ్

● సర్పంచ్ పదవికి కోట్ల ఖర్చుకు వెనకాడని రియల్టర్లు ● మేజర్ గ్రామ పంచాయతీల్లో భారీ ఖర్చుకు నాయకులు సిద్ధం ● రియల్ ఎస్టేట్ ఉన్న ప్రాంతాల్లో ఖర్చుకు వెనకాడని వైనం ● మరో పక్క ఏకగ్రీవాలతో పదవి దక్కించుకోవాలని ఆతురత


తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పల్లెలు, గ్రామాల్లో ఓట్ల జాతర మొదలైంది. మొదటి విడత ఎన్నికలు జరిగే పంచాయతీల్లో నామపత్రాల దాఖలు గడువు శనివారంతో ముగిసింది. మేజర్ పంచాయతీల్లో సర్పంచి పదవికి బరిలో నిలిచే అభ్యర్థుల అంచనాల్లి ఎన్నికల ఖర్చులో తలపోతో ఉండే ప్రచార హంగామాతో నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామపత్రాల దాఖలు రోజునే ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చును దాటేస్తున్నారు. తమకున్న పరిధిని దాటి హామీలు గుప్పిస్తున్నారు. రూ.కోట్లు వ్యయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగుతున్న గ్రామాలు, పరిశ్రమలున్న పల్లెల్లో సర్పంచి పదవిని కైవసం చేసుకునేందుకు అన్ని పార్టీల నాయకులు పెద్దఎత్తున ఖర్చు చేసేందుకు వెనుకాడని పరిస్థితి నెలకొంది. స్థిరాస్తి వ్యాపారమున్న ప్రాంతాల్లో అధికం : సంగారెడ్డి, పటాన్‌చెరు వంటి నియోజకవర్గాలు, హత్నూర మండలంలోని మేజర్ పంచాయతీలున్న గ్రామాల్లో అభ్యర్థులు భారీగా వ్యయం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ దిశగా హామీలను ప్రజలపై గుప్పిస్తున్నారు. హెచ్‌ఎండీఏ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో ఉన్న ప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది. దీంతో ఈ పల్లెల్లో పోరు అన్నింటికంటే రసవత్తరంగా మారే అవకాశం ఉంది. మెదక్ జిల్లాలోని మొదటి విడతలో జరిగే ఎన్నికల్లో రేగోడ్, పెద్దశంకరంపేట, టేక్మాల్, అల్లాదుర్గం వంటి పంచాయతీల్లో రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు వ్యయం చేసేందుకు అభ్యర్థులు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే కొన్ని మండల కేంద్రాలలో భారీగా పోటీ నెలకొంది. వర్గల్ మండలంలోని గౌరారం, ములుగు మండలం కొత్తూరు, మర్కుక్ మండల కర్కపట్లలో సర్పంచి పదవుల కోసం ఎంత వ్యయం అయినా సరే భరించేందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు.

ఏకగ్రీవాల కోసం : ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు గ్రామపంచాయతీల్లో సర్పంచి పీఠాలను ఏకగ్రీవంగా కైవసం చేసుకునేందుకు పలువురు అభ్యర్థులు భారీగా ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. సిద్దిపేట జిల్లాలోని జగదేవ్‌పూర్, రాయపోల్, వర్గల్ మండలాల్లోని కొన్ని చోట్ల ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకొని కేవలం ఒకటే నామపత్రాలు దాఖలు చేసినట్లు సమాచారం. ఏకగ్రీవం కోసం రూ.15 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు వెచ్చించినట్లు తెలుస్తోంది. హత్నూర మండలంలోని రెండు తండాల్లో ఏకంగా ఎన్నికలు లేకుండానే పదవులు దక్కించుకునేందుకు ఎత్తులు




వేస్తున్నట్లు సమాచారం.సర్పంచులుగా పోటీ చేయాలని చాలా మంది రెండేళ్ల నుంచే ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూశారు. ఆయా గ్రామాల్లో సర్పంచి స్థానాలకు ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్ అభ్యర్థులకు అనుకూలంగా రాకపోవడంతో వారు తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆశావహులు తగ్గడంతో ప్రధానంగా పలు గ్రామాల్లో ప్రధాన పార్టీల నుంచి బలమైన అభ్యర్థులే కనిపించడం లేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థుల వైపు రాజకీయ పార్టీలు చూపు మళ్లించి. స్థానిక కార్యకర్తల బలంతో గెలిపించాలని ప్రయత్నాలు చేస్తున్నారు.గ్రామాల్లో యువత నుంచి పెద్దల వరకు ఎన్నికలపై రాత్రి, పగలు పోటీలో ఉండే అభ్యర్థులపై సమూహంగా చర్చలు సాగిస్తున్నారు. ఈసారి సర్పంచిగా ఎవరు నిలబడుతున్నారు, ఎవరు పోటీకి సరైన వారు, ఎవరికి మద్దతు ఇవ్వాలి అనే చర్చలు నడుస్తున్నాయి. పార్టీలు, కులసంఘాల నాయకులు సమావేశాలు నిర్వహించి అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు.

## ఫినిక్స్ అరీనాలో విద్యార్థుల కోసం 'మిస్టికల్ మెలాంజ్'కు ఐఐహెచ్ఎం హైదరాబాద్ ఆతిథ్యం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ శనివారం రాత్రి హైటెక్ సిటీలోని ఫీనిక్స్ అరీనాలో ఇండో-ఫ్రెంచ్ వంటకాలు మరియు సాంస్కృతిక సాయంత్రం "మిస్టికల్ మెలాంజ్"ను నిర్వహించింది. ఇది 70 మందికి పైగా మూడవ సంవత్సరం విద్యార్థులు నిర్వహించే వంటకాల ప్రదర్శన, ఇది వారి హోటల్ నిర్వహణ నైపుణ్యాలను ప్రదర్శించే వార్షిక కార్యక్రమం, ఇందులో వీఐపీలు, , తల్లిదండ్రులు మరియు అతిథులు సహా 400 మందికి పైగా అతిథులను ఆహ్వానించింది 40 కి పైగా వంటకాలు ఏర్పాటు చేశారు. ఫ్రెంచ్ గ్యాస్ట్రోనమీ మరియు భారతీయ పాక కళాత్మకత యొక్క అరుదైన మిశ్రమాన్ని హైలైట్ చేయడం, ఆతిథ్య మరియు సాంస్కృతిక రంగాల నుండి ప్రముఖ వాటాదారులను ఒకచోట చేర్చడం ఈ కార్యక్రమం లక్ష్యం. డిప్యూటీ కాన్సుల్ మరియు బ్యూరో ది ఫ్రాన్స్ అధిపతి పాస్కల్ లోలో మరియు హైదరాబాద్‌లోని కొరియా రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్ జనరల్ సురేష్ చుక్కపల్లి ఈ వేడుకకు దౌత్యపరమైన ప్రాముఖ్యతను జోడించారు. హైదరాబాద్ అంతటా ఉన్న సీనియర్ హోటల్ యజమానులు, ఆతిథ్య నాయకులు మరియు ప్రముఖులు కూడా పాల్గొంటారని భావిస్తున్నారు, ఇది నగరం యొక్క ఆతిథ్య ప్రకృతి దృశ్యానికి ఈ సందర్భం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

ఈ షో గురించి వ్యాఖ్యానిస్తూ, ఆతిథ్య రంగంలో అనుభవజ్ఞుడైన ఐఐహెచ్ఎం హోటల్ స్కూల్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సుబోర్నో బోస్ ఇలా అన్నారు, "ఆతిథ్యం అనేది కేవలం ఒక పరిశ్రమ కాదు ఇది మానవ సంబంధాల వేడుక. ఐఐహెచ్ఎంలో, నైపుణ్యం, కరుణ మరియు ప్రపంచ దృష్టితో నాయకత్వం వహించే నిపుణులను పెంపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ప్రపంచంలో ఎక్కడైనా ఉన్నతంగా నిలబడగల ప్రపంచ స్థాయి ఆతిథ్య నాయకులను సృష్టించడం మా లక్ష్యం. విద్యలో రాణించడం మాకు ఒక చర్య కాదు - ఇది రోజువారీ క్రమశిక్షణ." "సేవను ఆవిష్కరణతో మిళితం చేసే వారికే ఆతిథ్య భవిష్యత్తు. భారతదేశ ఆతిథ్య శ్రేష్ఠతకు ప్రపంచ రాయబారులుగా మారడానికి యువ మనస్సులను ఐఐహెచ్ఎం రూపొందిస్తూనే ఉంది." అని తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ ను ఐఐహెచ్ఎం హోటల్ స్కూల్ క్యులినరీ డైరెక్టర్ చెఫ్ సంజయ్ కాక్ మరియు ఐఐహెచ్ఎం హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ మిస్టర్ ఎర్నెస్ట్ ఇమ్మాన్యుయేల్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. దీనిని పూర్తిగా విద్యార్థులే నిర్వహించారు. వారి అభిప్రాయం ప్రకారం, ఇలాంటి పండుగలు మరియు ఇతర పండుగలు విద్యార్థులను ఉద్యోగానికి సిద్ధంగా ఉంచుతాయి. ఆతిథ్యం యొక్క భవిష్యత్తు సేవను ఆవిష్కరణతో మిళితం చేసే వారిదే అవుతుంది. భారతదేశ ఆతిథ్య శ్రేష్ఠతకు ప్రపంచ రాయబారులుగా మారడానికి ఐఐహెచ్ఎం యువ మనస్సులను రూపొందిస్తూనే ఉంది. సాయంత్రం ఐఐహెచ్ఎం విద్యార్థి చెఫ్‌లు రూపొందించిన ఇండో%-%ఫ్రెంచ్ మెనూ, రుచులు మరియు పద్ధతుల సామరస్య మిశ్రమాన్ని ప్రదర్శించింది. అతిథులకు ఇన్‌స్టిట్యూట్ యొక్క సిగ్నేచర్ ఇండో%-%ఫ్రెంచ్ గ్రిల్ట్ స్పైసర్డ్ అయిన ఫ్రోబెట్స్ డు చెఫ్, శుద్ధి చేసిన ఫ్రెంచ్ ఫ్లెయిర్‌తో తయారు చేసిన క్లాసిక్ సౌసేలను అందించే ఫ్రెష్ పాస్తా లైవ్ స్టేషన్‌ను అందించారు. మెనూలో చికెన్ టిక్కా వోల్-ఆ-వెంట్స్ కూడా ఉన్నాయి, ఇక్కడ స్మోకీ ఫ్రెంచ్ పఫ్ కప్పులు వెచ్చని భారతీయ-ప్రేరేపిత రుచులతో నిండి ఉంటాయి మరియు యూరోపియన్ నోట్స్‌తో నింపబడిన సాగ్గైన ఓవెన్-బేక్డ్ వంకాయ వంటకం ఆబర్జిన్ పర్మేసన్ ఆ ఫోర్ ఉన్నాయి. దాని గొప్ప గ్యాస్ట్రోనమిక్ గ్రెడ్, సాంస్కృతిక మార్పిడి మరియు ఉన్నత స్థాయి భాగస్వామ్యంతో, "మిస్టికల్ మెలాంజ్" ఈ సీజన్లో హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన వంట ఈవెంట్‌లలో ఒకటిగా నిలిచింది.

## 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు ఒడిశా గవర్నర్ కె. హరిబాబుకు ఆహ్వానం

### డా.గజల్ శ్రీనివాస్, అధ్యక్షులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3 నుండి 5వ తేదీవరకు గుంటూరులోని అమరావతి సత్య సాయి స్పిరుచవల్ సిటీ (ప్రాంగణం ( హైవే) లో నందమూరి తారకరామారావు వేదిక పై నిర్వహించే 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో జనవరి 3వ తారీఖున సాయంత్రం నిర్వహించే " పూర్ణ కుంభ పురస్కార సభకు కు". ముఖ్య అతిథి గా విచ్చేయుమని ఒడిశా గవర్నర్ కె. హరిబాబును రాజ్ భవన్ , భువనేశ్వర్ లో కలిసి ఆహ్వానం అందించినట్లుగా డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఎంతో సానుకూలంగా గా స్పందించారని, "తెలుగు మాట ప్రతి నోట" అన్న మహా సంకల్పంతో ప్రజలందరూ పయనం చేయాల్సిన అవసరం ఉన్నదని గవర్నర్ హరిబాబు అభిప్రాయం వ్యక్తం చేశారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

# ట్రిపుల్ ఐటీ హైదరాబాద్‌కు అంతర్జాతీయ వేదికపై ఘన విజయం

● హ్యాకథాన్‌లో ఐదో వరుస గ్లోబల్ అవార్డు ● స్మార్ట్ బిల్డింగ్ టెక్నాలజీలో ప్రపంచాన్ని మరోసారి ఆకట్టుకున్న వైనం ● అంతర్జాతీయ వన్‌ఎం2ఎం హ్యాకథాన్‌లో ట్రిపుల్ ఐటీ ప్రతిభకు గ్లోబల్ గుర్తింపు ● ప్రపంచ స్థాయి ఐవోటీ పోటీలో మెరిసిన ట్రిపుల్ ఐటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ట్రిపుల్ ఐటీ హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్ బృందం 2025 ఇంటర్నేషనల్ వన్‌ఎం2ఎం హ్యాకథాన్ లో 'బెస్ట్ ప్రామోషన్ ఆఫ్ వన్ఎం2ఎం అవార్డు (3వ బహుమతి) , 5 లక్షల కేఆర్‌డబ్ల్యూ నగదు బహుమతిని గెలుచుకుని ఈ గ్లోబల్ ఈవెంట్‌లో ఐదో సారి వరుస విజయం సాధించింది. ఈ సంవత్సరపు గుర్తింపు, బృందం అభివృద్ధి చేసిన సృజనాత్మక ప్రాజెక్ట్ " వన్ ఎం2ఎం ఈనేబుల్డ్ ఏఐ ఫర్ రెసిలెంట్ బిల్డింగ్ సిస్టమ్స్ " కి లభించింది. దీనిలోని ఆలోచన సులభం , శక్తివంతమైనది కూడా, భవనాలు మరింత తెలివిగా ఆలోచించడం, వేగంగా స్పందించడం, ఏ పరిస్థితిలోనైనా బలంగా నిలబడడం ఎలా సాధ్యం? వారి పరిష్కారం వన్ ఎం2ఎం యొక్క ఇంటర్‌ఆపరబుల్ ఐఓటీ ఫ్రేమ్‌వర్క్‌ను ఏఐ ఆధారిత స్మార్ట్ ఇంటెలిజెన్స్‌తో కలిపి భవనాలు స్వయంచాలకంగా లోపాలను గుర్తించడం, పరిస్థితులను సర్దుబాటు చేసుకోవడం, ఎనర్జీ ఆదా చేయడం, మరియు నివాసితుల భద్రతను కాపాడటం సాధ్యమయ్యేలా చేస్తుంది. ఇది భవిష్యత్తు బుద్ధిమంతమైన, స్థిరమైన భవన వ్యవస్థల దిశగా ఒక ధైర్యమైన అడుగు. టీమ్ నెక్సస్ సభ్యులు లిఖిత్ కానిగొల్ల , కార్తిక్ పూర్ణే, హేరి రెడ్డి వక్క, నిహిత వర్మ ఈ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకువచ్చారు. వీరికి అనూరాధ వట్టెం, డా. కార్తిక్ వైద్యనాథన్, మరియు ఐఎ ఎం2ఎం స్టాండర్డ్ కమ్యూనిటీ నుండి ఉన్న నిపుణుల బృందం మార్గదర్శకులుగా పనిచేశారు. "ఈ వరుస విజయాలు ట్రిపుల్ ఐటీ హెచ్ ను గ్లోబల్ వన్ ఎం టు ఎం ఎకోసిస్టమ్‌లో ప్రముఖ భాగస్వామిగా నిలబెడుతున్నాయి. ఇంటర్‌ఆపరబుల్ ఐఓటీ సిస్టమ్స్ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సంస్థ పాత్రను నిరూపిస్తున్నాయి," అని అనూరాధ వట్టెం అన్నారు.


'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 1 డిసెంబర్ 2025

suryaeditpage@gmail.com

## చలిపులి



అమానుషంగా గాయపరిచి
భయ వాతావరణం సృష్టిస్తే పారిపోవడమా
బీభత్సం తలచుకొని
చాటుమాటులో తలదాచుకోవడమా
మఫ్లర్ స్వెట్టర్ శాలువ ఏవీ లేవు
ఒకే ఒక మానం కాపాడే గోచి
బయపడ్డవానికే గజగజ
దాక్కున్నవాడికే వజవజ
బతుకుబాటలో నిత్యం
ఎదురయ్యే ఘర్షణల ముంగిట
ఏ పాటి ఈ చలిముల్లు
మెతుకువేటలో అనునిత్యం
ఎదురొచ్చే సంఘర్షణల
వాకిటజి
ఏ మేటి ఈ చలివిల్లు

వాసంత హేమంత ప్రళయ మారుత
ఝాంజా శశిర రుతుచక్రం
కాసుల తిరకాసుల హేళల కాలనాగుల
కామలీలల కలబోసిన కాలచక్రం
నుతించిన రచించిన సృష్టించిన
ప్రాణికి పరమపద
సోపాన మార్గమే ధర్మచక్రం

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

## తెలుగు తల్లి



తెలుగు తల్లి
ప్రపంచానికి తల్లి
ప్రపంచాన్ని పాలించే
పరిపాలించే తల్లి
తారా లోక కల్పవల్లి
మధురములు చెల్లి
చందనాలు చల్లి
ఆకాశంలో పాలవెల్లి
నింగిన జాబిలి
అరవిరిసిన గులాబీ
తియ తియ్యని జిలాబీ
అందాల వాకిలి
ఆనందాల లోగిలి
పసిపాపల కౌగిలి
పడుచు ఎదల గిలి
వైషమ్యాలు వదిలి
అభ్యుదయాన కదిలి
సంస్కృతి సంప్రదాయాల చెలి
సాహిత్య పురి

ఉన్నత స్థానాల గురి
సంగీత ఝరి
సర్వ ప్రాణి జీవిత మాధురి
నవ య యవ్వన తొలకరి
హాస్యపు కిరి కిరి
విలువుల గిరి
ఆధ్యాత్మిక సొగబుల చోరీ
మందార మకరందాల వారీ
భవిష్యత్ ప్రపంచ సవ్వారీ
మా"నవులు"ఈ నేల ఏరి కోరి
మానవత్వం కోరి కోరి
కలహాలకు ఆమడ దూరం దరి
తియ తియ్యని నీళ్లున్న
నదీ(ధీ)మా తల్లి
బంగరు పంటల పుడమి
కవుల కావ్య కహోళి
రస జ్ఞుల రవళి
పుణ్య పురాణ పురుషుల అవని
కమ్మని ఆశయాలు నిజం కాని
ప్రపంచపు ప్రేమా రాణి
యువ రాణి నవ బాణి
తెలుగు తల్లి జై తెలుగు తల్లి
జై జై తెలుగు తల్లి
వందనం అభినవ వందనం

**రాళ్లబండి సంగం నాయుడు,**
**:9490935258**

## " భూపతి చంద్ర " స్మారక కథానికల పోటీ - 2026

సమకాలీన సామాజిక సమస్యలు, మానవీయ విలువ లు, శిల్ప వైవిధ్యం గల కథానికల పోటికి రచనలను ఆహ్వానిస్తున్నాం . ప్రథమ బహుమతి పదివేలు, ద్వితీయ ఎనిమిది వేలు, తృతీయ ఆరువేలు మరియు ప్రోత్సాహక బహుమతులు అయిదు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు. కథానికలు చేరవలసిన చివరి తేది: జనవరి 1, 2026. కథానిక డి. టి. పి. లో A4 సైజ్ నాలుగు పేజీలకు మించరాదు.

మీ కథానికను మెయిల్ ఐడి : bcmkantha@gmail. com లేదా వాట్సప్ నం: 9959020513 లేదా పోస్ట్, కొరియర్ ద్వారా క్రింది చిరునామాకు కూడ పంపవచ్చును. సమన్వయకర్త , " భూపతి చంద్ర "స్మారక కథానికల పోటి-2026, ఆనందనిలయం, ఇం. నం.1-5-1020/4, బి.ఆర్.రావు నగర్, ఓల్డ్ అల్వాల్, సికింద్రాబాద్, తెలంగాణ. పిన్ కోడ్: 500 010. మిగతా వివరాలకు ఫోన్: 9963616999 సంప్రదించగలరు. -

## అంపశయ్య

ఝఝఝఝఝఝ పనులు పనితనాలు జీవన్మరణ సూత్రానికి
తులాదండంలా అటూ ఇటూ ఊగటం చూస్తున్నా/ పట్టెడ చప్పుళ్ళ పనివృత్తి కాలంగీసిన గీతలకు
వర్తమానాన్ని కోల్పోయి గతంలోకి జారిపోవటం చూస్తున్నా
మెరుపుతగ్గిన నగకు వనమ పెట్టినట్టు / మసిబారుతున్న జీవితాలకు మెరుగెట్లా అద్దేది!?
సిరాకు మంటకు సింధువై కష్టాల కొలిమికి బంధువై
గజ్జె గజ్జెను అతికినట్టు పుస్తెలతాడును పేనినట్టు / చిరుగుతున్న బతుకు బట్టను అతికేదెట్లా..అల్లేదెట్లా!?/ బెత్తెడు తీగను కమ్మేచ్చుతో బారెడు సాగదీసినట్టు
కుంచించుకు పోయిన కులవృత్తిని పొడుగుచేసేదెట్లా!?
యంత్రం మంత్రం చేసినట్టు వస్తువుల్ని సృష్టిస్తుంటేచేతివృత్తుల చేవచచ్చి మనుగడ కుంపట్లో మసైపోతుండే
ఊపిర్నిగొట్టంతో ఎంత ఊదినా ఊహలే మిగులుతుండే
వెలుగు జిలుగుల మధ్య నగలు వగలు పోతుంటే
షోకేసుల్లో బంగారం నాజుగ్గా సింగారం అవుతుంటే
మనసు పారేసుకునే మాయాజగత్తులోకి జారిపోతిమి
వృత్తిని నమ్ముకున్న కర్మచారి బోరుమంటుంటే
కంసాలి కన్నీటి బరువు ఏ త్రాసు తూస్తుంది
పెట్టుబడులు రాబడులు అంతా మాయాబజారై
మార్కెట్లో మంత్ర దండాన్ని తిప్పుతుంట
కులవృత్తికి సాటిలేదు గువ్వల చెన్నా..ఒట్టిమాటే పాటే
ఆకళ్లతో కేకళ్లతో కళ్లతో కన్నీళ్లతో మెదళ్లతో చూస్తే
కుమ్మరి సారే సాలెల మగ్గం/ కమ్మరి కొలిమి కంసాలి కుంపటి అన్నీ...
అన్నీ ఇప్పుడు "అంపశయ్య"పైనే...!

డా.కటుకోఝ్వల రమేష్
సెల్:9949083327

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అక్రూరుడితో శ్రీకృష్ణుడు మథురకు ప్రయాణం

## శ్రీ మహాభాగవత కథ-63





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**

కంసుడి ఆజ్ఞానుసారం అక్రూరుడు రథం ఎక్కి వ్రేపల్లెకు పయనమయ్యాడు. ఈ లోపున కేశి అనే రాక్షసుడు కూడా అశ్వరూపంలో, వాయువేగంతో వ్రేపల్లెకు బయల్దేరాడు. వాడు వ్రేపల్లెకు రాగానే అతడి భయంకరమైన సకిలింపుల వల్ల వెలువడిన ధ్వనికి గోవులు, ఆడవారు, మగవారు, పసిబిడ్డలు భయభ్రాంతులయ్యారు. ఆ మందలో కృష్ణుడు ఎక్కడున్నాడా అని వెతికాడు రాక్షసుడు. అతడిని చూసి గుర్తించిన కృష్ణుడు వాడిని యుద్ధానికి పిలిచాడు. ఇద్దరి మధ్య యుద్ధం జరిగింది. కృష్ణుడు తన చేతిని వాడి నోట్లోకి చొప్పించి, వాడి పండ్లన్నీ రాలిపోయేట్లు చేశాడు. చివరకు వాడు తన మాయారూపాన్ని వదిలి తన్నుకుంటూ, అరుస్తూ, నేలకూలాడు. వాడి దేహం రెండుగా చీలిపోయింది. అలా కృష్ణుడు కేశి అనే ఆ రాక్షసుడిని సంహరించాడు.

అప్పుడక్కడికి నారద మహర్షి వచ్చాడు. భూభారాన్ని తగ్గించడానికి అవతరించాడు కృష్ణుడని స్తుతించాడు. ఇంకా ఆయన చేతుల్లో చావడానికి చాణూరుడు, ముష్టికుడు, కువలయాపీడమనే ఏనుగు, కంసుడు, శంఖుడు, కాలయవనుడు, మురాసురుడు, నరకాసురుడు, పౌండ్రక వాసుదేవుడు, శిశుపాలుడు, దంతవక్త్రుడు, సాల్వుడు మొదలైన వారున్నారని అన్నాడు. ఇంకా ఆయన చేయాల్సిన పనులు అనేకం వున్నాయని, అవన్నీ లెక్కపెట్టడం ఎవరి తరం కాదని అన్నాడు నారదుడు. ఇలా చెప్పి నారదుడు కృష్ణుడిని స్తోత్రం చేసుకుంటూ వెళ్లిపోయాడు.

ఒకనాడు గోపబాలురు కృష్ణుడితో కలిసి అడవికి పోయి పశువులను మేపుతుంటే మయుడనే రాక్షసుడి కొడుకు వ్యోముడు ఒక గొల్ల పిల్లవాడిలాగా వచ్చి వారిలో కలిశాడు. పిల్లలు ఆడుకునే దొంగాటలో చేరి, నలుగురైదుగురిని తప్ప మిగతా పిల్లలను కొండగుహలోకి తీసుకుపోయాడు. వారందరినీ దాంట్లో వుంచి పెద్ద బండతో ద్వారాన్ని కప్పేసి ఏమీ తెలియనివాడిలాగా వెనక్కు వచ్చాడు. ఇది గ్రహించిన శ్రీకృష్ణుడు వాడిని ఒడిసి పట్టాడు. విడిపించుకోవడానికి వాడికి బలం సరిపోలేదు. కృష్ణుడు వ్యోమాసురుడిని చంపాడు. తరువాత పర్వత గుహ దగ్గరికి వెళ్లి బండను తొలగించి, గొల్ల పిల్లలను బయటకు తెచ్చి అంతా కలిసి వ్రేపల్లెకు వెళ్లారు.

ఇది జరిగిన నాటి మర్నాడు రథం ఎక్కి గోకులానికి పోతూ అక్రూరుడు, శ్రీకృష్ణ దర్శనానికి పోతున్న తన అదృష్టానికి ఆనందించాడు. అలా తాను పోవడానికి కారణమైన కంసుడు తనకు నిజమైన స్నేహితుడని భావించాడు. తనను చూసి కృష్ణుడు ఏవిధంగా తలుస్తాడోనని విచారించసాగాడు. వ్రేపల్లెకు చేరుకుంటూ,కృష్ణ బలరాములు సంతోషంగా సంచరించే బృందావనం చూశారు. చూసి అందులోకి ప్రవేశించాడు. అక్కడ గొల్లవారు గోవులను పిలిచే శబ్దాలను వినసాగాడు. పశువుల వెంట లేగదూడలను ఎత్తుకుని నడుస్తున్న గొల్లవారిని చూశాడు. మరింత ముందుకు పోయి కృష్ణ ధ్యానంలో వుండి అతడి కొరకు ఎదురుచూస్తున్న గోపికా స్త్రీలను చూశాడు. ఈ విధంగా బలరామకృష్ణుల రక్షణలో వున్న వ్రేపల్లెలోకి అక్రూరుడు ప్రవేశించాడు.


రథం దిగి కృష్ణుడిని చూడాలన్న తహతహతో వున్న అక్రూరుడు ఒకేసారి బలరామకృష్ణులను చూశాడు. కన్నుల నుండి ఆనంద భాష్పాలు రాలుతుంటే వారి పాదాలకు వినయంగా మొక్కాడు. భక్తులంటే ప్రేమ గల కృష్ణుడు హస్తం చాచి అక్రూరుడిని కౌగలించుకున్నాడు. ఆ తరువాత అక్రూరుడు బలరాముడికి నమస్కారం చేశాడు. ఆయన కూడా అక్రూరుడిని కౌగలించుకుని, చేయి పట్టుకుని, కృష్ణుడితో సహా ఇంటికి పోయారు. కుశల ప్రశ్నల అనంతరం నందుడు అక్రూరుడితో సంభాషించాడు. మామ కంసుడిని గురించి, తల్లితండ్రులు దేవకీ-వసుదేవుల గురించి అక్రూరుడిని అడిగాడు కృష్ణుడు. అక్రూరుడు వచ్చిన కారణం కూడా చెప్పమన్నాడు. నారదుడు కంసుడి దగ్గరికి వచ్చి బలరామకృష్ణుల సంగతి చెప్పడం దగ్గరనుండి, ధనుర్యాగం పేరు చెప్పి వారిద్దరిని తీసుకురమ్మని కంసుడు తనను పంపడం దాకా అన్ని విషయాలు చెప్పాడు అక్రూరుడు.

ఇదంతా విన్న కృష్ణుడు తన చుట్టూ వున్న నందుడు మొదలైన గోపకులను చూసి, కంసుడు యాగానికి పిలిచాడు కాబట్టి తప్పక వెళ్లాలి కదా! అన్నాడు. పాలు, పెరుగు, నెయ్యి, కట్నకానుకలు తీసుకుని వాహనాలలో బయల్దేరమని వారికి చెప్పాడు. అక్రూరుడు కృష్ణుడిని మధురకు తీసుకు పోతున్నాడని తెలిసి గోపికలు కలత చెందారు. ఆయన పోకుండా చేసే ఉపాయమేమైనా వున్నదా అని ఆలోచించారు. విరహతాపంతో భ్రాంతిని పొందారు. గోవిందా! దామోదరా! మాధవా! అంటూ స్వరబద్ధంగా పాటలు పాడారు. తన వెంట వస్తానన్న గోపికల ప్రయాణాన్ని నిలిపి వేశాడు కృష్ణుడు. నందుడు మొదలైన గోపాలురంతా తన వెంట రాగా అక్రూరుడు నడుపుతున్న రథాన్ని ఎక్కి మథురా పట్టణ మార్గాన బయల్దేరాడు కృష్ణుడు.

దారి మధ్యలో బలరామకృష్ణులు, అక్రూరుడు యమునానదిని చూశారు. కాలింది మడుగులో నీళ్లు తాగి బలరామకృష్ణులు చెట్టునీడన రథం మీద కూచోగా, అక్రూరుడు నదిలో దిగి వేదమంత్రాలను జపిస్తూ స్నానం చేశాడు. అక్రూరుడికి బలరామకృష్ణులు కాసేపు నీళ్లలో రథం మీద కూచున్నట్లు, కాసేపు చెట్టుకింద రథం మీద కూచున్నట్లు కనిపించారు. అక్రూరుడికి ఆశ్చర్యం వేసింది అలా చూడగానే. కాసేపైన తరువాత అక్రూరుడు నదీ జలాల్లో ఆదిశేషుడిని చూశాడు. స్తోత్రం చేశాడు ఆయన్ను చూసి. తనను పలుపలు విధాలుగా స్తోత్రం చేస్తున్న అక్రూరుడికి యమునా నదీ జలాల్లో చతుర్భుజ శంఖ చక్రాది చిహ్నాలతో తన స్వరూపాన్ని చూపించి అంతర్థానమయ్యాడు కృష్ణుడు. ఆ తరువాత అక్రూరుడు నీళ్లలో నుండి బయటకొచ్చాడు. 'విచిత్రాలన్నీ నీలోనే వున్నాయి మహాత్మా!' అని కృష్ణుడికి చెప్పి, సాయం సమయానికి మథురా పట్టణానికి చేరుకునేట్లుగా రథాన్ని తోలాడు. చేరి, రథాన్ని తీసుకు పొమ్మని అక్రూరుడికి చెప్పాడు కృష్ణుడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# కొండమెట్లు ఇదీ (ఒక విజేత) ఆత్మకథ



సిఆర్‌నాయుడు గారి ఆత్మకథ ఇది. వ్రాసింది తానే అయినా రాయడానికి దపురికొల్పింది- వారి శ్రీమతి శశికళ. "అలా రాస్తే మన పిల్లలు వాళ్ళ పిల్లలు రాబోయే తరాల వాళ్ళు- వెనుక తరాలను చూసుకొని ఆనందపడతారు కదా! అన్న మాటలే కారణం. అయితే రచయిత ఎంచుకొని ఎరుకపరచిన విషయాలు కేవలం తమ వ్యక్తిగత కుటుంబ విషయాలు మాత్రమే కాదు ప్రస్ఫుటంగా కనబడే ఇతరులకూ ఉపయోగపడేవే. చేరెడ్డి రామచంద్ర నాయుడు అనే పల్లెటూరు పిలగాడు స్వయంకృషితో ఎలాచదువుకుని ఉద్యోగం సంపాదించుకొని దానిని ఎలా నిర్వహించారో, ఇంకా రెండేళ్ల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ తీసుకొని మందుల పరిశ్రమలోకి ఎందుకు, ఎలా ప్రవేశించారో, స్టాక్ మార్కెట్లోకి దిగి నాలుగు రాళ్లు వెనకేసుకున్న తీరు, పల్లె జీవితం నుంచి తాను మహానగరంలో నిలదొక్కుకున్న తీరును రాసుకుంటూ పోతే.. అది లికొండ మెట్లులి ఆత్మకథ అయింది. జీవితం అందరికీ వడ్డించిన విస్తరి కాదు. దైవ దర్శనం కావాలంటే ఏడుకొండల మెట్లు ఎక్కి వెళితే అది భక్తి యాత్ర. నిజ జీవిత సోపానం మీద విజేతగా మెట్టు మెట్టును అధిగమిస్తూ పోతే అప్పుడు అందరి దృష్టిని ఆ విజేత జీవన యానం ఆకర్షిస్తుంది. ప్రచార ఆర్భాటం లేకుండా, పారదర్శకంగా నిజాయితీగా ఉద్యోగ జీవితంలోనూ నిజజీవితంలోనూ పాటించిన విలువలు.. ఇతరులకూ ఆదర్శప్రాయం అవుతుంది. అలా తామూ తమ జీవితంలో విజేతలు కావడానికి మార్గదర్శకం అవుతుంది ఈ పుస్తకం.

లికొండమెట్లులి ఆత్మ కథలో తన బాల్యాన్ని, విద్యార్థి దశలో చదువు, అప్పుడే రాజకీయ కార్యక్రమాలు, తనపై గురువుల ప్రభావం, అదే క్రమంలో ఆయన మీద వారి అమ్మానాన్నల ప్రభావమే కాదు తన జీవితంలో రెండవ మలుపు ఐన వివాహం, ఉద్యోగం ఆ తరువాత వ్యాపార నిర్వహణ చివరగా వర్తమానంలో తన జీవన కార్యకలాపాల గురించి సాగిన కథనం ఇది. చదువుకున్న మహిళ చరిత్రను తిరగరాస్తుందంటారు. అలా శ్రీమతి శశికళ తన భర్త పురోగమంలో నీడలా ఉంటూ కుటుంబ జీవనంలో గృహిణిగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూనే ఆమె కూడా పిల్లల చదువులు శ్రీవారి జీవితంలో అడుగడుగునా తన వంతు సహకారాన్ని అందిస్తూ, ఒక దశలో వ్యాపారంగంలోకి కూడా దిగి కుటుంబ జీవనాన్ని వంటావార్పుకే పరిమితం చేయకుండా శ్రీవారు చేసే మంచి పనులకు కొంత సహాయం చేయడం, కొత్త కొత్త దేశాలు, ప్రదేశాలు తిరుగుతూ లైఫ్ ని సెలబ్రేట్ చేసుకోవడంలో సమన్వయ, సమతూకాన్ని ఎలా పాటించారో కూడా చెప్పకుండా చెప్పినట్లు మనకు అర్థమవుతుంది. ఈ ఆత్మకథ రాయడంలో కూడా ఆమె పరోక్ష పాత్ర ఎలాంటిదంటే, ఎప్పటికప్పుడు న్యూస్ రిపోర్టులు ఫోటోలు కట్ చేసి ఫైల్ చేస్తూ రావడం వల్ల ఇందులో ఎన్నో గడిచిపోయిన విషయాలలోని వాస్తవాలు చోటుచేసుకుని పాఠకులను ఆసక్తితో చదివిస్తాయి. మరీ ముఖ్యంగా చెప్పుకోవాల్సింది- రచయిత భాష, వ్యక్తీకరణ శైలి. ప్రధానంగా ఆయన రచయిత కాకపోయినా సెల్ఫ్ ఎడిటింగ్ తో సగటు వ్యక్తులకు సాధ్యం కాని, సాంకేతిక విషయాలను పారిభాషిక పదాలను, సంక్షిప్త (యాక్రనిమ్స్)పదాల వివరణ, సరళంగా.. ఏ విషయాన్ని అయినా శుబోధకంగా ఆసక్తికరంగా చదవడానికి ఎంతగానో దోహదపడింది.కొండ మెట్లులి ఆత్మకథలో చదువు పరిశ్రమ కుటుంబం స్టాక్ మార్కెట్ విశ్రాంతి అన్న మెట్లు, అధ్యాయాలుగా ఉన్నాయి. ఎక్కడా అచ్చుతప్పులు లేని 195 పేజీలలో అందమైన ముద్రణ, కొన్ని ముఖ్య ఘట్టాలను మనకు దృశ్యమానం చేసే దాచిపెట్టిన వర్ణచిత్రాల కూర్పుతో రచయితగా కూడా తన ఆత్మ కథను మరో మెట్టు ఎక్కించారు సిఆర్ నాయుడు గారు.(వెల₹150. ఈ పుస్తకం ప్రగతి ప్రింటర్స్ అచ్చువేయగా నవోదయ బుక్ హౌస్ హైదరాబాదులో దొరుకుతుంది) రచయిత ఈ పుస్తకాన్ని మా 'డైమండ్ శశికళకి' అంటూ అంకితం చేశారు.

రచయిత 9వ తరగతి చదువుతుండగా తన తల్లిని చికిత్స కోసం చిత్తూరు జిల్లా దామల్ చెరువు సమీపంలోని తమ, కొమ్మేపల్లి గ్రామం నుండి రాయవెల్లూరుకు తీసుకు వెళ్లడంతో ప్రారంభమవుతుంది. చదువురాని తండ్రి, ఆడ దిక్కులేని కుటుంబాన్ని, అక్క మేనమామలు, కృష్ణాపురం తీసుకెళ్లిపోతారు. విద్యార్థి నాయకుడిగా 'సినయ్యవారు' గా తరగతి గదిలోనూ,స్కూలు లోనూ పేరు పడ్డారు. భారతంలోని ఆదిపర్వం పుస్తకం చదివి టీకా తాత్పర్యాలు చెబుతుంటే దగ్గర బంధువులు కూడా చేరి వినడానికి కూర్చున్నవారే. నాగలి పట్టి కొండ్ర వేయడంలోనూ, చెరుకు గానుగాడించి బెల్లం తయారు చేయడంలోనూ, తాళ్లు పగ్గాలు పేనడంలోనూ నేర్పరి. బాల్యంలోనే సూక్ష్మ ఏకసంథాగ్రహి కావడం వల్ల,ఒక ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో రాసిన వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో నిలపగా ఆ తెంపు తెగువ తన జీవితాంతం అండగా నిలబడ్డాయి అంటారు రచయిత. చంగల్ రాయుడు అనే టీచర్ 'నీకు ఆ కెపాసిటీ ఉంది, సివిల్స్ రాయమని ఆ దశలోనే టార్గెట్ పెట్టడంతో తనకు గురి కుదిరింది' అని రాస్తారు.


మొదటినుండి విద్యార్థి నాయకుడిగా విద్యార్థి రాజకీయాల్లో పాల్గొన్న నాయుడు గారు, పాఠ్య గ్రంథాలనే కాకుండా రిఫరెన్స్ పుస్తకాలు చదవడం వల్ల అవి తన విశ్లేషణా సామర్థ్యాలు పెంచాయని చెబుతారు. అందుకు గ్రంథాలయంలో ఎక్కువ సమయం అంటిపెట్టుకొని ఉండటం వల్ల అదే ఆయన క్యాంపస్‌లో కేరాఫ్ అడ్రస్ గా మారింది. అప్పట్లో ఎస్వీయూ లోనే డిగ్రీ కోర్సులు ఉండడం చేత బి.ఎ చదువుతూ ఉండగానే ఫైనల్ ఇయర్ లో సివిల్స్ రాస్తే, ఇంటర్వ్యూ దాకా వెళ్లారు. అప్పటికి ఆయనే క్యాంపస్లో అలాంటి విజయం సాధించిన మొదటి వ్యక్తి. 1975లో రెండవసారి కూడా ఇంటర్వ్యూలో ఫెయిల్ కావడంతో లెక్చరర్ కావాలని సోషియాలజీ లో యం.ఏ. చదివిన ఆయన రెసిడెంట్ ట్యూటర్ గా ఉద్యోగం చేశారు. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు తనకు ఒక సంవత్సరం జూనియర్. అప్పుడే గ్రూప్ వన్ ప్రకటన రావడం, అందులో డీఎస్పి గా ఎంపిక కావడంతో ఈ అధ్యాయం ముగుస్తుంది. **(మిగతా వచ్చేవారం)**

# ధైర్యసాహసాల యువరాణి - లాస్య

బాల సాహిత్యం అనగానే మనకు గుర్తుకు వచ్చేది బాలల కథలు, గేయాలు మాత్రమే. కానీ బాలల ఊహాశక్తిని పెంచడానికి, వినోదాన్ని అందించడానికి, మానసిక, నైతిక, సామాజికా భివృద్ధికి, భాషా నైపుణ్యం సాధించడానికి బాలల నవల ప్రధాన భూమిక పోషిస్తుంది.

జానపద నవలలో కల్పనలు,ఊహలు, రాజకుమారులు, మాంత్రికులు, మంత్ర తంత్రాలు, అంతఃపురాలు కనిపిస్తాయి. అన్నిటికంటే ఎక్కువగా సాహస ప్రవృత్తి కనిపిస్తుంది. మానవాతీత శక్తుల పాత్రలు ప్రధానంగా కనిపిస్తాయి. డాక్టర్ ఎం. హరి కిషన్ గారి యువరాణి లాస్య అనేది పిల్లల బొమ్మల వీరోచిత జానపద నవల. ఇందులో పైన చెప్పుకున్న అన్ని అంశాలు స్పృశించబడ్డాయి. చదవడం మొదలు పెడితే ఒక్క ఉదుటన చదివింపజేస్తుంది. భాష సరళంగా ఉండి పిల్లలకు ఏమాత్రం కష్టం లేకుండా ఆసక్తికరంగా సాగిపోతుంది. పిల్లల ఊహలకు అందని సంఘటనలతో, సబ్రమాశ్చర్యాలను కలిగింపజేస్తూ, యువరాణి లాస్యకు మనసులో మద్దతును కలిగింపజేస్తూ, లాస్యకు ఏమీ కాకూడదను కుంటూ చదివింపజేస్తుంది.

రచయిత ఎం.హరి కిషన్ గారు తాను నివసించే పరిసర ప్రాంతాల పేర్లను ఉపయోగిస్తూ, సహజత్వానికి దగ్గరగా ఉండడం కోసం ప్రాంతీయ యాసను ఉపయోగిస్తూ నవలలో పెద్దపెద్ద బొమ్మలతో పిల్లలను అలరింప చేస్తారు. కందనవోలు, జోలాపురం, నల్లమల అడవి, బురద వ ం ట్ట , దుంకింది, ఇంగోసారి చేసినావనుకో, పెరుక్కొని తింటూ లాంటి ప్రాంతీయ పదాలు అలవోకగా పలికిస్తారు. "వీరులు ఎవరైనా సరే స్నేహితులు ఆపదలో ఉన్నప్పుడు వాళ్లని ఒంటరిగా వదిలివేసి తమ దారి తాము చూసుకోరు". "ప్రతి సమస్యకు ఒక పరిష్కారం తప్పక ఉంటుంది. మూరులు తొందరపడతారు. తెలివైన వాళ్లు మంచి చెడు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటారు." ముత్యాల్లాంటి వాక్యాలు మనకు కనిపిస్తాయి. ఇక కథనం లోకి వెళ్తే కందనవోలు రాజ్యానికి హరి భూపాలుడు చక్రవర్తి. మంచి పరిపాలనా దక్షుడు. ఆయన భార్య పేరు చంద్రమౌళినీదేవి. వారి ముద్దుల ఏకైక సంతానం లాస్య. మగ పిల్లలతో సమానంగా పెరిగింది. అన్ని విద్యలు నేర్చుకుంది. తండ్రి తర్వాత రాజ్యానికి రాజయ్యే అర్హతలన్నీ ఉన్నాయి. అందరూ కూడా లాస్యే రాజని అనుకున్నారు. కానీ రాజు గారి తమ్ముని కొడుకు మహీపాలుడికి ఆ రాజపీఠంపై కన్ను పడింది. రాజు పెద్దపులి బారిన పడి మంచానికి పరిమితమైతే అల్లకల్లోలమవుతున్న రాజ్యాన్ని చక్కదిద్దడం కోసం అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంటుంది లాస్య. రాజ్యంలో సమస్యగా మారిన నల్లత్రాచు దొంగల ముఠా ఆట కట్టించడానికి పెళ్లికూతురు వేషం వేసి ముఠాను అంతం చేస్తుంది. దొంగలు నల్లమలలో దాచిన ధనాన్ని తేవడం కోసం కొద్దిమంది సైన్యంతో వెళుతుంది. ఇలాంటి అవకాశం కోసం కాచుక్కూర్చున్న మహీపాలుడు తనకు అనుకూలురైన సైనికులను వచ్చే మార్గమధ్యంలో



లాస్యను హతమార్చమని పంపుతాడు. వారికి దొరకకుండా నది ప్రవాహం వెంట లోయలోకి దూకు తుం ది లాస్య. లోయ క్రింది మైదానం మొత్తం కుందేళ్ళ రాజ్యం. అక్కడ కుందేళ్లు మనుషుల్ని వేటాడతాయి. వాటి నుండి ధైర్య సాహసాలతో తప్పించు కుంటుంది. గద్ద నుండి కుందేళ్ళను కాపాడుతుంది. వాటికి మచ్చికవు తుంది లాస్య. ఆ లోయలో నుండి బయటపడే మార్గాన్ని చెప్తాయి కుందేళ్లు. ఇక్కడకు పున్నమి రోజు రాత్రి రెక్కల గుర్రం స్నానం ఆచరిం చడానికి వస్తుందని, దాని మీద వెళ్ళమని చెప్తాయి కుందేళ్లు.నల్లమల లోని భైరవకోన రాజు ప్రపంచాన్ని జయించాలంటే రెక్కల గుర్రాన్ని కాళికాదేవికి బలివ్వాలని తెలుసుకుంటాడు. దాన్ని పట్టుకోవడం కోసం వలపన్నుతాడు. రెక్కల గుర్రం, లాస్య బంధీలవుతారు. లాస్యకు ఒంటికన్ను రాక్షసుడిని కాపలాగా ఉంచి రెక్కల గుర్రాన్ని కాళికాదేవికి బలివ్వడానికి తీసుకువెళతారు. లాస్య అక్కడి నుంచి తప్పించుకొని రెక్కల గుర్రాన్ని కాపాడి మహీపాలుని చేతుల్లో తమ రాజ్యం చిన్నాభిన్నం కాకుండా రక్షించుకుంటుంది. ధైర్యంతో సాహసాలు చేస్తూ ఒంటికన్ను రాక్షసుడి నుండి ఎలా బయటపడిందో, రెక్కల గుర్రాన్ని ఎలా రక్షించిందో తెలుసుకోవాలంటే 72 పేజీల నవల చదవాల్సిందే.

రచన : డాక్టర్ ఎం.హరికిషన్, ప్రతులకు : కృష్ణవేణి పబ్లికేషన్స్ , 27-20-46, మ్యూజియం రోడ్ , గవర్నర్ పేట విజయవాడ -02 9849065280

# పుస్తకాల తోటలో (67)

**డా: అమ్మిన @ 77298 83223**

బాల సాహిత్యం వ్రాసేవారు కొందరైతే వ్రాయించేవారు మరికొందరు, అలా రెండవ కోవకు చెందినవారు మద్దిరాల మాస్టారు, ప్రాథమిక విద్య బోధక ప్రవీణుడు, నిత్య ప్రయోగ శీలి, పద్య ప్రేమికుడు, అయిన మద్దిరాల గారి శిష్యులు నిజంగా అదృష్టవంతులు, ఎందుకంటే ప్రతి విద్యార్థి లోని ప్రతి భను వెలికి తీసే ప్రజ్ఞ ఆయన సొంతం కనుక, అందులో భాగంగానే ఆయన పని చేస్తున్న ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకం దగ్గర కంకణాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులలోని కథా సృజనలతో కలగలిపి "విరిసిన మొగ్గలు" పేరుతో కథా సంకలనం అందించారు ఆ కథలతో పాటు పిల్లలు రాసిన పద్యాలు కథకు ముగింపు అనే అభిప్రాయం కూడా జత చేసి దీనినో కదంబంగా ఏర్చికూర్చిన మద్దిరాల గారు అభినందనీయులు, ఈ రచనలు చేసిన పిల్లలంతా ఐదు, ఆరు, ఏడు, తరగతులు చదివే వారు కావడం ఒక విశేషం, ద మొత్తం 16 కథలూ పిల్లల ఆలోచనలకు పరిశీలనకు అద్దం పట్టాయి అనవచ్చు, పలకలకు ప్రసిద్ధి అయినా మార్కాపురం కు ఆ పేరు ఎలా వచ్చిందో వివరిస్తూ అందుకు గల జానపద కథను సరళమైన శైలిలో ఆసక్తికరంగా వ్రాసింది ఐదవ తరగతి విద్యార్థిని దుర్గా భవాని, ఆ ఊరికి ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసుకోవాలి అంటే



మార్కాపురం కథ చదవా ల్సిందే మరి. సహన గుణంతో ఎంతటి కఠినా త్ముడినైనా మార్చవచ్చు అనే విషయం నిజం చేసి చూపించాడు ఏడవ తరగతి విద్యార్థి జె .వీరాం జనేయలు తాను రాసిన "పెద్దరికం" కథ ద్వారా... చూడటానికి ఒకేలా ఉన్నా వారి వారి ప్రవర్తన ను బట్టి ఎవరు మంచో ఎవరు చెడ్డనో తెలుసుకోవాలి అనే విషయాన్ని ఉప్పుకప్పురంబు... అనే వేమన పద్యం ప్రేరణతో వ్రాసి న ఎంచక్కని కథ "భలేమేకు", పేరుతో మొదలు కథనం అంతా ఆసక్తిమయంగానే ఉన్న ఈ కథ రచయిత్రి ఐదో తరగతి విద్యార్థిని బి .రాజేశ్వరి, దీనిలోని మరికొన్ని కథలు పిల్లలు చెప్పిన మూలంతో తనదైన సౌజన్యం కలగ లిపి కథలు అందించారు ఈ పుస్తక సంకలన కర్త మద్దిరాల గారు, మంచి మిత్రులు, పరిష్కారం, కథలు ఈ కోవకు చెందినవె...!! పిల్లలకు అల్లరి గుణం సహజమే కానీ దాని స్థాయి పెరిగితే కలిగే అనర్థాల గురించి ఆకళింపు చేసినవి తనవారు లేనిచోట, బుద్ధి వచ్చింది, కథలు వీటిని వ్రాసిన కృపాకర్, కోటేశ్వర రావు, అనే 6 ,5, తరగతులు చదివే విద్యార్థులు వారిలో గల పశ్చాత్తాప భావానికి ఈ కథలు అద్దం పడతాయి, తండ్రి కి జరిగిన అగ్ని ప్రమాద సంఘటనతో శ్రావ్య అనే అమ్మాయిలో డాక్టర్ చదవాలనే కోరిక ఎలా కలిగిందో తెలియాలి అంటే ఏడవ తరగతి విద్యార్థిని సి,హెచ్ శ్రావణి వ్రాసిన "డాక్టర్ శ్రావ్య" కథ చదవాల్సిందే.. ఆడపిల్ల చదువు విలువ చాటిన ఈ కథ తల్లిదండ్రు లకు కనువిప్పు కలిగిస్తుంది అనడంలో సందేహం లేదు, కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవటం ద్వారా కలిగే ప్రయోజనం "ఆదర్శ విద్యార్థి" కథ చదివితే తెలుస్తుంది,ఈ కథ లో..మహేష్ అనే చిన్న వయసు విద్యార్థి బడి లో ఏడాది మధ్యలో చేరిన అందుకు తనను హేళనగా చూసిన ఎవరిని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోయి.. ఇష్టపడి చదివి తరగతిలో మొదటి స్థానం పొందిన మహేష్ తనను హేళన చేసిన వారితోనే అభినందనలు అందుకుంటాడు, నేటి కాలపు విద్యార్థులందరికీ ఈ కథ నిజంగా ఆదర్శనీయం. ఇలా ప్రతి కథ ఒక అర్థం పరమార్థం కలిగినవే..!ఈ కథలన్నీ కంకణాలపల్లి విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు నిదర్శనాలు, కేవలం కథలకే పరిమితం కాకుండా తమ గురువుగారికి ఇష్టమైన పద్య ప్రక్రియలో కూడా రాణింపు సాధించిన ముగ్గురు చిన్నారులు బడి చదువుల ప్రయోజనం గురించి ముచ్చటైన మూడు పద్యాలు రాయడం ఈ పుస్తకంలో మరో విశేషం. చిన్నారుల సృజనలను వెలికి తీయడం ఒక ఎత్తు అయితే వాటిని అందమైన పుస్తక రూపంలో ప్రచురించిన గాయత్రి ప్రచురణల నిర్వాహకులు జూటూరు తులసీదాస్ గారు అభినందనీయులు, కూర్పరి మద్దిరాల గారు ఆదర్శనీయులు, ఈ ప్రేరణాత్మక పుస్తకం బాల సాహితీ అభిమానులంతా విధిగా సొంతం చేసుకోవాలి. విరిసిన మొగ్గలు టకథల కదంబంఊ కూర్పు: మద్దిరాల శ్రీనివాసులు, పేజీలు: 52, వెల:30/- రూ, ప్రతులకు: మద్దిరాల సెల్:90106 19066.

## సిమ్ లేకుండా వాట్సప్, టెలిగ్రామ్‌లు ఇకపై పనిచేయవు - కేంద్రం కొత్త నిబంధనలు

ఈ రోజు, కేంద్రం కమ్యూనికేషన్ యాప్స్ (వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అరట్టై తదితరలు) వాడకంపై కీలకమైన మార్పులు చేసినట్లు ప్రకటించింది. కొత్త నిబంధనల ప్రకారం, ఈ యాప్స్ సేవలు సిమ్ కార్డు బైండింగ్ ఆధారంగా మాత్రమే అందుబాటులో ఉంటాయి. అంటే, ఇకపై సిమ్ కార్డు లేకుండా వాట్సాప్ లేదా టెలిగ్రామ్‌లను ఉపయోగించడం సాధ్యం కాదు. కేంద్రం జారీ చేసిన ఆదేశాల మేరకు, సిమ్ కార్డు తొలగించినా లేదా డీయాక్టివేట్ చేసినా, ఈ యాప్స్ ఆటోమేటిక్‌గా ఆగిపోతాయి. ఈ నిబంధనలు 90 రోజుల్లో అమల్లోకి రానున్నాయి, అంటే తక్కువ కాలంలోనే ఈ మార్పులు అమలులోకి రాగలవు.

పాత విధానంలో మార్పు:

ప్రస్తుతం, యాప్‌లను సాధారణంగా ఇన్‌స్టలేషన్ సమయంలోనే సిమ్ కార్డు ధ్రువీకరణ కోసం మంజూరు చేయబడుతుంది. కానీ, చాలా మంది సిమ్ కార్డు తొలగించినా లేదా డీయాక్టివేట్ చేసినా సేవలను కొనసాగిస్తూ ఉండేవారు. దీనివల్ల, దేశం లోపల కాకుండా, ఇతర దేశాల్లో ఉన్న సైబర్ నేరగాళ్లు కూడా ఈ యాప్స్‌ను వాడటం సాధ్యమయ్యింది.

ఈ కొత్త సిమ్ బైండింగ్ నిబంధన వలన సైబర్ క్రిమినల్ వీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు సహాయపడుతుందని సైబర్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల, మోసపూరిత కార్యకలాపాలు, ఫేక్ ప్రొఫైల్స్, అజ్ఞాత కాని కమ్యూనికేషన్ వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంది.

నూతన నిబంధనల ప్రభావం

సమయ పరిమితి: ఇప్పుడు, వెబ్ బ్రౌజర్ ద్వారా యాప్‌ను వాడితే, ప్రతి 6 గంటలకు ఆటోమేటిక్‌గా లాగౌట్ అవుతుంది. క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్: సేవలను తిరిగి ప్రారంభించడానికి మొబైల్ సిమ్ తో లాగిన్ కావాలి, దీని ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా అనుసంధానం పొందాల్సి ఉంటుంది. సీబీఆర్ మరియు పర్యవేక్షణ: దేశంలో ఉన్న యూజర్లను సింపుల్‌గా ట్రాక్ చేయడం, అప్రమత్తం చేయడం ఎప్పటికప్పుడు సులభం అవుతుంది.



## మహీంద్రా-పీఎన్‌బీ విద్యుత్ వాహన రుణ భాగస్వామ్యం



మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ (ఎమ్ఎల్ఎమ్ఎమ్ఎల్) మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మధ్య వాహన రుణ సదుపాయాల కోసం కుదిరిన అవగాహన పత్రం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పీఎన్‌బీ విస్తృత శాఖల నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు సులభమైన ఆర్థిక సాయాన్ని అందించే మార్గం సుగమమైందని ఇరు సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారుబీ మూడు లక్షల విద్యుత్ వాణిజ్య వాహనాల విక్రయ మైలురాయిని దాటిన ఎమ్ఎల్ఎమ్ఎమ్ఎల్ అందించే త్రీ-వీలర్ మరియు ఫోర్-వీలర్ ప్రయాణ-సరుకు వాహనాలకు అనువైన రుణ పథకాలు, సులభ వాయిదా విధానాలు గ్రామీణ-అర్ధపట్టణ వినియోగదారులకు మరింత చేరువవుతాయని, పర్యావరణహిత రవాణా ప్రోత్సాహం వేగవంతమవుతుందని వెల్లడించారుబీ మహీంద్రా సమూహం యొక్క స్థిరత్వ దృష్టి, గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలు, పీఎన్‌బీ యొక్క కస్టమర్-కేంద్రీకృత బ్యాంకింగ్ సేవలు ఈ భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తున్నాయి.

## ఎస్‌బీఐ జనరల్ హెల్త్ ఆల్ఫాను ఎంచుకోవాల్సిన 5 కారణాలు




ఎల్లప్పుడూ పెరుగుతున్న వైద్య వ్యయాలు, వయస్సుతో మారుతున్న ఆరోగ్య అవసరాలు, వ్యక్తిగతీకరణ కోరే వినియోగదారుల అభిరుచులుఅన్నీ కలిపి హెల్త్ ఆల్ఫాను ప్రత్యేక ఎంపికగా నిలబెడతాయిబీ పూర్తిగా అనుకూలీకరించుకునే స్వేచ్ఛ, 50కి పైగా కవరేజ్ ఎంపికలు, సొంత అవసరాలకు తగ్గట్టు కవరేజ్ పరిమితులు-వేటింగ్ పీరియడ్‌ల మార్పులు చేయగలగడం వంటివి వ్యక్తిగత ఆరోగ్య రక్షణను మరింత బలపరుస్తాయిబీ ₹5 లక్షల నుండి అన్‌లిమిటెడ్ సమ్ ఇన్స్యూర్డ్ వరకు లభించే ఎంపికలు, ఎండ్‌లెస్ సమ్ ఇన్స్యూర్డ్ అదనపు రక్షణతో పెద్ద వైద్య ఖర్చులను సులభంగా ఎదుర్కొనే వీలుంటుందిబీ వివాహం-పుట్టిన పిల్లల వంటి జీవన ఘట్టాలకు వర్తించే ప్లాన్ అహెడ్ కవరేజ్ ద్వారా వేటింగ్ పీరియడ్ నిరంతరత కొనసాగటం కుటుంబాలకు పెద్ద ప్రయోజనంబీ ఫిట్‌నెస్-హాబీ క్రీడల సమయంలో జరిగే గాయాలకు ఇండస్ట్రీ-ఫస్ట్ జిమ్ & స్పోర్ట్స్ కవరేజ్ లభించడం ఆరోగ్య-వెల్నెస్ దృష్టిని ప్రతిబింబిస్తుందిబీ క్లెయిమ్-ఫ్రీ ఏళ్లకు 10 రెట్లు కవరేజ్ పెరుగుదలను అందించే క్యూమిలేటివ్ బోనస్ వల్ల దీర్ఘకాలిక రక్షణ మరింత బలపడుతుందిబీ ఈ అన్ని లక్షణాలు కలిసి హెల్త్ ఆల్ఫాను భవిష్యత్-సిద్ధ ఆరోగ్య రక్షణను కోరుకునే కుటుంబాలకు తెలివైన, సమగ్ర మరియు విశ్వసనీయ ఎంపికగా నిలబెడుతున్నాయి.

## మైక్రోఫైనాన్స్ రంగ స్థితిగతులపై ఎంఎఫ్ఐఎన్ తాజా నివేదిక

mfin powering responsible finance
MICROFINANCE INDUSTRY NETWORK

మైక్రో ఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ (ఎంఎఫ్ఐఎన్) విడుదల చేసిన 55వ మైక్రోమీటర్ ప్రకారం, 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికంలో దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, 718 జిల్లాల్లో కార్యకలాపాలు సాగుతున్న మైక్రోఫైనాన్స్ రంగం వార్షికంగా 16.8% తగ్గుదలను చూపిందిబీ మొత్తం పోర్ట్‌ఫోలియో రూ.3,39,510 కోట్లుగా నమోదై గత ఏడాది ఇదే కాలంలో ఉన్న రూ.4,08,049 కోట్లతో పోలిస్తే గణనీయంగా తక్కువగా ఉందిబీ రంగంలో ఎన్బీఎఫ్సీ-ఎంఎఫ్ఐలు 39.2% వాటాతో అగ్రస్థానంలో ఉండగా, బ్యాంకులు 31.4% భాగస్వామ్యం కలిగి మిగతాను స్వీయ ఉపాధి బ్యాంకులు (ఎస్ఎఫ్‌బీలు) మరియు ఎన్బీఎఫ్సీలు కలిశాయిబీ వరుసగా ఆరు త్రైమాసికాలుగా నిధుల కొరత కొనసాగడంతో దాదాపు 50 లక్షల మంది కస్టమర్లు అధికారిక ఆర్థిక వ్యవస్థ వెలుపలికి వెళ్లాల్సి వచ్చిందని ఎంఎఫ్ఐఎన్ సీఈఓ డా. అలోక్ మిశ్రా పేర్కొన్నారుబీ రిస్క్ పోర్ట్‌ఫోలియో (31-90 రోజులు) 1.09%కు మెరుగుపడటం, 98% మంది వినియోగదారులు గార్డ్‌రైలు ప్రమాణాల్లో ఉండటం రంగంలోని శాస్త్రీయ రుణ విధానాలను బలపరుస్తున్నప్పటికీ, ఆర్థిక చేర్పుదల దశాబ్దాల పురోగతిని నిలుపుకోడానికి అత్యవసరంగా అవసరమైనది లిక్విడిటీనే అని ఆయన చెప్పారు.

## మహీంద్రా ఎలక్ట్రిక్ ఒరిజిన్ ఎస్‌యూవీల ఘన విజయోత్సవం




ఒక సంవత్సరం క్రితం భారతీయ ఎలక్ట్రిక్ మొబిలిటీని మార్చిపెట్టాలన్న లక్ష్యంతో ఎక్స్ఈవీ 9ఇ మరియు బీఈ 6ను ఆవిష్కరించిన మహీంద్రా, ఏడాది తరువాత మాటలను కాకుండా చరిత్రనే తిరగరాసిందిబీ కేవలం 7 నెలల్లో 30,000కు పైగా ఎలక్ట్రిక్ ఒరిజిన్ ఎస్‌యూవీలు విక్రయమై ప్రతి 10 నిమిషాలకు ఒక్కటి రోడ్డు మీదకి రావడం, రూ.8,000 కోట్లకుపైగా ఆదాయం సాధించడం, 200 మిలియన్ కిలోమీటర్లకు పైగా యజమానులు సవారీ చేయడం వంటి రికార్డులు బ్రాండ్ శక్తిని స్పష్టం చేస్తున్నాయిబీ ఈ ఎస్‌యూవీలు యజమానుల ప్రధాన వాహనాలుగా మారి ప్రతిరోజూ 65% వాహనాలు నడుస్తుండటం, 1,000కు పైగా వాహనాలు 20,000 కిమీ దాటడం, 60% వాహనాలు 500 కిమీకి పైగా సిటీ రేంజ్ ఇవ్వడం, లేహ్ నుంచి థార్ ఎడారి వరకు 4°C నుంచి 53°C వరకూ ప్రతికూల పరిస్థితుల్లోనూ విశ్వసనీయతను నిరూపించడం మహీంద్రా భారతీయ రోడ్ల కోసం చేసిన ఇంజనీరింగ్‌కు నిదర్శనంబీ 80% కొనుగోలుదారులు మహీంద్రాకు కొత్తవారే కావడం, బీఈ 6 సామాజిక సంస్కృతి చిహ్నంగా అభివృద్ధి చెంది ప్రత్యేక ఎడిషన్లు 2 నిమిషాల్లో అమ్ముకుపోవడం, బీజీఎంఐ-బీఈ 6 మరియు బ్యాట్మాన్%-%బీఈ 6 వంటి సహకారాలు బ్రాండ్‌ను నూతనస్థాయికి తీసుకెళ్లాయిబీ ఎలక్ట్రిక్‌ను కేవలం ఎంపికగా కాకుండా కోరికగా మార్చిన ఈ ఒరిజిన్ శ్రేణి, భారతీయ ఆటోమొబైల్ చరిత్రలో అపూర్వమైన మార్పుకు నాంది పలికింది.

## బీఎఫ్ఎస్ఐ రంగం హెచ్2ఎఫ్‌వై26లో బలమైన పురోగతి

ఎఫ్‌వై26 రెండవార్థంలో బ్యాంకింగ్ రంగం పటిష్టమైన వృద్ధి దిశగా సాగుతోంది. రిటైల్ మరియు ఎంఎస్ఎంఈ విభాగాలు రుణ వృద్ధిని నడిపించగా, కార్పొరేట్ రుణాలపై కూడా డిమాండ్ పెరుగుతోంది. డిపాజిట్ వృద్ధి నెమ్మదిగా ఉన్నప్పటికీ, ద్రవ్యత మెరుగుపడటం, వడ్డీ రేట్ల స్థిరత్వం మరియు సిఆర్ఆర్ తగ్గింపుతో నిధుల ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. ఇదే సమయంలో నిమ్ము స్థిరమవుతూ, బకాయిలు తగ్గడం మరియు రికవరీలు పెరగడం వల్ల ఆస్తుల నాణ్యత బలం కొనసాగుతోంది. మొత్తం మీద, స్థిరమైన రుణ విస్తరణ, మెరుగైన మార్జిన్లు మరియు దృఢమైన ఆస్తి నాణ్యతతో బ్యాంకింగ్ వ్యవస్థ ప్రగతిశీల పనితీరుకు సిద్ధంగా ఉంది. విదేశీ విద్యా రుణాలలో ఖర్చులు పెరుగుతున్నందున వృద్ధి మితంగా ఉంటుంది. మొత్తం మీద, ఎన్బిఎఫ్‌సిలలో అన్‌సెక్యూర్డ్ మరియు చిన్న-టికెట్ రుణాల సమస్యలు

## చాట్‌జీపీటీ ఏ3.. ఏఐ చాట్‌బాట్ ద్వారా సెర్చ్ గమనాన్ని మార్చినది

2022 నవంబర్ 30.. చాట్‌జీపీటీ అనే ఒక ఏఐచాట్‌బాట్ పుట్టుకొచ్చింది. చూడ్డానికి వాట్సప్ తరహాలో ఓ విండో.. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతుంటే ఏదో బాట్ అనుకున్నారంతా. కానీ ఆ ఒక్క అడుగు ప్రపంచాన్ని ప్రభావితం చేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేసే తొలి అడుగు అని ఎవరూ ఊహించలేదు. మూడేళ్ల తర్వాత ఇప్పుడు వెనక్కి తిరిగి చూస్తే ఆ ఏఐ చాట్‌బాట్ తీసుకొచ్చిన మార్పేమిటో ఇప్పుడు స్పష్టంగా అర్థమవుతోంది.

ఒకప్పుడు ఏదైనా సందేహం వస్తే గూగుల్‌ను అడిగేవారు. దానికి వందల లింకులు వచ్చేవి. వాటిలో ఏది క్లిక్ చేయాలో తెలిసేది కాదు. అదే సందేహాన్ని చూసి తెలుసుకోవాలంటే యూట్యూబ్‌లో వందలాది వీడియోలు ప్రత్యక్షమయ్యేవి. పదినిమిషాలు చూస్తే గానీ అది ఉపయోగకరమో కాదో అర్థంకాని పరిస్థితి. స్పష్టంగా చెప్తేగానీ అర్థం చేసుకోలేని అలెక్సా వంటి వాయిస్ అసిస్టెంట్లు మరోవైపు. ఆ సమయంలో అడుగుపెట్టింది చాట్‌జీపీటీ. సెర్చ్ గతిని సమూలంగా మార్చేసింది. 'గూగ్లింగ్' అనేవారు కాస్త 'ఆస్క్ చాట్‌జీపీటీ' అనే స్థాయికి వచ్చారంటే ఇది చూపిన ప్రభావం అలాంటిది మరి!

### తొలి అడుగే గట్టిగా..

శామ్ అల్టమన్‌కు చెందిన ఓపెన్‌ఏఐ విడుదల చేసిన ఈ చాట్‌జీపీటీ అనతికాలంలోనే కోట్లమందికి చేరువైంది. తొలి రెండు నెలల్లోనే 10 కోట్ల మంది యూజర్లను సొంతం చేసుకుంది. 2025 నాటికి 80 కోట్ల యూజర్లకు చేరువైంది. ప్రపంచంలోనే అత్యధికంగా వినియోగించే యాప్‌ల జాబితాలో నిలిచింది. అమెరికాలో దీన్ని అత్యధికంగా వినియోగిస్తుండగా.. భారత్ రెండో అతిపెద్ద మార్కెట్. బ్రెజిల్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

### గూగుల్ సైతం..

ఆన్‌లైన్‌లో ఏదైనా వెతకాలంటే ఒకప్పుడు సెర్చ్ ఇంజిన్లే ఆధారం. చాట్‌జీపీటీ ప్రవేశం తర్వాత ప్రజల వెతికే తీరులోనే మార్పు వచ్చింది. ఎవరికైనా తమ వైఫై రౌటర్‌లో సమస్య వస్తే 'ఎలా రిపేర్ చేయాలి' అని గూగుల్‌లో వెతికేవారు. 'అప్పుల ఊబిలోంచి ఎలా బయటపడాలి' వంటి ప్రశ్నలను గూగుల్‌ను అడిగేవారు. ఇప్పుడు ఎలాంటి లింకులూ లేకుండా చాట్‌జీపీటీ అత్యంత వేగంగా సమాధానాలు ఇస్తోంది. దీంతో గూగుల్ వంటి సంస్థలు కూడా సంప్రదాయ సెర్చింజిన్‌కు ఏఐ హంగులు జోడించాల్సి వచ్చింది. తన జెమినైని గూగుల్ సెర్చ్‌లో ఇంటిగ్రేట్ చేసింది. 'ఏఐ ఓవర్‌వ్యూ' పేరుతో సమాధానాలు ఇస్తోంది.

### ఇదీ చాట్‌జీపీటీ గాడి రూల్..

చాట్‌జీపీటీ దెబ్బకి ఒక్క సెర్చ్ ఇంజిన్ మాత్రమే కాదు.. స్మార్ట్ స్పీకర్లకూ డిమాండ్ క్రమంగా తగ్గుతోంది. అలెక్సా, గూగుల్ హోమ్ వంటి వాయిస్ అసిస్టెంట్ల కొనుగోళ్లు తగ్గుతున్నట్లు ఓ నివేదిక తెలిపింది. చాట్‌జీపీటీ వంటి ఎన్నో చాట్‌బాట్‌లు వచ్చినా యూట్యూబ్ మాత్రం బలంగా నిలదొక్కుకుంది. అయితే, యూట్యూబ్ చూసే తీరుతెన్నులూ మారుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. తొలుత చాట్‌జీపీటీ వంటి ఏఐచాట్‌బాట్‌లను సమాచారం అడిగి.. అదెలా ఫిజికల్‌గా చేయాలో తెలుసుకునేందుకు మాత్రమే యూట్యూబ్‌కు వస్తున్నారట. చాట్‌జీపీటీ లాంచ్ అయిన వెంటనే నిపుణులు ఏఐ వల్ల లక్షలాది ఉద్యోగాలు పోతాయని అంచనా వేశారు. దీని ప్రభావం మొదలైంది. వెబ్ డెవలపర్లు, అనువాదకులు, అమెరికన్ కాలేజీ విద్యార్థుల కోసం ఎస్సేలు రాసే కెన్యా ఫ్రీలాన్సర్లు దీని కారణంగా దెబ్బతిన్నారు. కొలంబియాలో 85% న్యాయమూర్తులు ఉచిత చాట్‌జీపీటీ లేదా మైక్రోసాఫ్ట్ కోపైలట్ ఉపయోగించి కేసులు త్వరగా ముగిస్తున్నారట. మాలిలో ఒక ఏఐ ప్రాజెక్ట్ స్థానిక భాషల్లో పాఠ్యాంశలను అనువదించి చిన్న పిల్లలు త్వరగా నేర్చుకోవడానికి, స్కూలు డ్రాపౌట్లను తగ్గించడానికి సహాయపడుతోందని మరో నివేదిక పేర్కొంది. దక్షిణ కొరియాలో చాట్‌జీపీటీ ఆధారిత రోబోలు వచ్చాయి. ఇవి వృద్ధులకు సహచరులుగా ఉంటున్నాయి. వారితో సంభాషించడం, మందులు వేసుకోవాలని గుర్తు చేయడం వంటి పనులు చేస్తున్నాయి. అత్యవసర సమయాల్లో కుటుంబ సభ్యులకు అలర్ట్ చేస్తున్నాయి. 2024లో 50పైగా దేశాలు ఎన్నికలకు వెళ్లాయి. భాషా అడ్డంకులు దాటి ఓటర్లను చేర్చడానికి చాట్‌జీపీటీ వంటి ఏఐ చాట్‌బాట్‌లు ప్రచార బృందాలు పెద్దఎత్తున వినియోగించాయి.

### వాణిజ్యం మరియు కస్టమర్ సపోర్ట్:

చాట్‌బాట్ల ద్వారా వ్యాపారాలు 24/7 కస్టమర్ సపోర్ట్ అందించటం సులభమైంది. చిన్న వ్యాపారాల నుండి పెద్ద కార్పొరేషన్స్ వరకు, ప్రతి కంపెనీ తమ వెబ్‌సైట్‌లో చాట్‌బాట్‌లను కలిపి ఖర్చు తగ్గించుకొని వినియోగదారులకు వేగంగా




సమాధానాలు ఇవ్వగలిగాయి. ఫ్యాషన్, ఫుడ్, ట్రావెల్ వంటి రంగాల్లో చాట్‌బాట్లు కస్టమర్ అనుభవాన్ని పూర్తిగా మార్చివేశాయి.

### ఆరోగ్యం మరియు మెడికల్ రంగం:

హాస్పిటల్స్, ఫార్మసీలు చాట్‌బాట్లను వాడుతూ రోగుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, పరీక్షల షెడ్యూల్, మందుల రిమైండర్స్ వంటి సేవలను అందిస్తున్నాయి. టెలిమెడిసిన్ లో చాట్‌బాట్లు ప్రాథమిక డయాగ్నోసిస్, ఫాలోఅప్ కోసం ఉపయోగపడుతున్నాయి.

### విద్య మరియు శిక్షణ:

ప్రాథమిక పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు, విద్యార్థులు చాట్‌బాట్లను ఉపాధ్యాయ సహాయకులుగా వాడుతున్నారు. వ్యక్తిగత క్రమంలో గణితం, భౌతిక శాస్త్రం, భాషలలో శిక్షణ పొందటంలో చాట్‌బాట్లు సమర్థవంతంగా మారాయి. లాంగ్వేజ్ లెర్నింగ్, రీసెర్చ్, ప్రాజెక్ట్ రిపోర్ట్ లకు వేగవంతమైన మార్గాలు అందించడం వల్ల విద్యార్థుల విజ్ఞానానికి విస్తరణ వచ్చింది.


### కళ మరియు సృజనాత్మక రంగం:

చాట్‌బాట్లు కవిత్వం, కథల రచన, డిజైన్ మరియు సంగీతం వంటి సృజనాత్మక కార్యకలాపాల్లో సహాయపడుతున్నాయి. కళాకారులు మరియు రచయితలు కొత్త ఆలోచనలు పొందటానికి, రివ్యూలు చేయడానికి లేదా ప్రాజెక్ట్ కోసం ప్రోటోటైప్స్ సృష్టించడానికి చాట్‌బాట్లను వాడుతున్నారు.

### పబ్లిక్ సర్వీస్ మరియు గవర్నమెంట్:

ప్రభుత్వ విభాగాలు పౌరులకి సమాచారం అందించడంలో చాట్‌బాట్లను ఉపయోగిస్తున్నాయి. పన్నుల సమాచారం, యూటిలిటీ బిల్లులు, ఓటింగ్ వివరాలు ఇలా వివిధ సర్వీసులను మరింత అందుబాటులోకి తెచ్చాయి. అత్యవసర పరిస్థితులలో, ప్రజలకు వెంటనే అలర్ట్‌లు మరియు మార్గనిర్దేశకాలు ఇచ్చే విధంగా ఉపయోగపడుతున్నాయి.

## రోడ్లపై 'ఆకుపచ్చ' నంబర్ ప్లేట్ల హవా: ఈవీ మార్కెట్ విజయం



ఈ ఏడాది భారతదేశంలో విద్యుత్ వాహనాల (ఈవీ) యొక్క వినియోగం గణనీయంగా పెరిగింది. గతంలో, భారత రోడ్లపై ఆకుపచ్చ నంబర్ ప్లేట్ల వాహనాలు చాలా అరుదుగా కనపడేవి. కానీ ఇప్పుడు, ఇవి రోజూ కనిపించడమే కాదు, విస్తరించిన ఈవీ మార్కెట్‌ను ప్రతిబింబిస్తూ, ఈ కొత్త వాహనాలు మార్గమధ్యం చేసుకుంటున్నాయి.

ఈ ఏడాది మాత్రమే 20.2 లక్షల ఈవీ రిజిస్ట్రేషన్లు జరగడం, పటిష్టంగా పెరుగుతున్న ఈవీ రంగానికి పెద్ద చిహ్నం. ఇది గత సంవత్సరం 19.5 లక్షలతో పోలిస్తే విశేషమైన వృద్ధి. ఈ వృద్ధి అనేక కారణాల వల్ల సాధ్యమైంది, ముఖ్యంగా వాహన తయారీదారులు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, కొత్త మోడళ్లతో వినియోగదారులను ఆకర్షించడం, ఛార్జింగ్ సదుపాయాలను విస్తరించడం మొదలైనవి.

### ఛార్జింగ్ ఇబ్బందులు లేవు

ఈవీ వాడకం పెరిగే కొద్దీ, వాటి ఛార్జింగ్ సమస్యలు కూడా పెరిగే అవకాశం ఉన్నా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిష్కారాలు మరింత సులభతరం చేశాయి. గతంలో ఛార్జింగ్ యోజనలపై అనుమానాలు ఉండగా, ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఇళ్లలోనే లేదా ఆఫీసుల్లోనే వాహనాలను ఛార్జ్ చేసుకునే అవకాశం పెరిగింది. దీని వల్ల, ఛార్జింగ్ గురించి ఆందోళన తగ్గిపోయింది. అలాగే, ప్రజలకు 100% స్వచ్ఛ వాహనాలను అందించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న విధాన మద్దతు కూడా ఈవీ మార్కెట్ వృద్ధిలో కీలక పాత్ర పోషించింది.

### ఈవీ విభాగంలో రెండు ద్విచక్రాలు అగ్రస్థానంలో

ఈవీ విభాగంలో ద్విచక్ర వాహనాలు ప్రధానంగా ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి, తరువాతి స్థానంలో కార్లు మరియు త్రిచక్ర వాహనాలు ఉన్నాయి. బిగ్ బ్రాండ్‌లు వాణిజ్య మార్కెట్‌లో పెరుగుతున్న గిరాకీని ముందుకొస్తున్న కొత్త మోడళ్లతో ఆకర్షిస్తున్నాయి. ఈవీ డీలర్ నెట్‌వర్క్‌లు మరింత విస్తరించడంతో, ధరలు తగ్గించడంతో, ప్రయాణం చేసే దూరం కూడా పెరిగిపోయింది. ఈ వృద్ధి కారణంగా రిటెయిల్ స్థాయిలో వినియోగదారుల విశ్వాసం మరింత పెరిగింది.

### కార్ల కంపెనీల ప్రణాళికలు

ఈవీ మార్కెట్లో ప్రస్తుతం రెండు ప్రధాన ఆటగాళ్లుగా మారుతాయ్ మారుతీ సుజుకీ మరియు టాటా మోటార్స్. మారుతీ సుజుకీ తన ఇ-విటారా మోడల్‌ను ప్రారంభించి ఈవీ మార్కెట్లో అడుగుపెట్టింది. ఈ కంపెనీ 50,000-1,00,000 వరకు ఈవీలను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. టాటా మోటార్స్ ఇప్పటికే ఈవీ విభాగంలో ఆధిపత్యం కొనసాగిస్తోంది. ఈ కంపెనీ అధునాతన బ్యాటరీ సాంకేతికత, కొత్త ఎస్‌యూవీలు, హ్యాచ్‌బ్యాక్‌లతో ఉత్పత్తి పెంపు, మార్కెట్‌లో మరింత పంచుకోడంపై పెట్టుబడులు పెట్టి, మార్కెట్‌లో తమ గట్టిగాపై నిలబడుతుంది. మహీంద్రా అండ్ మహీంద్రా ఈ ఆర్థిక సంవత్సరంలో 7000 ఈవీలను నెలకు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఛార్జింగ్ వసతుల నెట్‌వర్క్ పెంచే ప్రణాళికలు అమలు చేస్తోంది. అదే సమయంలో, కొత్త మోడళ్లతో ఈవీ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేసుకుంటోంది. ఎమ్‌జీ మోటార్ ఇండియా తన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీల ఉత్పత్తిని పెంచి, స్థానిక విడిభాగాల తయారీదారులతో భాగస్వామ్యం చేసుకోవాలని చూస్తోంది. బీవైడీ కూడా భారత్‌లో తన రిటెయిల్ నెట్‌వర్క్‌ను విస్తరించటానికి చర్చలు జరుపుతోంది. టెస్లా, ఎలాన్ మస్క్‌కు చెందిన సంస్థ, మరియు విన్‌ఫాస్ట్, చైనా ఆధారిత సంస్థలు కూడా భారత్‌లో అడుగుపెట్టాయి.

## తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు: ప్రస్తుత పరిస్థితి



భారతీయ సంస్కృతిలో బంగారం మరియు వెండి అనేవి చాలా ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నవి. పెళ్లిళ్లు, శుభకార్యాలు, పండుగలు ఇలా అనేక సందర్భాల్లో బంగారం కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఇది మరింత పెరిగిపోయింది, ఎందుకంటే ఇది పెట్టుబడిగా కూడా పరిగణించబడుతుంది. ఈ వాణిజ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నేడు తెలుగుదేశాల ముఖ్య నగరాలలో బంగారం మరియు వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడం ముఖ్యం.

### బంగారం - ధరలు, స్వచ్ఛతలు, మరియు మార్కెట్ ప్రభావాలు

**1. బంగారం స్వచ్ఛత:** బంగారం ధరలను మార్గదర్శకంగా కొలిచే పద్ధతి క్యారట్ల రూపంలో ఉంటుంది. 24 క్యారట్ల బంగారం (24K) 99.9% స్వచ్ఛత కలిగి ఉంటుంది, ఇది అత్యుత్తమంగా భావించబడుతుంది. 22 క్యారట్ల బంగారం (22K) 91.6% స్వచ్ఛతతో ఉంటుంది, దీన్ని ప్రధానంగా ఆభరణాల తయారీకి ఉపయోగిస్తారు. దీని ద్వారా తయారైన ఆభరణాలు ఎక్కువగా 22 క్యారెట్లుగా ఉంటాయి.

**2. బంగారం ధరల మార్పు:** బంగారం, వెండి ధరలు అంతర్జాతీయ విపణి మరియు డాలర్ మారకపు విలువలపై ప్రభావితం అవుతుంటాయి. బంగారం భారతదేశంలో ప్రధానంగా దిగుమతులపై ఆధారపడి ఉంటుంది, కాబట్టి ప్రపంచ మార్కెట్లో బంగారం ధర పెరిగితే, భారతదేశంలో కూడా ధరలు పెరుగుతాయి.

**3. వివిధ నగరాల్లో ధరలు:** ప్రతి నగరంలో బంగారం ధరలు వేరువేరుగా ఉంటాయి, అయితే పెద్దమొత్తం మార్పులు అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో ఉంటాయి. దీనితో పాటు, కొన్ని ప్రాంతాల్లో పన్నులు మరియు సుంకాలు లేవనెత్తడం ద్వారా ధరలు తక్కువగా కనపడవచ్చు. అయితే, పన్నులు, సుంకాలు, ఆభరణం తయారీ ఛార్జీలు బిల్లు వేయినప్పుడు కలిపితే బంగారానికి ఒకే ధర ఉంటుంది.

### వెండి -ధరలు, వినియోగం, మరియు మార్కెట్ ట్రెండ్

వెండి కూడా బంగారంతోపాటు ఒక విలువైన లోహంగా పరిగణించబడుతుంది. బంగారం వలె, వెండి కూడా పెట్టుబడిగా వినియోగించబడుతుంది. 2023 లో వెండి ధరలు కూడా స్థిరంగా ఉన్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారతదేశంలో వెండి వినియోగం పెరిగిపోయింది, ముఖ్యంగా ఆభరణాలు, సిల్వర్ కోయిన్స్, బార్స్ రూపంలో.

**1. వెండి ధరల ప్రభావాలు:** ప్రపంచ మార్కెట్‌లో వెండి ధరలు పెరిగినప్పుడు, భారతదేశంలోనూ ఈ ధరలు పెరుగుతాయి. వెండి ధరలు బంగారంతో పోలిస్తే తక్కువగా ఉండటం వల్ల, అవి సామాన్యులకు మరింత అందుబాటులో ఉంటాయి.


**2. వివిధ నగరాల్లో వెండి ధరలు:** హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలలో వెండి ధరలు కూడా సమానంగా మారుతుంటాయి, అయితే వీటిలో సున్నితమైన మార్పులు ఉండవచ్చు, దీనికి స్థానిక సరఫరా మరియు డిమాండ్ మార్పులు కారణమవుతాయి.

### బంగారం కొనేటప్పుడు బిల్లు అవసరం

బంగారం కొనుగోలు చేసే ముందు, బిల్లు తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తే, జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉండదు అని చెబుతుంటారు. కానీ, బిల్లు లేకుండా బంగారం కొనడం చాలా ప్రమాదకరం, ఎందుకంటే ఆభరణం నాణ్యత సరిగ్గా ఉండకపోవచ్చు. దీనివల్ల భవిష్యత్తులో ఆభరణం మరమ్మతులు చేయాల్సి వచ్చినప్పుడు సమస్యలు ఏర్పడతాయి. ఇక, బంగారం సరిగా ఉండకపోతే, నష్టపోవడానికి అవకాశం ఉంది.

కాబట్టి, బంగారం కొనుగోలు చేసే సమయంలో బిల్లు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది మరింత విశ్వసనీయతను ఇస్తుంది మరియు కేవలం నాణ్యత మాత్రమే కాకుండా, ధరను కూడా సరైన మినహాయింపులతో పరిశీలించడానికి సహాయపడుతుంది.

## సూక్ష్మ రుణాలు తగ్గుముఖం - 16.8% తగ్గుదల



హైదరాబాద్, నవంబర్ 2025: దేశవ్యాప్తంగా సూక్ష్మ రుణాల జారీ ఇటీవల కొద్దిగా మెల్లి తగ్గింది. కొత్త రుణాల మంజూరులో గణనీయమైన కోత కనిపిస్తోంది. సెప్టెంబర్ 2025 నాటికి 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల 718 జిల్లాల్లో బ్యాంకులు, మైక్రోఫైనాన్స్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు జారీ చేసిన సూక్ష్మ రుణాల మొత్తం ₹3,39,510 కోట్లుకు దిగింది. ఇది గత ఏడాది అదే కాలానికి పోలిస్తే ₹4,08,049 కోట్లు నుంచి 16.8% తగ్గిన స్థితి.

రుణాల వెనుక కారణాలు

సూక్ష్మ రుణాల జారీ తగ్గడానికి ప్రధాన కారణం మైక్రోఫైనాన్స్ సంస్థలకు నిధుల లభ్యత తగ్గడమే. ఎంఎఫ్ఐఎన్ సీఈఓ డాక్టర్ అలోక్ మిశ్రా ప్రకారం, నిధులు సరిగా లభించకపోవడం వలన దాదాపు 50 లక్షల వినియోగదార్లు రుణాల జారీ రంగం నుంచి బయటకు వెళ్లిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

విభజన మరియు ప్రాంతీయ పరిస్థితులు

మార్కెట్ వాటా: మైక్రోఫైనాన్స్ సంస్థలు 39.2% వాటాతో అగ్రస్థానంలో ఉన్నాయి. వాటా 31.4% కాగా, మిగిలిన వాటా ఎన్‌బీఎఫ్‌సీలకు ఉంది. ప్రాంతాల ప్రాధాన్యత: బిహార్ రాష్ట్రం రుణాల జారీలో అగ్రస్థానంలో ఉంది. తదుపరి స్థానాల్లో తమిళనాడు మరియు ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. వృద్ధి లేకపోవడంలో రుణాల సురక్షితత, మైక్రోఫైనాన్స్ రంగంలో రుణాల రిస్కు తగ్గడం, పెండింగ్ బాకీలు ఎక్కువగా లేకపోవడం ఒక సానుకూల అంశంగా ఉంది. రుణాల జారీ తగ్గినప్పటికీ, ఈ వృద్ధి లేకపోవడం రుణ పద్ధతుల స్థిరత్వానికి సంకేతం.

## కాంపా కోలా.. లహోరీ జీరా అదుర్స్

### 2025లో మార్కెట్ వాటా రెట్టింపు-పెప్సీ.. కోక కోలాకు షాక్

దేశీయంగా రూ.60,000 కోట్ల వ్యాపారం ఉన్న సాఫ్ట్ డ్రింక్స్ మార్కెట్‌లో కొన్నేళ్ల తర్వాత అతి పెద్ద మార్పు చోటు చేసుకుంది. ఇప్పటి వరకు పెప్సి, కోక కోలా బ్రాండ్లకు ఉన్న ఆదరణ ఈ ఏడాది జనవరి-సెప్టెంబరు మధ్య తగ్గిందని గణాంకాలు చెబుతున్నాయి. వీటి మార్కెట్ వాటా 93 శాతం నుంచి 85 శాతానికి తగ్గింది. ఇదే సమయంలో రిలయన్స్ కన్జ్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) తీసుకొచ్చిన కాంపా కోలా, లహోరీ జీరా మార్కెట్ వాటా 7 శాతం నుంచి 15 శాతానికి రెట్టింపైంది. రూ.10 విభాగంలోనే అధిక మార్కెట్ లభించింది. దీంతో కోక కోలా, పెప్సికోలు కూడా రూ.10 ప్యాక్‌లు తీసుకురావాల్సి వచ్చింది. గతంలో ఇవి రూ.12 లేదా అంతకంటే ఎక్కువ ధరల్లో లభించేవి.

రిలయన్స్ కన్జ్యూమర్ 2022లో కాంపా కోలాను కొనుగోలు చేసింది. 2023లో తిరిగి మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఈ ఏడాది బ్రాండింగ్ చేయడంపై దృష్టి సారించింది. టీవీ, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ కోసం ఐపీఎల్ కో-స్పాన్సర్‌షిప్ ఒప్పందాన్ని చేసుకుంది. మరోవైపు తెలుగు నటుడు రామ్‌చరణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకోవడంతో పాటు హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో వెండింగ్ మెషిన్లు, కియోస్క్‌లు, రిటెయిల్ విక్రయశాలలు ఏర్పాటు చేసుకొనేందుకు ప్రత్యేక పానీయాల హక్కులు కూడా తీసుకుంది. తమిళ నటుడు అజిత్ కుమార్ రేసింగ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుని, కాంపా ఎనర్జీ పేరుతో 'అధికారిక ఎనర్జీ భాగస్వామి'గా మారింది.

పంజాబ్‌కు చెందిన ఫతేగఢ్ సాహిబ్ లహోరీ జీరా 2017లో మార్కెట్లోకి వచ్చింది. సౌరభ్ ముంజాల్, నికిల్ దోడా, సౌరభ్ భూట్నా వ్యవస్థాపకులు. లఖ్‌నవూలో కంపెనీ ప్రస్తుతం మూడో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. మార్కెట్




వాటా పెరగడంపై స్పందించేందుకు లహోరీ జీరా సహ వ్యవస్థాపకుడు, సీఓఓ నిఖిల్ నిరాకరించినా, వచ్చే ఏడాది 80-90 శాతం పిన్‌కోడ్‌లకు తమ ఉత్పత్తులు చేరేలా విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. లహోరీ ఆమ్రాస్, మసాలా కోలా కొత్త వేరియంట్లను పరిచయం చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 2,500కు పైగా పంపిణీదార్లు ఉన్నారని వెల్లడించారు.

## సందేహం ఉన్నప్పుడు పాలసీదారుల వైపే మొగ్గు చూపాలి

### ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను బలోపేతం చేయండి-బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్: బీమా రంగంపై పాలసీదారుల్లో విశ్వాసాన్ని పెంచాలని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) కంపెనీలకు స్పష్టమైన సంకేతం ఇచ్చింది. అపరిష్కృతంగా ఉన్న ఫిర్యాదులపై దృష్టి సారించి, వాటిని సకాలంలో పరిష్కరించేందుకు తమ అంతర్గత వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని బీమా సంస్థలను ఆదేశించింది. బీమా కంపెనీల దగ్గర ఉన్న ఫిర్యాదులు పరిష్కారం కాకపోవడంతో, అనేకమంది పాలసీదారులు తమ సమస్యలపై పరిష్కార వేదికల దగ్గరకు వెళ్తున్నారని ఐఆర్‌డీఏఐ పేర్కొంది. పాలసీదారులు ఫిర్యాదు చేసినా, బీమా సంస్థల నుంచి ప్రతిస్పందన పొందడం కష్టంగా మారిందని గుర్తించినందునే.. ఐఆర్‌డీఏఐ అన్ని బీమా సంస్థల చీఫ్ కాంప్లయెన్స్ ఆఫీసర్ (సీసీఓ)లు, గ్రీవెన్స్ రెడ్రెసల్ ఆఫీసర్ (జీఆర్ఓ)లతో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది.

3 అంశాలు కీలకం: పాలసీదారుల రక్షణను బలోపేతం చేయడం, ఫిర్యాదుల పరిష్కార ప్రమాణాలను మెరుగుపర్చడం, బీమా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించింది. బీమా సంస్థలు పాలసీదారుల సమస్యలను, సేవా అభ్యర్థనలను వర్గీకరించేందుకు స్పష్టమైన ప్రామాణిక విధానాలను అభివృద్ధి చేయాలని సూచించింది. ఐఆర్‌డీఏఐ ఛైర్మన్ సంజయ్ సేథ్ మాట్లాడుతూ.. బీమా రంగంలో విశ్వాసం అవసరాన్ని మరోసారి గుర్తు చేశారు. ఈ నమ్మకాన్ని కాపాడుకోవడంలో కాంప్లయెన్స్, ఫిర్యాదుల పరిష్కార అధికారులకు కీలకపాత్ర ఉందని పేర్కొన్నారు. 'కాంప్లయెన్స్ అనేది ఒక విభాగంగా ఉండకూడదు. అది ఒక ఆలోచనా విధానం. ఫిర్యాదులను పరిష్కరించినంత మాత్రన సమస్య ముగిసిపోదు. అది ప్రారంభ హెచ్చరిక వ్యవస్థలాగా పనిచేయాలి' అని అన్నారు.

విశ్వాసంతోనే వృద్ధి: 'ఫిర్యాదులను పరిష్కరించే క్రమంలో ఏదైనా సందేహం ఉంటే.. పాలసీదారుల వైపే నిలబడండి. మనం దాన్ని కొనసాగిస్తూ ఉంటే విశ్వాసం పెరుగుతుంది. అప్పుడు వృద్ధి దానిని అనుసరిస్తుంద'ని అజయ్ సేథ్ బీమా సంస్థలకు సూచించారు. పాలసీదారుల కేంద్రీకృత విధానాన్ని అనుసరించాలని, నిర్దేశించిన కాలపరిమితులను కచ్చితంగా పాటించాలని సంస్థలకు సూచించారు.

## టాటా ఎల్క్సీ-డ్రూయిడ్ భాగస్వామ్యం

టాటా ఎల్క్సి మరియు డ్రూయిడ్ సాఫ్ట్‌వేర్ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా సంస్థలకు అధునాతన 4జి/5జి ప్రైవేట్ నెట్‌వర్క్ పరిష్కారాలను వేగంగా అమలు చేసే శక్తివంతమైన డిజిటల్ ఎకోసిస్టమ్‌ను అందిస్తున్నారు. టాటా ఎల్క్సి యొక్క ల్యాబ్-అజ్-ఎ-సర్వీస్ వేదికపై డ్రూయిడ్ యొక్క రేమిస్ కోర్ నెట్‌వర్క్ సమీకరణం ద్వారా సంస్థలు తమ నెట్‌వర్క్‌లను పరీక్షించుకోవడం, ధృవీకరించడం మరియు విస్తృత స్థాయిలో అమలు చేయడం మరింత సులభమవుతుంది. ఓపెన్ 3జిపిపి ప్రమాణాలపై నిర్మితమైన ఒకే వేదికలో మరియు కోర్‌లను అందించడంతో పాటు వోల్టే మరియు అధునాతన మల్టీమీడియా సేవలకు అవసరమైన సామర్థ్యాలను కూడా కలిగి ఉంది. తయారీ, రవాణా, లాజిస్టిక్స్, యుటిలిటీస్, ఆరోగ్యం మరియు స్మార్ట్ క్యాంపస్‌ల వంటి విభిన్న రంగాల్లో కీలక వినియోగ సందర్భాలను ఇది మద్దతు ఇస్తుంది.



# అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు

● యువత శక్తిపై మోడీ ప్రశంసలు ● పుణె యువత వీడియోను చూడగానే 'చంద్రయాన్ 2' గుర్తుకొచ్చిందని వెల్లడి ● హైదరాబాద్ ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం ● ఆ వైఫల్యం శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది' ● ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్‌ఓ ● వందేమాతరంతో స్వాతంత్ర్య కాంక్ష రగిలింది ● మన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ



న్యూఢిల్లీ : అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మార్స్ తరహా వాతావరణంలోకి పుణె యువజనుల టీమ్ వదిలిన డ్రోన్ చాలాసార్లు పడిపోయిందని, అయినా వాళ్లు పట్టు విడవకుండా ప్రయత్నించి కొంతసమయం పాటు డ్రోన్ ఎగిరేలా చేయగలిగారని మోదీ తెలిపారు. వరుస వైఫల్యాల తర్వాత కొత్త ఆత్మ విశ్వాసం మొగ్గ తొడగడం ఆ యువజనుల కళ్లలో తనకు స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ వీడియోను చూడగానే ఇస్రో నెట్వర్క్ నుంచి దారితప్పిన చంద్రయాన్-2 ల్యాండర్ విక్రమ్ తనకు గుర్తుకొచ్చిందని ప్రధాని చెప్పారు. చంద్రయాన్-2 వైఫల్యం తర్వాతే చంద్రయాన్-3 విజయవంతమైందని ప్రధాని గుర్తు చేశారు.'2019 సంవత్సరంలో చంద్రయాన్-2 మిషన్ ఫెయిల్ కావడంతో శాస్త్రవేత్తలు నిరాశకు లోనయ్యారు. ఆనాడు విక్రమ్ ల్యాండర్తో ఇస్రోకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ వైఫల్యం ఇస్రో శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది. వైఫల్యం ఎదురైన రోజు నుంచే వారు చంద్రయాన్-3 భావి విజయం కోసం పక్కా ప్రణాళిక రచించడం మొదలుపెట్టారు. చివరకు చంద్రయాన్-3 సక్సెస్ అయింది. యువత, శాస్త్రవేత్తల బలమైన సంకల్పమే వికసిత భారత్కు పెద్ద బలం' అని ప్రధాని మోదీ చెప్పారు.

'హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ వల్ల భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రయోజనం కలుగుతుంది. భారత యువత ఆలోచనలో వచ్చిన మార్పుకు, యువశక్తి పెరిగిన తీరుకు ఈ మార్పులు నిదర్శనాలు. శాటిలైట్లు, జీపీఎస్, నావిగేషన్ సౌకర్యాలు లేని కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఆ టైంలోనూ నావికులు భారీ నౌకలతో సముద్ర మార్గాల్లో రాకపోకలు సాగించేవారు. అత్యంత కచ్చితత్వంతో గమ్యస్థానాలకు చేరుకునేవారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని సవాళ్లు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.'కొన్ని రోజుల క్రితమే నేను ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్‌ఓ కర్మాగారాన్ని హైదరాబాద్లో ప్రారంభించాను. విమానాల మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ విభాగానికి అది ఊతమిస్తుంది. గత వారమే ఐఎన్ఎస్ మాహీ నౌకను భారత నేవీకి అందించాం. భారత నౌకాదళం శక్తిని మరింత పెంచే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈవిషయంలో అస్సలు రాజీపడం. మనదేశ యువత, శాస్త్రవేత్తల నిబద్ధత, సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఎపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్కు ఆతిథ్యమిచ్చే బిడ్ను భారత్ గెలవడం సంతోషకరం' అని మోదీ తెలిపారు. జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాలు, పార్లమెంటు సెంట్రల్ హాల్లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం, అయోధ్య రామ మందిరంలో జరిగిన ధర్మ ధ్వజారోహణ కార్యక్రమం గురించి కూడా 'మన్ కీ బాత్'లో మోదీ ప్రస్తావించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' గేయం పోషించిన కీలక పాత్రను ఆయన వివరించారు. ఆ గేయం దేశభక్తుల్లో ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందని తెలిపారు. సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఎపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. నేటికీ ఆ గేయం ప్రతీ భారతీయుడి మదిలో సగర్వంగా నిలిచి ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే పరమావధిగా పనిచేస్తామని మోదీ చెప్పారు.

# నేటి నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు

● సర్, ఢిల్లీ పేలుడుపై చర్చించాలని విపక్షాలు డిమాండ్ ● దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ● ఢిల్లీ వాయు కాలుష్యం పైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ నిలదీత



న్యూఢిల్లీ : సోమవారం నుంచి జరిగే పార్లమెంటు శీతాకాల సమావేశాలు వాడీవేడిగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మొత్తం 14 బిల్లులు ప్రవేశపెట్టేందుకు సిద్ధంకాగా, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. దిల్లీ పేలుడు నేపథ్యంలో జాతీయ భద్రత, రైతు సమస్యలను ప్రస్తావిస్తామని స్పష్టం చేశాయి. డిసెంబర్ ఒకటి నుంచి 19వ తేదీ వరకూ మొత్తం 15 రోజులపాటు ఉభయసభలు సమావేశం కానున్నాయి. శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో భారీ సంస్కరణల ఎజెండాను ముందుకు తీసుకురానుంది. వీటిలో అణు ఇంధనం, సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్, ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు, కార్పొరేట్, బీమా, జాతీయ రహదారులు, మధ్యవర్తిత్వం-రాజీ చట్టాల సవరణ బిల్లులు ఉన్నాయి. అణు ఇంధన బిల్లు ద్వారా కేంద్ర ప్రభుత్వం అణువిద్యుత్ ఉత్పత్తి రంగంలోకి ప్రైవేటు, ప్రభుత్వేతర సంస్థలకు తలుపులు తెరుస్తోంది.

**'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ బిల్లుపై దుమారం'**

అత్యంత సున్నితమైన అణు ఇంధన రంగంలోకి ప్రైవేటు వారిని ఆహ్వానించడం ఎంత వరకు సురక్షితమనే ప్రశ్న ఉత్పన్నమవుతుండగా ఈ అంశంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడడం ఖాయంగా కనిపిస్తోంది. ఉన్నత విద్యారంగంలో అతిపెద్ద సంస్కరణగా చెప్పుకొనే 'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ బిల్లు'కూడా దుమారం రేపే సూచనలున్నాయి. ప్రస్తుతం సాధారణ, సాంకేతిక విద్యారంగాలను నియంత్రిస్తున్న యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్సీటీఈల స్థానంలో కొత్తగా ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతోంది. దీని వల్ల ఉన్నత విద్యారంగంపై కేంద్రం ఆధిపత్యం పెరిగి రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపో తుందన్న ఆందోళన వ్యక్తమవు తోంది. ఇప్పుడున్న సెబీ, డిపాజిటర్స్, సెక్యూరిటీ కాంట్రాక్ట్ చట్టాల్లోని నిబంధ నలన్నింటినీ విలీనం చేసి ఏకీకృత కోడ్ను తీసుకురావడానికి కేంద్రం 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లును ప్రవేశపెడుతోంది. ఈ బిల్లు కారణంగా అధికారాలన్నీ సెబీ చేతుల్లో కేంద్రీకృతమవుతాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల నోటిఫై చేసిన లేబర్ కోడ్లను దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో విపక్షాలు వాటిపైనా చర్చకు పట్టుబట్టే వీలుంది. మరోవైపు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలోనూ విపక్షాలు ఈ అంశాన్ని ప్రస్తావించాయి. దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, దిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ అంశాలపై చర్చించేందుకు సుముఖంగా లేదనే విషయం అఖిలపక్ష సమావేశంలో అర్థమైందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది.

**ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు!**

“ఎస్ఐఆర్ అంశాన్ని విపక్షాల్లో ప్రతిఒక్కరూ ప్రస్తావిస్తున్నారు. విపక్షాలు ప్రస్తావించిన అనేక అంశాలపై చర్చిస్తున్నప్పుడు ఎస్ఐఆర్పై ఎందుకు చర్చించరు. మీకు ఈ విషయం తెలుసా? కొద్దిరోజులుగా ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు. పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇది చాలా తీవ్రమైన అంశం. దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగడానికి వీల్లేదు. గతంలో వీలైనన్ని ఎక్కువ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనే ఉద్దేశం ఎన్నికల సంఘానికి ఉండేది. ఇప్పుడేమో వీలైనన్ని ఓట్లు తొలగించాలని చూస్తోంది. ఈ వ్యవహారంపై చర్చించాలి” అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ డిమాండ్ చేశారు. మరోవైపు శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కోరారు. ఈ విషయంలో విపక్షాలతో సంప్రదింపులు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.”విపక్షాలు అనేక అంశాలను ప్రస్తావించాయి. అందులో ఎస్ఐఆర్ ఒకటి. ఎస్ఐఆర్ అంశంపై పార్లమెంటును సాగనివ్వబోమని ఏ పార్టీ కూడా చెప్పలేదు. ఎవరైనా బయట చెప్పి ఉంటే దానిని సామూహిక ప్రకటనగా భావించడానికి వీల్లేదు. శీతాకాల సమావేశాలు సజావుగా సాగుతాయని నేను విశ్వసిస్తున్నాను. ఈ మేరకు ప్రభుత్వం కోరింది. విపక్షాలు కూడా అనేక మంచి సలహాలు ఇచ్చాయి. అంతా కలిసి శీతాకాల సమావేశాలను సజావుగా నడపాలనే అభిప్రాయంతో ఉన్నాం.” అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

# సీఎం మార్పు లేనట్టే.. కలిసిపోయిన నేతలు

బెంగళూరు : కర్ణాటక రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న అస్థిరతకు ఎట్టకేలకు విరామం లభించింది. సీఎం మార్పు ఊహాగానాలు, అంతర్గత విభేదాల ప్రచారంతో వేడెక్కిన వాతావరణాన్ని చల్లార్చుతూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య జరిగిన బ్రేక్ఫాస్ట్ భేటీ రాజకీయ వర్గాల్లో కీలక చర్చకు దారి తీసింది. బెంగళూరులో చోటు చేసుకున్న ఈ భేటీ అనంతరం ఇద్దరు నేతలు మీడియా ముందుకు రావడం, తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది.

గత కొంతకాలంగా కర్ణాటకలో సీఎం మార్పు జరగబోతోందన్న వార్తలు విస్తృతంగా ప్రచారం సాగాయి. ముఖ్యంగా పార్టీలో అంతర్గత అసంతృప్తి, అధిష్టానం నిర్ణయం, నాయకత్వ మార్పు వంటి అంశాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ ఉదయం జరిగిన బ్రేక్ఫాస్ట్ భేటీ ఎన్నో సందేహాలకు తెరపడినట్లైంది. మా ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు. ప్రస్తుతం కూడా, భవిష్యత్తులో కూడా ఒకే టీమ్గా పనిచేస్తాం అని సిద్ధరామయ్య స్పష్టమైన ప్రకటన చేయడం విశేషంగా నిలిచింది. డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటక ప్రజలు తమపై విశ్వాసం ఉంచి ప్రభుత్వం ఏర్పరచారని గుర్తు చేశారు. డిసెంబర్ 8 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు ముందు చర్చించాల్సిన అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగిందని తెలిపారు. నాయకత్వ మార్పుపై తుది నిర్ణయం అధిష్టానానిదేనని, అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయాన్నైనా తాను గౌరవిస్తానని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, సిద్ధరామయ్యతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని పునరుద్ఘాటించారు. అంతేకాకుండా, కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి మా ఇంటికి విందుకు వస్తారు అని డీకే వ్యాఖ్యానించడం రాజకీయంగా మరో బలమైన సంకేతంగా మారింది. ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. 2028లో మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రావడమే తమ ధ్యేయమని చెప్పారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ.. తాను, డీకే శివకుమార్ ఇద్దరం పూర్తి ఐక్యతతో ఉన్నామన్నారు. తమ మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవని, అధిష్టానం తీసుకునే నిర్ణయాన్ని ఇద్దరం కలిసే సమర్థిస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలైన భారతీయ జనతా పార్టీ, జనతాదళ్ (సెక్యులర్)లను రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలో తమకు స్పష్టమైన వ్యూహం ఉందని కూడా పేర్కొన్నారు. ఇద్దరు నేతలు కలిసి మీడియా ముందుకు రావడం ద్వారా, కర్ణాటకలో అంతర్గత విభేదాలపై జరుగుతున్న ప్రచారానికి బలమైన బ్రేక్ పడినట్టుగా కనిపిస్తోంది. ప్రత్యేకంగా 2028లో రాష్ట్రంలో తిరిగి అధికారాన్ని కైవసం



చేసుకోవడమే కాకుండా, 2029లో కేంద్రంలో కూడా భారత జాతీయ కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యాన్ని వారు స్పష్టంగా ప్రకటించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో వచ్చిన అనేక ఊహాగానాలు, వ్యూహాత్మక కథనాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత మరింత పెరిగింది. ఇక రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్షాల వ్యూహాలు, కీలక బిల్లులు, అభివృద్ధి అజెండాపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నారు.

# 2080కల్లా భారత్‌లో జనాభా పెరుగుదల ఆగిపోద్ది

● 190 కోట్లకు మించి జనాభా పెరగకపోవచ్చు ● గత రెండు దశాబ్దాలుగా సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం ● ప్రస్తుతం సగటు సంతానోత్పత్తి రేటు 1.9 : ఐఏఎస్‌పీ సర్వే



న్యూఢిల్లీ : భారత్లో జనాభా పెరుగుదల క్రమంపై కీలక అప్డేట్ వచ్చింది. 2080 సంవత్సరం నాటికి 180 కోట్ల నుంచి 190 కోట్ల రేంజులో దేశ జనాభా స్థిరీకరణ జరగొచ్చు. ఈవిషయాన్ని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా భారత్లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' (టీఎఫ్ఆర్) క్రమంగా తగ్గుతోందని, ఈ అంశం ప్రభావంతోనే 2080 నాటికి జనాభా స్థిరీకరణ జరుగుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గానే ఉందని, ఇది 'రీప్లేస్మెంట్ లెవల్' 2.1 కంటే తక్కువని ఆయన చెప్పారు. జనాభా పెరుగుదలలో వేగం తగ్గిన తీరుకు ఈ గణాంకాలు నిదర్శనాల లాంటివన్నారు. కానీ అక్షరాస్యుల్లో సంతానోత్పత్తి రేటు 1.5 నుంచి 1.8 రేంజుకు పరిమితం కావడం సానుకూల అంశం. ప్రస్తుతం మన దేశంలో 'రీప్లేస్మెంట్ లెవల్ ఫెర్టిలిటీ' 2.1గా ఉంది. అంటే ఒక మహిళ సగటున ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలకు జన్మనిస్తోంది. ఒకవేళ సగటు సంతానోత్పత్తి రేటు దీన్ని మించి పెరిగిపోతే జనాభా పెరుగుతున్నట్లుగా భావించాలి. కానీ కేరళలో 1987- 1989 సంవత్సరాల వ్యవధిలోనే 'రీప్లేస్మెంట్ లెవల్' బాగా తగ్గిపోయి 1.5కు చేరింది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు బాగా తగ్గిపోయిన తీరుకు ఇది నిదర్శనం. బంగాల్లోనూ సంతానోత్పత్తి రేటు చాలా వేగంగా తగ్గుతోంది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2013లో 1.7గా ఉండగా, 2023 నాటికి అది 1.3కు డౌన్ అయింది. అంటే సంతానోత్పత్తి రేటు 18 శాతం తగ్గిపోయింది. ప్రస్తుతం దేశంలోనే అత్యల్ప సంతానోత్పత్తి రేటు బంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఉంది. వీటి తర్వాతి స్థానంలో దిల్లీ ఉంది” 2000 సంవత్సరంలో భారత్లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' 3.5గా ఉండేదని, ఇప్పుడది కేవలం 1.9 లెవల్కు పరిమితమైందని అనిల్ చంద్రన్ పేర్కొన్నారు. టీఎఫ్ఆర్ రేటు భారీగా తగ్గిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు.

**జనాభా పెరుగుదలలో వేగం తగ్గడానికి కారణాలివీ!**

“భారతదేశ జనాభా భవిష్య త్తులో గరిష్ఠంగా 200 కోట్లలోపే ఉంటుందని అంచనాలు చెబుతున్నాయి. ఈ లెక్కన 2080 సంవత్సరం నాటికి 190 కోట్ల రేంజులో మనదేశ జనాభా పెరుగుదల ఆగిపోవచ్చు. దేశ ప్రజల అక్షరాస్యతా స్థాయిలు పెరుగుతున్నాయి. ప్రత్యేకించి మహిళల అక్షరాస్యతా శాతం బాగా పెరిగింది. స్త్రీ, పురుషులు సరిసమానంగా ఆర్థిక అభివృద్ధి, కెరీర్ పురోగతి కోసం పోటీపడుతున్నారు. సంతానం విషయంలో భార్యల అభిప్రాయాలను సానుకూల కోణంలో స్వీకరించే వైఖరి భర్తల్లో ఏర్పడుతోంది. తగ్గుతుంటే, మరోవైపు ప్రజల ఆయుర్దాయం క్రమంగా పెరుగుతోంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో జరుగుతున్న పురోగతుల వల్ల ప్రజల జీవితకాలం పెరుగుతోంది. సగటున 60 ఏళ్లకుపైగా జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. దీనివల్ల వయో వృద్ధుల సంరక్షణ విషయంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ యువత వలస బాట పడుతుంటే, ఇళ్లలో ఉండే వయో వృద్ధులను పట్టించుకునే వారు కరువవుతున్నారు. ఈ తరుణంలో వయో వృద్ధుల బాగోగులను చూసుకునే సంరక్షణ కేంద్రాలు పెద్దసంఖ్యలో ఏర్పాటవుతున్నాయి” ఈ క్రమంలోనే వారు కుటుంబ నియంత్రణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. గర్భ నిరోధక సాధనాల వినియోగాన్నీ పెంచారు. ఏ వయసులోగా సంతానాన్ని పొందాలి? ఎంతమంది సంతానాన్ని పొందాలి? అనే దానిపై దంపతులు స్పష్టమైన క్లారిటీకి వస్తున్నారు. ఈ కీలక పరిణామాల ప్రభావంతోనే జనాభా పెరుగుదలలో వేగం తగ్గింది. ఫలితంగా చిన్న కుటుంబాల సంఖ్య పెరుగుతోంది” అని ఐఏఎస్పీ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ తెలిపారు.

**సంతానోత్పత్తి రేటు : నిరక్షరాస్యులు అక్షరాస్యులు :** “దేశ అభివృద్ధి రేటుకు పూర్తి వ్యతిరేక దిశలో సంతానోత్పత్తి రేటు ఉంటుంది. నేటికీ భారత్లోని నిరక్షరాస్యుల సంతానోత్పత్తి రేటు 3కుపైనే ఉంది. కానీ అక్షరాస్యుల్లో సంతానోత్పత్తి రేటు 1.5 నుంచి 1.8 రేంజుకు పరిమితం కావడం సానుకూల అంశం. ప్రస్తుతం మన దేశంలో 'రీప్లేస్మెంట్ లెవల్ ఫెర్టిలిటీ' 2.1గా ఉంది. అంటే ఒక మహిళ సగటున ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలకు జన్మనిస్తోంది. ఒకవేళ సగటు సంతానోత్పత్తి రేటు దీన్ని మించి పెరిగిపోతే జనాభా పెరుగుతున్నట్లుగా భావించాలి. కానీ కేరళలో 1987- 1989 సంవత్సరాల వ్యవధిలోనే 'రీప్లేస్మెంట్ లెవల్' బాగా తగ్గిపోయి 1.5కు చేరింది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు బాగా తగ్గిపోయిన తీరుకు ఇది నిదర్శనం. బంగాల్లోనూ సంతానోత్పత్తి రేటు చాలా వేగంగా తగ్గుతోంది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2013లో 1.7గా ఉండగా, 2023 నాటికి అది 1.3కు డౌన్ అయింది. అంటే సంతానోత్పత్తి రేటు 18 శాతం తగ్గిపోయింది. ప్రస్తుతం దేశంలోనే అత్యల్ప సంతానోత్పత్తి రేటు బంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఉంది. వీటి తర్వాతి స్థానంలో దిల్లీ ఉంది” అని అనిల్ చంద్రన్ వివరించారు.

**జననాల రేటు తగ్గుతోంది-ఆయుర్దాయం పెరుగుతోంది!**

“దేశంలో ఓ వైపు జననాల రేటు తగ్గుతుంటే, మరోవైపు ప్రజల ఆయుర్దాయం క్రమంగా పెరుగుతోంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో జరుగుతున్న పురోగతుల వల్ల ప్రజల జీవితకాలం పెరుగుతోంది. సగటున 60 ఏళ్లకుపైగా జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. దీనివల్ల వయో వృద్ధుల సంరక్షణ విషయంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ యువత వలస బాట పడుతుంటే, ఇళ్లలో ఈవిషయాన్ని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా భారత్లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' (టీఎఫ్ఆర్) క్రమంగా తగ్గుతోందని, ఈ అంశం ప్రభావంతోనే 2080 నాటికి జనాభా స్థిరీకరణ జరుగుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గానే ఉందని, ఇది 'రీప్లేస్మెంట్ లెవల్' 2.1 కంటే తక్కువని ఆయన చెప్పారు. జనాభా పెరుగుదలలో వేగం తగ్గిన తీరుకు ఈ గణాంకాలు నిదర్శనాల లాంటివన్నారు. కానీ అక్షరాస్యుల్లో సంతానోత్పత్తి రేటు 1.5 నుంచి 1.8 రేంజుకు పరిమితం కావడం సానుకూల అంశం. ఉండే వయో వృద్ధులను పట్టించుకునే వారు కరువవుతున్నారు. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్పీఏ), పాపులేషన్ కౌన్సిల్, పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థల సహకారంతో జనాభాతో ముడిపడిన అంశాలపై ఐఏఎస్పీ అధ్యయనం చేస్తుంటుంది.

ఈ తరుణంలో వయో వృద్ధుల బాగోగులను చూసుకునే సంరక్షణ కేంద్రాలు పెద్దసంఖ్యలో ఏర్పాటవుతున్నాయి” అని ఐఏఎస్పీ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ పేర్కొన్నారు.

**1971లో ఐఏఎస్పీ ఏర్పాటు!**

'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) అనే సంస్థ 1971 సంవత్సరంలో ఏర్పాటైంది. ఇందులో దాదాపు 1,100 మంది జనాభా శాస్త్రవేత్తలు, డెమోగ్రఫర్లు భాగంగా ఉన్నారు. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్పీఏ), పాపులేషన్ కౌన్సిల్, పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థల సహకారంతో అధ్యయనం చేస్తుంటుంది.

# సర్ గడువు పెంపు

● వారం పాటు పొడిగిస్తూ ఈసీ ప్రకటన ● తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ ● డిసెంబర్ 11 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించిన ఈసీ




న్యూఢిల్లీ: తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వారం పాటు కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేసింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ డిసెంబర్ 4తో పూర్తికావాల్సి ఉండగా డిసెంబర్ 11 వరకు ఈసీ పొడిగించింది. అందుకు అనుగుణంగా ముసాయిదా ఓటరు జాబితా, తుది ఓటరు జాబితా విడుదల తేదీలను సవరించింది. ముసాయిదా ఓటరు జాబితాను వచ్చే నెల 16న తుది ఓటరు జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేస్తామని ఈసీ పేర్కొంది. తొలుత విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 9న ముసాయిదా ఓటరు జాబితా, 2026 ఫిబ్రవరి 7న తుది ఓటరు బాబితా విడుదల కావాల్సి ఉంది. ఛత్తీస్‌గఢ్, గుజరాత్, గోవా, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, బంగాల్‌లో రెండో విడత ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రమోద్ తివారీ వ్యాఖ్యలుఎస్ఐఆర్ గడువును పొడిగించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు ప్రమోద్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ను వారం పొడగించడమంటే కసరత్తును తక్కువ సమయంలో పూర్తి చేయలేమని ఈసీ గ్రహించిందని పేర్కొన్నారు. ఈ మేరకు విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈసీ అహాన్ని విడిచిపెట్టి చివరిసారిగా జరిగిన కసరత్తు ఆధారంగా (2003 షెడ్యూల్ ప్రకారం) ఎస్ఐఆర్ను నిర్వహించాలని పేర్కొన్నారు. మరో వైపు ప్రధాని మోదీపై ఆరోపణలు చేశారు. ఇదిలా ఉండగా ఎస్ఐఆర్ సమయంలో దాదాపు 40 మంది బూత్స్థాయి అధికారులు మరణించారని, తీవ్ర ఒత్తిడికి గురయ్యారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. కొంత మంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపాయి. అందులో పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపాయి. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొన్నాయి. దీనిపై పార్లమెంట్లో చర్చించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశాయి. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగడానికి వీల్లేదని వ్యాఖ్యానించాయి. గతంలో వీలైనన్ని ఎక్కువ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనే ఉద్దేశం ఎన్నికల సంఘానికి ఉండేదని, ఇప్పుడేమో వీలైనన్ని ఓట్లు తొలగించాలని చూస్తోందని ఆరోపించాయి. మరోవైపు ప్రతిపక్షాల ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ఎస్ఐఆర్ సజావుగా జరుగుతోందని పేర్కొంది. ఎస్ఐఆర్ జరురుగుతున్న రాష్ట్రాలు!అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బంగాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిలో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బంగాల్లో 2026 లో ఎన్నికలు జరుగనున్నాయి. చాలా వరకు రాష్ట్రాల్లో 2002 నుంచి 2004 మధ్య చివరిగా ఎస్ఐఆర్ జరిగింది. ఎస్ఐఆర్ ప్రాథమిక లక్ష్యం విదేశీ అక్రమ వలసదారులను గుర్తించి వారిని అరికట్టడం. కాగా, ఇప్పటికే బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన వారితో సహా వివిధ రాష్ట్రాల్లో అక్రమ వలసదారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ చర్య ప్రాముఖ్యతను సంతరించుకుంది.

### గాజాలో 70,000 మంది మృతి

# ఇంకా ఆగని మారణహోమం!

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం- 70 వేలు దాటిన మరణాలు



గాజా : ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధం మొదలైనప్పటి నుంచి మరణించినవారి సంఖ్య 70,000 దాటిందని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ తాజాగా జరిపిన దాడుల్లో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి అక్టోబర్ 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. కానీ మరణాల సంఖ్య క్రమంగా పెరుగుతుండడం గమనార్హం. ఒప్పందం ఉల్లంఘిస్తున్నారనే ఆరోపిస్తూ గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. మరోవైపు గతంలో చేసిన దాడుల వల్ల శిథిలాల కింద చిక్కుకుపోయిన మృతదేహాలు బయటకు తీస్తుండడంతో మరణించినవారి సంఖ్య మరింత పెరుగుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 70,100 మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత నుంచి లెక్కవేస్తే మొత్తం 352 మంది మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది.

**యుద్ధం అలా మొదలైంది!**

2023 అక్టోబర్ 7న హమాస్ నేతృత్వంలోని ఉగ్రవాదులు దాదాపు 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను చంపేశారు. తరువాత 251 మందిని అపహరించారు. కాల్పుల విరమణ సహా ఇతర ఒప్పందాల ద్వారా కొంత మంది బందీలను విడుదల చేశారు. దీనితో హమాస్ దిగివచ్చి, శాంతి ఒప్పందానికి అంగీకారం తెలిపింది. అక్టోబర్ 9న అమెరికా అధ్యక్షుడు ట్రంప్తోపాటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయంపై ట్రంప్నకు అభినందనలు తెలిపారు. బందీల విడుదల, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయంపై ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు నెతన్యాహుకు కానీ ఇంకా వారి దగ్గర అధికారికంగా 50 మంది ఉండిపోయారు. వీరిని ఇజ్రాయెల్ విడిపించుకోవడం కోసం భీకరదాడులు చేయడం ప్రారంభించింది.

**హమాస్ను అంతం చేయడమే లక్ష్యం!**

హమాస్ను అంతం చేసేందుకు గాజాను పూర్తి స్వాధీనం చేసుకుంటామని గతంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు చెప్పారు. గాజా సిటీని స్వాధీనం చేసుకున్నాక దాని అధికార పగ్గాలు స్నేహపూర్వక అరబ్ దళాలకు అప్పగించనున్నట్లు చెప్పారు. వాస్తవానికి ఇజ్రాయెల్ ఇప్పటికే గాజా సిటీలోని మూడొంతుల భూభాగాన్ని ఆధీనంలోకి తీసుకుంది.

**ట్రంప్ చొరవతో :** ఇజ్రాయెల్-హమాస్ మధ్య గాజా స్ట్రిప్లో సుదీర్ఘకాలంగా యుద్ధం జరిగింది. దీనిని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 21 సూత్రాలతో ఒక శాంతి సూత్రాన్ని రూపొందించారు. దీనిని భారత్, చైనా, రష్యాల సహా పలు ముస్లిం దేశాలు సమర్థించాయి. శాంతి ఒప్పందంలో భాగంగా హమాస్, తన చెరలోని బందీలు విడుదల చేయాలని, ఇజ్రాయెల్లో ఉన్న 2వేలకు పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ సూచించారు. అంతేకాదు నెతన్యాహూను ఈ శాంతి ఒప్పందానికి అంగీకరించేలా చేశారు. మరోవైపు, హమాస్కు కూడా డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఒక వేళ ఈ ఒప్పందాన్ని అంగీకరించకపోతే, హమాస్కు నరకం చూపిస్తానని దిమ్మదిరిగేలా బెదిరించారు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత నుంచి లెక్కవేస్తే మొత్తం 352 మంది మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. దీనితో హమాస్ దిగివచ్చి, శాంతి ఒప్పందానికి అంగీకారం తెలిపింది. అక్టోబర్ 9న అమెరికా అధ్యక్షుడు ట్రంప్తోపాటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతోఒప్పందం ఉల్లంఘిస్తున్నారనే ఆరోపిస్తూ గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. మరోవైపు గతంలో చేసిన దాడుల వల్ల శిథిలాల కింద చిక్కుకుపోయిన మృతదేహాలు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయంపై ట్రంప్నకు అభినందనలు తెలిపారు. బందీల విడుదల, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయంపై ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు నెతన్యాహుకు చెప్పారు.



"పురోగతి అరుదుగా మర్యాదగా వస్తుంది అది గోడలను పడగొడుతుంది."

- జాలెన్ ఆర్నెస్ట్



"ఆశ చివరి నిప్పు, కానీ అది అతిపెద్ద మంటలను వెలిగిస్తుంది."

- సెలా రోవాన్



"జ్ఞానం సమాధానాల నుండి కాదు, మంచి ప్రశ్నల నుండి పెరుగుతుంది."

- కోరిన్ వేల్

# దిత్వా తుఫాను తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి సమీక్ష



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : దిత్వా తుపాను తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత సచివాలయంలో ఆర్టీజీఎస్ నుండి సమీక్షించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ ఈరోజు, రేపు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ నష్టం లేకుండా చూడటం మన అందరి బాధ్యత అని హోంమంత్రి స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్కు వచ్చే ప్రతి కాల్కు వెంటనే స్పందించాలని ఆమె సూచించారు. ప్రమాద ప్రదేశాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రాంతాల్లో అధికారులని నియమించాలని ఆదేశించారు. రోడ్లపై పడిన చెట్టు కొమ్మలు, హోర్డింగ్స్ వంటి అడ్డంకులను వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం చోటుచేసుకుంటే వెంటనే పునరుద్ధరణ చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్టు హోంమంత్రికి నివేదించారు. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్టు అధికారులు వివరించారు.



# లిక్కర్ స్కామ్లో తవ్వేకొద్దీ అక్రమాలు

### వెలుగులోకి! ఓఎస్డీ కృష్ణమోహన్రెడ్డి అక్రమాలు

అమరివతి : గత ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ స్కామ్లో తవ్వేకొద్దీ అక్రమాలు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా మాజీ సీఎం జగన్కు ఓఎస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డి బాగోతం వెలుగులోకి వచ్చింది. జగన్కు సన్నిహితంగా మెలిగిన ఆయన మద్యం ముడుపులతో తెలంగాణలో భారీగా స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ గుర్తించింది.

**ఐటీ నిబంధనలకు విరుద్ధంగా నగదు చెల్లించి ఆస్తుల కొనుగోలు**

కృష్ణమోహన్రెడ్డి తన కోడలు స్నిగ్ధారెడ్డి పేరుతో బాన్సువాడలో రూ.51 లక్షల నగదు చెల్లించి కొనుగోలు చేసిన మూడు ప్లాట్ల వివరాలను అధికారులు పసిగట్టారు. నిన్న బాన్సువాడకు వెళ్లి అక్కడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్నిగ్ధారెడ్డి పేరుతో రిజిస్టర్ చేసిన ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకున్నారు. ఐటీ నిబంధనలకు విరుద్ధంగా నగదు చెల్లించి ఆస్తులు కొనుగోలు చేసినట్టు గుర్తించారు. ఆ ఆస్తులకు చెల్లించిన సొమ్ము మద్యం ముడుపులేనని సిట్ పక్కా ఆధారాలు సేకరించింది.

**ఆస్తుల జప్తునకు రంగం సిద్ధం చేసిన అధికారులు**

తెలంగాణలోని మహేశ్వరం, రామచంద్రపురంలో మరిన్ని ఆస్తులు వెలుగులోకి వచ్చాయి. వాటి వివరాలు తెలుసుకున్న సిట్ అధికారులు డాక్యుమెంట్లు సేకరించి జప్తునకు రంగం సిద్ధం చేశారు. రేపు విజయవాడలోని ఏసీబీ కోర్టులో ఈ ఆస్తులకు సంబంధించి జప్తు పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. కృష్ణమోహన్రెడ్డి బాగోతంపై ఆదాయ పన్ను శాఖకు సిట్ అధికారులు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారంతో బంధుత్వం**

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో కృష్ణమోహన్రెడ్డి స్థిరాస్తులు కొనుగోలు చేయడానికి కారణం ఏంటని సిట్ కూపీ లాగింది. అటు జగన్కు, భవిష్యత్తులో ఇటు దర్యాప్తు సంస్థలకు తెలిసే అవకాశం లేకుండా హైదరాబాద్ కాకుండా గ్రామీణ ప్రాంతాలను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. తన కుమారుడు రోహిత్ రెడ్డికి తెలంగాణలో అన్నివిధాలా బలగం ఉండాలని బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి మనుమరాలు స్నిగ్ధారెడ్డితో వివాహం జరిపించారు. 2019లో ఏపీలో అధికారంలోకి వచ్చిన వైసీపీకి పొరుగు రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందించింది.

**వెలుగులోకి ఏ1 రాజ్ కసిరెడ్డికి సంబంధించిన స్థిరాస్తులు**

ఇప్పటికే ఏ1 రాజ్ కసిరెడ్డికి సంబంధించి భారీగా స్థిరాస్తులు తెలంగాణలో ఉన్నట్టు వెలుగులోకి వచ్చాయి. వాటిని జప్తు చేసిన అధికారులు ఇతర నిందితులకు సంబంధించిన ఆస్తులున్నాయా? అనే కోణంలో కూపీ లాగుతున్నారు.



**13కు చేరిన అరెస్ట్ అయిన వారి సంఖ్య**

లిక్కర్ ముఠా పలు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో సైతం మద్యం ముడుపుల సొమ్ముతో వందల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడం, ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డబ్బు పంపిణీ చేయడం, కిలోల కొద్దీ బంగారం కొనుగోలు చేయడం, సూట్ కేసు కంపెనీల ద్వారా మనీలాండరింగ్కు పాల్పడటం వంటి అంశాలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి.

సుమారు యాభై మందికి పైగా నిందితులను సిట్ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఇటీవలే ముంబైకి చెందిన హవాలా వ్యాపారిని అరెస్టు చేశారు. దీంతో అరెస్టయిన వారి సంఖ్య 13కు చేరింది.

# దిత్వా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**విద్యుత్శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



అమరావతి:"దిత్వా" తుపాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదివారం నాడు సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంత అధికారులను అప్రమ త్తం చేశారు. ముఖ్యంగా దక్షిణ కోస్తా, రాయలసీమ విద్యుత్ శాఖ అధికారు లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. గత అనుభవాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అంతేగాకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు.

# 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు

### ఒడిశా గవర్నర్ కె. హరిబాబుకు ఆహ్వానం

● డా.గజల్ శ్రీనివాస్ ,అధ్యక్షులు,ఆంధ్ర సారస్వత పరిషత్తు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్ , ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3 నుండి 5వ తేదీవరకు గుంటూరులోని అమరావతి సత్య సాయి స్పిరచువల్ సిటీ ప్రాంగణం ( హైవే) లో నందమూరి తారకరామారావు వేదిక పై నిర్వహించే 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో జనవరి 3వ తారీఖున సాయంత్రం నిర్వహించే " పూర్ణ కుంభ పురస్కార సభకు కు". ముఖ్య అతిథి గా విచ్చేయమని ఒడిశా గవర్నర్ కె. హరిబాబును రాజ్ భవన్ , భువనేశ్వర్ లో కలసి ఆహ్వానం అందించినట్టుగా డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఎంతో సానుకూలం గా స్పందించారని, "తెలుగు మాట ప్రతి నోట" అన్న మహా సంకల్పంతో ప్రజలందరూ పయనం చేయాల్సిన అవసరం ఉన్నదని గవర్నర్ హరిబాబు అభిప్రాయం పడ్డారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

# ఘాట్ రోడ్డులో రెండు ఆర్టీసీ బస్సుల డి



తిరుమల : నెల్లూరు జిల్లా రాపూరు – చిట్వేల్ ఘాట్ రోడ్డులో 13వ కిలోమీటరు లోయ వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాద సమయంలో రెండు బస్సు ల్లో 65 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశా త్తూ ఎవరికీ గాయాలు కాకపోవడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు, రవాణాశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘాట్ రోడ్లో వేగం నియంత్రణపై సూచనలు చేశారు.

# తుని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకున్న వైద్య నిర్లక్ష్యం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ యువకుడికి శస్త్రచికిత్స చేసిన సమయంలో సర్జికల్ బ్లేడును లోపలే ఉంచి కుట్టేసినట్లు వెలుగులోకి రావడంతో, ఆరోగ్య శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది.

### శస్త్రచికిత్సలో సర్జికల్ బ్లేడ్ వదిలిన ఘటన వైద్యుడు, నర్సు సస్పెండ్

**ఘటన ఎలా జరిగింది? :** తునికి చెందిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరాడు.

● వైద్యులు అతని కాలి భాగంలో స్టీల్ రాడ్ అమర్చే శస్త్రచికిత్స చేశారు.

● తరువాత నొప్పి ఎక్కువగా ఉండడంతో, ఆర్థోపెడిక్ వైద్యుడు డా. సత్యసాగర్ నవంబర్ 27న ఆ స్టీల్ రాడ్ను ఉన్న స్క్రూను తొలగించారు.

● అయితే శస్త్రచికిత్స సమయంలో ఉపయోగించిన సర్జికల్ బ్లేడ్ను లోపలే ఉంచి, కుట్టేశారు. ● సర్జరీ తర్వాత యువకుడికి తిరిగి తీవ్రమైన నొప్పి రావడంతో ఎక్స్–రే చేయగా బ్లేడ్ స్పష్టంగా కనిపించింది. ● దీంతో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్య శాఖ యంత్రాంగం అప్రమత్తమైంది.

**మంత్రి ఆగ్రహం – వెంటనే విచారణ ఆదేశాలు**

ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆయన వెంటనే:** డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డా. చక్రధరబాబుకు లోతైన విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ● సంఘటనపై పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని స్పష్టంగా ఆదేశించారు.

**విచారణలో ఏం తేలింది?**

డీ.ఎస్.హెచ్ చక్రధరబాబు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు. సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదిక సంతృప్తికరంగా లేదని గుర్తించారు. తరువాత జిల్లా వైద్య ఆరోగ్య అధికారులచే మరో స్థాయి విచారణ జరిపించారు.

**ఇరువురు అధికారుల నివేదికల్లో కూడా:** శస్త్రచికిత్స సమయంలో వైద్యుడు సత్యసాగర్ స్పష్టమైన నిర్లక్ష్యం చేశాడు. ● బాధ్యత కలిగిన స్టాఫ్ నర్సు పద్మావతి కూడా కీలక విధుల్లో అలక్ష్యం ప్రదర్శించింది. అని తేలింది.

**సస్పెన్షన్ఆదేశాలు జారీ**

**విచారణ నివేదికలను పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ఆర్థోపెడిక్** వైద్యుడు డా. సత్యసాగర్,

● స్టాఫ్ నర్సు పద్మావతి పై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయాలని డీ.ఎస్.హెచ్ చక్రధరబాబుకు ఆదేశించారు. ఆదేశాల మేరకు ఇద్దరిని వెంటనే సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**"వైద్య నిర్లక్ష్యాన్ని అసలు సహించం" – మంత్రి హెచ్చరిక**

**మంత్రి సత్యకుమార్ యాదవ్స్పష్టం చేశారు:** పేద ప్రజలు నమ్ముకుని వచ్చే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోవడం అసహ్యం.

● విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యం చేసే ఎవరినైనా క్షమించబోము.

● భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం.

# చెప్పని హామీలు కూడా అమలు చేశాం

● రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు ఎలా వస్తాయి? ● విశాఖకు 40 కి.మీ దూరం కూడా లేని భోగాపురంలో ఎయిర్ పోర్ట్ ఎందుకని నాడు జగన్ మాట్లాడిన మాటల్ని బొత్స మర్చిపోయారా? ● భూములివ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టడం తప్ప భోగాపురం ఎయిర్పోర్ట్కి జగన్ చేసిందేమీ లేదు ● వైసీపీ నేతల అబద్దాలని ప్రజలు ఛీత్కరించుకుంటున్నా వారి తీరు మారడం లేదు

: మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి



ఏపీ స్టేట్ బ్యూరో : ప్రజలకిచ్చిన హామీలతో పాటు చెప్పని హామీలు కూడా 17 నెలల్లోనే అమలు చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడు తూ....రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు కట్టబెడుతు న్నారని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ మాట్లాడడం హాస్యాస్పదం. జగన్ లా మేం భూ దోపిడీకి పాల్పడడం లేదు, పరిశ్రమలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వడం తప్పా? రాయితీలు ఇస్తేనే కదా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి లభించేది. భోగాపురం ఎయిర్పోర్ట్ వైసిపి ఘనత అని బొత్స అనడం హాస్యాస్పదం, విశాఖకు 40 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్ పోర్ట్ ఎందుకని నాడు జగన్ భోగాపురం ఎయిర్ పోర్ట్ ని వ్యతిరేకించింది బొత్స మర్చిపోయారా? భూములు ఇవ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టడం తప్ప భోగాపురం ఎయిర్పోర్ట్ కి జగన్ చేసిందేమీ లేదు. రైతు భరోసా ఏడాదికి రూ.12,500 ఇస్తానని చెప్పి కేవలం రూ.7500 ఇచ్చి రైతులను వంచించింది జగన్ కాదా? ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నాం. గత 5 ఐదేళ్ళ వైసీపీ పాలనలో అన్నదాతల బాధలు వర్ణనాతీతం, నేడు కూటమి పాలనలో రైతుకు విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలో అండగా ఉంటున్నాం. జగన్ లా ఇచ్చిన హామీలు ఎగ్గొట్టి మేం ప్రజలను మోసం చేయలేదు, రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. వైసీపీ నేతల అబద్ధాలు, అసత్యాల్ని ప్రజలు చీత్కరించుకుంటున్నా వారి తీరు మాత్రం మారలేదని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు.

# ప్రపంచంలోనే విశ్వవిఖ్యాతమైన ఏకశిలా శివలింగం

● బిహార్ వైపు ప్రయాణం ● ఆళ్లగడ్డలో దర్శనం ఇచ్చిన ఆధ్యాత్మిక అద్భుతం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశవ్యాప్తంగా శివభక్తుల్లో అద్భుతమైన ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఏకశిలా శివలింగం ఇప్పుడు బిహార్లో ప్రతిష్ఠించబడేందుకు ప్రయాణిస్తోంది. ఈ మహద్భారమైన శివలింగం ఆంధ్రప్రదేశ్ ఆళ్లగడ్డ హైవేపై దర్శనం ఇచ్చిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ మహత్తర దివ్యరూపాన్ని ప్రత్యక్షంగా చూసిన వారంతా తమ అదృష్టం చెప్పుకోలేనిదని భావిస్తున్నారు. ఒకే రాతి బండరాయితో 33 అడుగుల ఎత్తులో రూపుదిద్దుకున్న ఈ శివలింగం, శిల్పకళా సౌందర్యానికి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది.

**మహాబలిపురం నుంచి పుట్టిన అద్భుతం**

తమిళనాడులోని మహాబలిపురం ప్రపంచవ్యాప్తంగా శిల్పకళకు ప్రసిద్ధి చెందిన ప్రదేశం. ఇదే భూమిపై విరాట్ రామాయణ మందిరం కోసం ప్రతిష్ఠించబోయే ఈ శివలింగం రూపుదిద్దుకుంది. మహాబలిపురంలోని ఒకే ఒక్క భారీ గ్రానైట్ శిలను ఎన్నుకుని, అత్యంత నైపుణ్యంతో, అపారమైన శ్రమతో శిల్పులు దీన్ని చెక్కి సిద్ధం చేశారు. ఈ ఒకే శిల నుంచి పుట్టిన ఈ శివలింగం పరిపూర్ణంగా తీర్చిదిద్దడానికి దాదాపు పది సంవత్సరాల సమయం పట్టింది. శిల్పంలో ప్రతి అంగుళం దైవత్వాన్ని ప్రతిబింబించేలా శ్రద్ధ, శ్రమ సమర్పించిన కళాకారుల ప్రతిభకు ఇది చిరస్థాయిగా నిలిచిపోయే గుర్తింపు.

**బరువు, ఎత్తు, విలువ– ప్రతి అంశం మహత్వమే**

33 అడుగుల ఎత్తుతో, సుమారు 210 మెట్రిక్ టన్నుల బరువుతో ఈ శివలింగం ప్రపంచంలో ఏకశిలా రూపంలో అత్యంత భారీదిగా గుర్తింపు పొందుతోంది. శిల్పానికి సంబంధించిన ఖర్చు మాత్రమే దాదాపు మూడు కోట్ల రూపాయలుగా అంచనా వేయబడింది. ఈ పని ఎంతటి కష్టం, ఎంతటి శ్రమతో సాగిందో ఈ సంఖ్యలే చెబుతున్నాయి.

**దేశాన్ని ఆవలించే మహా ప్రయాణం**

శివలింగం బిహార్కు తరలింపు ప్రత్యేక ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని అవసరం చేసింది. 114 టైర్లతో కూడిన భారీ హైడ్రాలిక్ ట్రక్ను ఈ ప్రయాణానికి ప్రత్యేకంగా వినియోగిస్తున్నారు. బరువు, సమతుల్యత, రహదారి పరిస్థితులు, సాంకేతిక భద్రత – అన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఇంజనీర్లు ఈ ప్రయాణాన్ని పర్యవేక్షిస్తున్నారు. మహాబలిపురం నుంచి బిహార్ చేరుకునే వరకు సుమారు 20 నుండి 25 రోజుల సమయం పడుతుందని అంచనా.

ఈ దీర్ఘ ప్రయాణంలో భాగంగా ఆళ్లగడ్డ హైవేపై శివలింగం కనిపించిన సమయంలో స్థానికులు ఆశ్చర్యంతో ఫోటోలు, వీడియోలు తీసి సామాజిక మాధ్యమాలలో పంచుకోవడం జరిగింది. ఆ దృశ్యాలు ఆధ్యాత్మికతతో నిండిన అరుదైన క్షణాలుగా మారాయి.

**బిహార్లో నిర్మాణం జరుగుతున్న విరాట్ రామాయణ మందిరం**

విరాట్ రామాయణ మందిరం భారతదేశంలోనే కాక ప్రపంచంలో అత్యంత ఎత్తైన దేవాలయాల్లో ఒకటిగా నిర్మాణం జరుగుతోంది. మహావీర్ మందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చంపారన్ జిల్లా, చాకియా–కేసరియా ప్రాంతంలో ఈ మహత్తరమైన దేవాలయం రూపుదిద్దుకుంటోంది.

ఈ దేవాలయం కంబోడియాలోని 12వ శతాబ్దపు అంగ్కోర్ వాట్ ఆలయం కన్నా మరింత ఎత్తుగా, మరింత వైభవంగా ఉండేలా డిజైన్ చేశారు. అటువంటి ఆధ్యాత్మిక, శిల్పకళా వైభవంతో కూడిన దేవాలయంలో ప్రతిష్ఠించబడబోతోన్న ఈ ఏకశిలా శివలింగం, బిహార్ దేవాలయ చరిత్రలో, భారతీయ సంస్కృతిలో అపూర్వ స్థానాన్ని సంపాదించబోతోంది.





**ఆధ్యాత్మికతను ఆవిష్కరిస్తున్న అరుదైన ఘట్టం**

33 అడుగుల ఎత్తుతో, ఒకే శిలతో తీర్చిదిద్దబడిన ఈ శివలింగం కేవలం శిల్ప సృష్టి మాత్రమే కాదుబీ ఇది భక్తుల ఆరాధనకు నిలువెత్తు చిహ్నం. దీన్ని ప్రత్యక్షంగా చూసిన ప్రతి ఒక్కరూ దేవుని అనుగ్రహాన్ని పొందినట్లు భావిస్తున్నారు. భారతీయ శిల్పవైభవం, ఆధ్యాత్మికత, సంప్రదాయం. ఈ మూడు ఒకే రూపంలో మన కళ్లముందు నిలిచినట్లుగా ఈ శివలింగం భావోద్వేగాన్ని కలిగిస్తోంది. ఈ మహద్భారమైన రాతి శివలింగం బిహార్ చేరి ప్రతిష్ఠించబడిన తరువాత, అదొక ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా మారడం ఖాయం.

# 'రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు'




విశాఖ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారాయన. పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి విపత్తుల వలన రైతులు నష్టపోయారని, రైతుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆదుకోలేదన్నారు బొత్స. 'రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు..గత ప్రభుత్వ పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతుల సమస్యలు తీవ్రంగా ఉంటే కేంద్ర ప్రభుత్వంకు లేఖలు రాస్తారా. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎందుకు ఏర్పాటు చేయలేదు. క్వింటా రేటు రూ. 2300 నుంచి రూ. 1500 లకు పడిపోయింది. ప్రభుత్వ దృష్టి విశాఖ భూముల మీద ఉంది. ఎవరికి 99 పైసలకే భూములు కట్టబెట్టాలని చూస్తుంది. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఇచ్చినప్పుడు ఎందుకు పారదర్శకత పాటించలేదు. కోట్లాది రూపాయల భూములను 99 పైసలకే ఎలా ఇస్తున్నారు.. విశాఖలో భూములను వేలం పెట్టి ఇవ్వాలి. భూములు పేరు చెప్పి దోపిడి చేస్తున్నారు. ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైఎస్ జగన్ పథకాలకు ప్రభుత్వ పెద్దలు పేర్లు మార్చి పబ్బం. గడుపుకుంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ దోపిడీకి విశాఖ అడ్డాగా మారింది. గతంలో భూములు ఇచ్చిన రైతుల సమస్యలు తీరకుండానే అమరావతికి భూసేకరణ అంటున్నారు. చంద్రబాబు ఐదేళ్లలో ఎందుకు భూసేకరణ చేయలేకపోయారు. లులు ఒక పనికిమాలిన సంస్థ. అటువంటి సంస్థకు భూములు ఇచ్చారు. ఇనార్బిట్ మాల్కు,లులు సంస్థకు పోలికలే లేదు' అని మండిపడ్డారు.




# ఏడు జిల్లాలకు రెడ్ అలెర్ట్

● అప్రమత్తంగా ఏపీ ప్రభుత్వం, తీరప్రాంతాల ప్రజలను అప్రమత్తం ● మత్స్యకారులు సముద్రంలో వేట నిషేధం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాలకు దిత్వా తుపాను ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైంది. భారత వాతావరణ విభాగం తాజా హెచ్చరికలతో పాటు సముద్ర స్థితిగతుల మార్పులను పరిశీలించి, వచ్చే 48 గంటలు రాష్ట్రానికి అత్యంత కీలకంగా మారనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తుపాను తీవ్రత పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ తీర ప్రాంతాలునెల్లూరు, తిరుపతి, పుత్తూరు పరిసరాలుతో పాటు రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు మరియు ఈదురుగాలులు నమోదయ్యే అవకాశం ఉన్నందున రెడ్ అలర్ట్ జారీ చేశారు. తీరం వెంట సముద్రం అత్యంత అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తీర ప్రాంతాల్లో అలల ఎత్తు పెరగడం, గాలుల వేగం భారీగా ఉండటం వల్ల ఏ క్షణంలోనైనా ప్రమాద పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇప్పటికే జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ శాఖలతో సహా అన్ని విభాగాలు అధిక అప్రమత్తతలోకి వెళ్లాయి. తక్కువ ప్రాంతాల్లో నీరు చేరే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచబడ్డాయి. ప్రజలు అవసర మైనంత వరకు బయటకు రావద్దని, ప్రత్యేకంగా తీరప్రాంతాల్లో మత్స్యకార గ్రామాల ప్రజలు అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు వేగంగా చేపట్టేందుకు కంట్రోల్ రూములు 24 గంటలు పనిచేస్తున్నాయి. ముందస్తు సూచనలు, వాతావరణ సమాచారం, హెచ్చరికలు ప్రజలకు నిరంతరం అందేలా అన్ని అధికార యంత్రాంగాలు పని చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తుపాను ప్రభావాన్ని తగ్గించే దిశగా అన్ని చర్యలను సమన్వయిస్తూ, ప్రజల ప్రాణాలు–ప్రాపర్టీల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేపట్టినట్లు తెలిపింది. ప్రజలు ధైర్యంగా ఉండాలని, అధికారిక సమాచారం తప్ప ఇతర వార్తలను నమ్మవద్దని సూచించింది.



"సహనం అనేది కనిపించని వాటిని విశ్వసించే కళ."
- అర్వెన్ లైస్మర్



"గొప్పతనం చాలా అరుదుగా బిగ్గరగా ఉంటుందిబీ అది స్థిరత్వం ద్వారా గుసగుసలాడుతుంది."
- కేల్ డర్నిన్



"ఒక కల మీరు దానిని మసకబారడానికి నిరాకరించిన క్షణంలోనే నిజమవుతుంది."
- ఎలిరా మోండిస్




# 8,9న పార్లమెంట్ ముట్టడిస్తాం

● కాంగ్రెస్, బీజేపీలు బీసీలను నమ్మించి నయవంచనకు గురి చేశాయి ● మీరు మాకుసర్పంచ్ సీటు ఇవ్వకుంటే, మేము మీ సీఎం సీటు గుంజుకుంటాం ● అఖిలపక్షంతో సీఎం ఢిల్లీకి వెళ్లాల్సిందే, లేకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం ● రిజర్వేషన్లు తగ్గించిన తెలంగాణ రాష్ట్రానికి రాహుల్ గాంధీ ఏ ముఖంతో వస్తాడో చూస్తం ● శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో పార్లమెంటును ముట్టడించే బాధ్యత కాంగ్రెస్‌దే ● రాష్ట్ర అసెంబ్లీ చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించే బాధ్యత బీజేపీదే ● జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీల రథయాత్ర నిర్వహిస్తాం ● ఫిబ్రవరిలో లక్షలాదిమందితో హైదరాబాద్‌ను దిగ్బంధిస్తాం ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని నమ్మించి మోసగించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుదని, అసెంబ్లీలో మద్దతిచ్చి కేంద్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వకుండా బీసీలను నయవంచన చేసిన చరిత్ర బిజెపికే దక్కుతుందని, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఫైర్ అయ్యారు. ఆదివారం తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన చలో హైదరాబాద్ పిలుపు మేరకు బీసీల రాజకీయ యుద్ధ బేరి మహాసభ హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగింది, ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కదిలి వచ్చారూ బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ శాసన సభ పక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ క్రాంతి అధ్యక్షులు పృద్వి రాజ్ యాదవ్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు రాజ్యాధికారం తగ్గకుండా కుట్ర చేస్తున్నారని, బీసీలు సర్పంచ్ లు కాకుండా ఓర్పులను కోర్టులను వేదికలుగా చేసుకుని బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులు బీసీల నోటికాడు ముద్దను లాగేసుకున్నారని ఆయన మండిపడ్డారు. సర్పంచ్ సీటు ఇవ్వని అగ్రకులాల సీఎం సీటు ను గుంజుకుందామని, వచ్చే 2028 ఎన్నికలు బీసీ లు అంత ఐక్యమై రాజకీయ అధికారం సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. 42 శాతం చట్టబద్ధంగా ఇస్తామన్న రిజర్వేషన్లు ఏమో కానీ, గత ఎన్నికలలో కల్పించిన 23% రిజర్వేషన్లు ప్రస్తుతం తగ్గించి 17% కుదించారాని, బీసీలకు రిజర్వేషన్లు అన్యాయం జరిగిందని సాక్షాత్తు బీసీ కమిషన్ సీఎంకు లేక రాసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికైనా బీసీలకు చిత్తశుద్ధి ఉంటే సీఎం ఎత్రుత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలని, రాహుల్ గాంధీ ద్వారా శీతాకాల పార్లమెంటు సమావేశం ఆయన డిమాండ్ చేశారు, 42 శాతం రిజర్వేషన్లు తగ్గించి బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరి వైఖరి పై రాహుల్ గాంధీ ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు, రిజర్వేషన్లు తగ్గించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఏ మొహం పెట్టుకుని ఈసారి తెలంగాణకు పర్యటనకు వస్తారు అని ఆయన నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మొదటి ముద్దాయి అయితే రెండవ ముద్దాయి బిజెపిని, రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు చట్టం చేసినప్పుడు మద్దతు ఇచ్చిన బిజెపి ఢిల్లీలో చట్టం ఆమోదించే బాధ్యత ఉన్నప్పటికీ నేటి వరకు చట్టం ఆమోదించకుండా బీసీలకు ద్రోహం తలపెడుతుందని ఆయన ఆరోపించారు.

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలలుగా రాష్ట్రంలో బీసీలు పోరాడుతున్నారు, ఇక ఢిల్లీ ప్రభుత్వంతో తేల్చుకోవడానికి డిసెంబర్ 8 9 ఢిల్లీలో పార్లమెంటు వేదికగా పోరాటాని ప్రారంభిస్తామని, జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా బీసీల రథయాత్ర నిర్వహించి, ఫిబ్రవరిలో లక్షల మందితో హైదరాబాద్ ను దిగ్బంధిస్తాం అని ఆయన హెచ్చరించారు. టిఆర్ఎస్ నేతలు సిరికొండ మధుసూదనాచారి, వి శ్రీనివాస్ గౌడ్ లో మాట్లాడుతూ బీసీలకు అన్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ఈ దేశంలో ఎవరు సాటి లేరని, నాటిని ఎవరూ కాంగ్రెస్ నుండి నేటి రాహుల్ కాంగ్రెస్ వరకు బీసీలకు ద్రోహం చేశారని, కుక్క తోక వంకర అన్న చందంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బుద్ధి మారలేదని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ బిజెపిలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, బీసీల పట్ల ఏమాత్రం వారికి చిత్తశుద్ధి ఉన్న ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల లో బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాజ్యాంగాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్దత కల్పించాలని వరి డిమాండ్ చేశారు బీసీ జేఏసీ చేస్తున్న పోరాటానికి టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారు ప్రకటించారు. కాగా ఈ మహాసభకు ఫోన్ ద్వారా పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సందేశం అందించారు బీసీ జేఏసీ చేస్తున్న పోరాటానికి తన వంతుగా పూర్తి మద్దతు ఉంటుందని, బీసీలకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో జరిగిన మోసాన్ని బీసీలు గ్రహించి, ప్రస్తుతం జరిగే సర్పంచ్ ఎన్నికలలో జనరల్ స్థానాలను కూడా బీసీలు బరిలో ఉండి గెలిపించుకొని బీసీల రాజకీయ ఐక్యతను చాటాలని ఈటెల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి జేఏసీ కో చైర్మన్ శేఖర్ సగర, జేఏసీ నేతలు బిటి మల్లయ్య, వీరస్వామి, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి మని మంజరి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, జిల్లాల నరసింహ, ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, వడ్లకొండ వేణుగోపాల్, దాసరి ఉష, డాక్టర్ రూపన రమేష్, మెట్టు బంగారం, జుర్రిగల శ్రీనివాస్, ఎక్కాల దత్తు, నాగుల కనకయ్య, నల్ల సోమ మల్లయ్య, ఈగ శ్రీనివాస్ గౌడ్, తారకేశ్వరి, శివమ్మ, బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగ గౌడ్, ఓయూ జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి, రావులకోల్ నరేష్ ప్రజాపతి, పాలకూరి కిరణ్, తదితరులు ప్రసంగించారు.




# ఓయూలో రాజ్యాంగ సమాలోచన సదస్సు

● మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుక ● హాజరైన బీసీ మేధావులు ● రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం అవగాహన కోసమే ● మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు


తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జి రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ హాలులో భారత రాజ్యాంగ సమాలోచన సదస్సు ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకను నిర్వహిస్తూ రాజ్యాంగ పీఠిక లోని ప్రధానాంశాలను చదివారు. ఈ సందర్భంగా మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి బీసీల హక్కుల కోసం అవకాశాల కోసం చేస్తున్న కృషిని తెలిపారు. నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీ కులాల ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని చైతన్య చేస్తూ ముందుకు సాగుతున్నామని వివరించారు. బీసీలకు సామాజిక న్యాయం దక్కే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి తడక యాదగిరి సభఅధ్యక్షత వహించారు.

సదస్సుకు హాజరైన ప్రొఫెసర్ చెన్న బసవయ్య మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యంలో అనేక కులాలకు ప్రాతినిధ్యం లేదన్నారు. ఎస్సీలను షెడ్యూలు కాస్ట్ గా గుర్తించినప్పుడు బీసీలను బ్యాక్వర్డ్ క్లాసెస్ గా ఎందుకు పేర్కొన్నారని అన్నారు. బ్యాక్వర్డ్ క్యాస్ట్ లేదా వెనకబడిన కులాలు అని బీసీలను సంబోధించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ రూపం ఎన్నికలు అయితే రాజ్యాంగ సారం ప్రాతినిధ్యం అని పేర్కొన్నారు. ఇప్పుడు బీసీ కులాలకు ప్రాతినిధ్యమే కాకుండా రాజకీయ అధికారం రావాలని ఈ దిశగా బీసీ కులాలలో సహకారం, సర్దుబాటుతో ఐక్యతగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ల కోసం రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఐదు శాతం ఉన్న ప్రజలకు 10 శాతం రిజర్వేషన్లు 50% పైగా ఉన్న ప్రజలకు 25 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సరికాదన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు కోడెపాక కుమారస్వామి మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగంలో సరైన ఆర్టికల్స్ చేర్చకపోవడం వల్ల అన్యాయం జరిగిందన్నారు. షెడ్యూల్డ్ కులాలు అని ఒక వైపు మరోవైపు బీసీలను బ్యాక్ వర్డ్స్ క్లాసెస్ అని పేర్కొంటూ కుట్ర చేశారని తెలిపారు. ఎస్సీ -ఎస్టీ జనాభా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడు బీసీల జనాభా ప్రకారంగా రిజర్వేషన్లు ఎందుకు పెట్ట లేదని ఆయన ప్రశ్నించారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టడమే ఒక కుట్ర కోణంలో జరిగిందన్నారు. ఎవరికి లేని విధంగా బీసీలకు క్రిమి లేయర్ ప్రవేశపెట్టడం కూడా ఒక కుట్రనేని అన్నారు. రాజ్యాంగంలో బీసీ కులాలకు సరైన అధికరణలు చేర్చడం ఒకవైపు లేదా బీసీ కులాల ఓట్లను బీసీ అభ్యర్థులకే వేసుకుని గెలిపించుకోవడం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సామాజిక బాధ్యతగా మన ఆలోచన సాధన సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలు బీసీ కులాల ప్రజలను చైతన్య పరచడంలో ఎంతో దోహదపడుతాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వడ్డానపు శ్రీనివాస్ మాట్లాడుతూ చారిత్రకంగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలో ఉన్నవారికి చిత్తశుద్ధి లేకపోతే బీసీలకు ప్రాతినిధ్యం దక్కదు అన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీసీ భావజాల వ్యాప్తిని విస్తృతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓయూ సోషియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ షెఫర్డ్ మాట్లాడుతూ బీసీ కులాల ప్రజలను చైతన్య పరచడం కోసం "గో బ్యాక్ టు విలేజెస్" అనే నినాదంతో వారానికి రెండు రోజులైనా విద్యావంతులు, మేధావులు వెళ్లాలని సూచించారు. బీసీల విముక్తితోనే దళితులకు కూడా విముక్తి జరుగుతుందన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీల అస్తిత్వం పై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. చైతన్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో పూలే అంబేద్కర్ గ్రంథాలయాలను నెలకు కలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మన ఆలోచన సాన సమితి (మాస్) అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల వెంకట్ యాదవ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి నగరం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిపై బీసీల ఆగ్రహం

● రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేపథ్యం బీసీల నిరసనలు ● నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు నియామకంపై ఆరోపణలు ● బీసీలకు పదవి అడ్డుకోవడంపై సర్వత్రా నిరసన ● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఏఐసీసీ అధినేత రాహుల్ హామీ ● జిల్లా అధ్యక్ష పదవికే ఫిర్యాదా? ● పార్టీ పదవులు ఇస్తే అడ్డుకోవడమా? ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నేతలు ● బీసీ నేతను అడ్డుకుంటున్న రెడ్డి మంత్రి ● తెలంగాణ ఉద్యమ నేత పున్న కైలాష్ నేతకు మద్దతిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో ఉద్యమ నాయకుడు బిజినేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇస్తేనే మంత్రి కోమటిరెడ్డి కి నచ్చడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు బీసీ ఉద్యమం ఉధతంగా జరుగుతున్న పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి బీసీ నేతకు పదవి ఇవ్వడాన్ని నిరసిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ డిసిసి అధ్యక్ష పదవులను ప్రకటించింది. ఇందులో భాగంగా నల్గొండ డిసిసి అధ్యక్షునిగా బీసీ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమకారుడు పున్న కైలాష్ నేతను నియమించారు. డీసీసీ అధ్యక్షుడిగా పున్న కైలాష్ నేత సరికాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. డీసీసీ బాధ్యతల నుంచి కైలాషను తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడిగా తాజాగా నియమితులైన కైలాష్ తనను, తన కుటుంబ సభ్యులను అవమానించే రీతిలో అకారణంగా దుర్భాషలాడిన వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని వెంకటరెడ్డి పేర్కొన్నారు.నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా పున్న కైలాష్ నేత సరికాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. డీసీసీ బాధ్యతల నుంచి కైలాషను తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడిగా తాజాగా నియమితులైన పున్న కైలాష్ నేతను తప్పించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు లేఖలు రాశారు. ఆ వీడియోలను, వాటి సమాచారాన్ని సైతం పెన్‌డ్రైవ్‌ల ద్వారా అందజేశారు. కైలాష్ గతంలో తనను ఇలాగే దూషించినా తాను ఏమీ అనలేదని, ఇప్పుడు బాధ్యత కలిగిన పదవిలోకి వచ్చిన తర్వాత కూడా అసభ్యకర పదజాలంతో ఉన్న వీడియోలను వైరల్ చేయించడం తనకు ఆవేదన కలిగించిందని వెంకటరెడ్డి పేర్కొన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు. కైలాషపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అతడిని డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని సీఎంకు రాసిన లేఖలో కోరారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ ఎవరిపైనా వ్యక్తిగతంగా కక్ష సాధింపు ధోరణికి పాల్పడలేదని, అయిదుసార్లు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపీగా గెలిచానని, తెలంగాణ కోసం నాడు మంత్రి పదవిని త్యజించానని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ వెంకటరెడ్డి ఈ అంశాన్ని ప్రస్తావించి ఆవేదన వ్యక్తం చేయగా సీఎం, ఇతర మంత్రులు సముదాయించినట్లు తెలిసింది. కాగా, మంత్రి ఫిర్యాదును సీఎం, పీసీసీ చీఫ్ సీరియస్‌గా తీసుకున్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. డీసీసీ బాధ్యతల విషయంలో ఏం చేయాలనే అంశంపై జిల్లా ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని స్థానికంగా చర్చ సాగుతోంది. పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన సందర్భంలో డీసీసీ అధ్యక్ష వ్యవహారంపై రాజకీయ రచ్చ రేగడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మంత్రి వెంకటరెడ్డి స్వయంగా ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై మాట్లాడేందుకు, ప్రస్తావించేందుకు ఇతర నేతలెవరూ సుముఖత చూపలేదు. సీఎం, పార్టీ అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందని పేర్కొంటున్నారు. ఈ విషయమై కైలాషను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా తాను మంగళవారం ఉదయం మంత్రి వెంకటరెడ్డిని కలిసి క్షమాపణ కోరానని తెలిపారు. పెద్ద మనసుతో తనను క్షమించాలని, నల్లగొండ జిల్లాలో ఆయన సూచనలు, సలహాల మేరకు పనిచేస్తానని తెలిపానని చెప్పారు.

**మంత్రి కోమటిరెడ్డి కి వ్యతిరేకంగా నిరసన**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం జలదృశ్యం దగ్గర పున్న కైలాష్ నేత నల్లగొండ జిల్లా డీసీసీ పదవి నుంచి తొలగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. లెటరు ముఖ్యమంత్రి కి పిసిసి ప్రెసిడెంట్ కు ఇవ్వడం జరిగింది. దీనికి నిరసనగా గురువారం పద్మశాలి సమాజం యావత్తు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా నిరసన తెలియజేయడం జరిగినది ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ పి ఎస్ అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగిన, దీనికి రాష్ట్ర పద్మశాలి సంఘం సమన్వయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి కృష్ణ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు కోశాధికారి బింగీ నవీన్ అప్పం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాసబత్తిని రాజేశం, అధ్యక్షులు ఏఐవైఎఫ్ చోళ రాజేష్, ప్రధాన కార్యదర్శి ఏఐవైఎఫ్, బొమ్మ నరేందర్, (వారసుగుడా పద్మశాలి సంఘం అధ్యక్షులు) , విశ్వనాథం, ఎర్రగుంట శ్రీనివాస్, సూర్య ప్రకాష్, శ్రీనివాస్, ధ్రువ కుమార్ అశ్విన్, బింగి కృష్ణ, నారాయణ, కృష్ణమూర్తి, గుండు సుధాకర్, అంబర్ పేట నర్సింగ్ రావు, అధ్యక్షులు ఏలిగేటి అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి భోగ కోటేశ్వర్, కోశాధికారి మల్లేశం సలహాదారులు నారా రాజ్ కుమార్ వల్లభ కృష్ణ గాడి పల్లి పాల్గొన్నారు.

**రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి బీసీలు రెడీ**

నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి నుండి పున్న కైలాస్ నేతను తొలగించాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ తులాల్లో ప్రధాన కులాలను ముదిరాజ్, గౌడ, యాదవ, పద్మశాలి, మున్నూరు కాపు కులాలతో పాటు ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల నుండి పున్న కైలాస్ నేతకు పూర్తి మద్దతు లభిస్తుంది. త్వరలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిసింది. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు మంత్రి కోమటిరెడ్డి వ్యవహార శైలికి నిరసన వ్యక్తం చేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒకవైపు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నిస్తున్న తరుణంలో పున్న కైలాస్ నేతను అవమానించిన మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తీరుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ పున్న కైలాష్ నేతకు పూర్తి మద్దతు ఇవ్వాలని తెలుస్తుంది. ఒకవేళ బీసీలు ఐక్యంగా అగ్రకులాలకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభిస్తే కాంగ్రెస్ పార్టీకి గడ్డు కాలమని చెప్పక తప్పదు.

**కొండా లక్ష్మణ్ బాపూజీ వారసునికి అవమానమా?**

తొలి విడత తెలంగాణ ఉద్యమ నేత మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మలి విడత తెలంగాణ ఉద్యమంలో సైతం పాల్గొన్నారు. అయితే గత ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జలదృశ్యం ప్రాంతంలో ఆవిష్కరించారు. అప్పటినుండి రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వర్ధంతి కార్యక్రమాలతో పాటు యూనివర్సిటీకి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం విశేషం. అయితే మల్లి విడత తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి ఉస్మానియా యూనివర్సిటీ లో ఉద్యమాన్ని నడిపిన పున్న కైలాష్ నేత 2014లో తెలంగాణ ఇచ్చినందుకు కృతజ్ఞతగా కాగ్రెస్ పార్టీలో చేరారు. అయితే పున్న కైలాష్ నేతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మక నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కట్టబెట్టింది. దీంతో బడుగు బలహీన వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఆ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీ నేతకు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వడంపై ఫిర్యాదు చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నేతలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తొలి విడత, మలి విడత ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించిన తీరును తెలంగాణ సమాజం హర్షం వ్యక్తం చేసింది. అయితే ఆయన చివరకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు పదవి అనుభవించనని ప్రకటించి 1969 లోనే తన మంత్రి పదవికి త్యాగం చేశారు. అప్పటి నుండి ఆయనకు తెలంగాణ ప్రజల్లో పూర్తి సానుభూతి ఉంది. అయితే బాపూజీ అడుగుజాడల్లో ఉద్యమంలో కొనసాగిన పున్న కైలాష్ నేత కు ప్రజల్లో సానుకూల వాతావరణం ఉంది. మరోవైపు బాపూజీ అభిమానులు సైతం కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ తరుణంలో మంత్రిపై నిరసన వ్యక్తం అవుతుంది.

# సంవిధాన్ శక్తి రన్

## రాజ్యాంగ స్ఫూర్తిని చాటిన 2 వేల మంది




హైదరాబాద్‌: హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డు ప్రాంతంలో ఉన్న సంజీవయ్య నేషనల్ పార్క్ నుండి నవంబర్ 30 ఆదివారం ఉదయం 6 గంటలకు "సంవిధాన్ శక్తి రన్" ఘనంగా ప్రారంభమైంది. ఏక్ నయీ దిశా ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగింది. దాదాపు 2000 మంది పాల్గొన్న ఈ రన్‌లో 3 కి.మీ., 5 కి.మీ. రెండు కేటగిరీలున్నాయి. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు, విద్యార్థుల నుండి యువత వరకు అందరూ ఉత్సాహంగా పరుగులు పెట్టారు. ఈ రన్ లక్ష్యం కేవలం శారీరక ధృఢత్వం కోసం మాత్రమే కాదుబీ ప్రధానంగా యువతలో రాజ్యాంగ హక్కులు, కర్తవ్యాల పట్ల అవగాహన పెంచడం, వాటిని రోజువారీ జీవితంలో అమలు చేయడానికి ప్రేరేపించడం. "మన రాజ్యాంగం %–% మన శక్తి" అనే నినాదంతో ఐక్యత, సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి మూల విలువలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. "ఐక్యతతో వేసే ప్రతి అడుగు న్యాయం, ప్రజాస్వామ్య స్తంభాలను మరింత దృఢపరుస్తుంది" అని నిర్వాహకులు సందేశం ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయ తెలంగాణ హైకోర్టు జస్టిస్ శ్రీ నగేష్ భీమపాకం హాజరయ్యారు. ఇతర గౌరవ అతిథులు బ్రిగేడియర్ సంజయ్ ఠాకూర్, అర్జున అవార్డీ అనూప్ కుమార్ యమ, %ఖూా% శ్రీ సైదులు, మిసెస్ ఇండియా 2024 డా. ప్రీతి అరిసుమాలి ఉన్నారు. హైకోర్టు న్యాయవాది, ఏక్ నయీ దిశా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మోక్ష కళ్యాణ్‌రామ్ ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. అక్షయ కల్ప ఆర్గానిక్, క్వా న్యూట్రీషన్, బైలీ డ్రింకింగ్ వాటర్, రెనోవా హాస్పిటల్స్ వంటి సంస్థలు ఇందులో భాగస్వాములై సేవలు అందించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ టీ–షర్ట్, ఫినిషర్ మెడల్, డిజిటల్ సర్టిఫికెట్, హైడ్రేషన్–ఎనర్జీ డ్రింక్స్, ఉచిత బ్రేక్‌ఫాస్ట్ అందించారు.

## నాలుగో నుండి జాగృతి జనం బాట కొనసాగింపు

● మేడ్చల్ - మల్కాజిగిరి నుంచి జిల్లాల పర్యటన ప్రారంభం ● ఇప్పటికే 11 జిల్లాల్లో జనంబాట యాత్ర పూర్తి ● జాగృతి పీఆర్వో కామెర నవీన్ కుమార్ వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనంబాట యాత్రను డిసెంబర్ నాలుగో తేదీ నుంచి కొనసాగించనున్నారని జాగృతి పీఆర్వో కామెర నవీన్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. అక్టోబర్ 25వ తేదీన నిజామాబాద్ లో కవిత గారు జనంబాట యాత్ర ప్రారంభించారు. మహబూబ్ నగర్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ – హన్మకొండ, నల్గొండ, మెదక్, ఖమ్మం, రంగారెడ్డి, వనపర్తి, కామారెడ్డి జిల్లాల్లో యాత్ర పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ రావడంతో గ్రామీణ జిల్లాల్లో యాత్రను నిలిపివేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ లేని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో డిసెంబర్ నాలుగో తేదీ నుంచి ఏడో తేదీ వరకు యాత్ర నిర్వహించనున్నారు. ఈమేరకు తెలంగాణ జాగృతి కార్యాలయం ఆదివారం సవరించిన షెడ్యూల్ ప్రకటించింది. హైదరాబాద్ జిల్లాలో డిసెంబర్ 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు యాత్ర చేపడుతారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 18, 19 తేదీల్లో, గద్వాల జిల్లాలో 21, 22 తేదీల్లో యాత్ర నిర్వహిస్తారు. యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, సూర్యాపేట, సిరిసిల్ల, జనగామ, భూపాలపల్లి, ఆసిఫాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, ములుగు, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్, నారాయణపేట, సిద్ధిపేట, మంచిర్యాల జిల్లాలో ఫిబ్రవరి మూడో వారం వరకు యాత్ర కొనసాగిస్తారని, ఈ జనంబాటను విజయవంతం చేయాలని జాగృతి పీఆర్వో కామెర నవీన్ కుమార్ పిలుపు నిచ్చారు.

## తెలంగాణ లీడర్ షిప్ అవార్డు దక్కించుకున్న నందిత




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ లీడర్ షిప్ అవార్డ్స్ 2025 లో భాగంగా గ్లోబల్ మార్కెటింగ్ అడ్వర్టైజింగ్ గ్రూప్ నాయకులు నందిత కు అవార్డు వరించింది. హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో ఆమెకు అవార్డను బహుకరించారు. వివిధ విభాగాల్లో అవార్డులు అందిస్తున్న క్రమంలో ప్రత్యేకంగా ఆమె స్ట్రాటజిక్ విజనరీ గ్రోత్ ఓరియెంటెడ్ మార్కెటింగ్ లీడర్ విభాగంలో అందించారు. మార్కెటింగ్, పరిశోధన బ్రాండ్ బిల్డింగ్‌లో రెండు దశాబ్దాల అనుభవంతో నందిత తన వ్యూహాత్మక భాగస్వామ్యాలను పొందుతూ డేటా–ఆధారిత ఆలోచన, సృజనాత్మకతను చూపుతూ వస్తోంది. అంతే కాకుండా వ్యాపార వృద్ధిని పెంపొందించేందుకు అనేక సూచనలు చేస్తు వచ్చింది. ముఖ్యంగా ఆమె ట్రాక్ రికార్డ్ బీ2బీ, మరియు బి2 సీ డొమైన్‌లను విస్తరించే కొత్త బ్రాండ్ గురించి తెలియజేస్తు వచ్చింది. తద్వారా వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రారంభించడం , స్కేలింగ్ చేయడం, రాబడి పెరుగుదల, వారి వారి మార్కెట్ విస్తరణ కు తీసుకోవాల్సిన అంశాలను తెలియజేస్తు వచ్చింది. ఆ విధంగా "మార్కెటింగ్‌లో లీడర్‌షిప్" పొందేలా తెలియజేస్తు ఒక ప్రత్యేకమైన నామినీగా నందిత నిలిచింది. వ్యాపార ఫలితాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజ హితానికి చేయాల్సిన కార్యక్రమాల గురించి కూడా వివరిస్తు వస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ లీడర్ షిప్ అవార్డ్స్ 2025 లో కు ఎంపిక కావడం విశేషం.కాగా ఆమెను వేరు చేసేది కేవలం వ్యూహాత్మక అమలు మాత్రమే కాదు, ఆమె నాయకత్వ తత్వశాస్త్రం ఆమె తక్షణ వ్యాపార ప్రాధాన్యతలతో దీర్ఘకాలిక బ్రాండ్ నిర్మాణాన్ని సమతుల్యం చేస్తుంది, నిరంతర అభ్యాసాన్ని ప్రోత్సహిస్తుంది, బృందాలకు స్ఫూర్తినిస్తుంది మరియు మార్గదర్శకత్వం చేస్తుంది మరియు వ్యూహాత్మక ప్రయోగాల సంస్కృతిని ప్రోత్సహిస్తుంది. ఆమె అనిశ్చితిలో కూడా స్పష్టమైన నిర్ణయం తీసుకోవడాన్ని ప్రదర్శిస్తుంది, మారుతున్న మార్కెట్ డైనమిక్స్‌కు త్వరగా అనుగుణంగా ఉంటుంది మరియు సంక్లిష్టతను తన జట్లకు స్పష్టమైన దిశలో అనువదిస్తుంది. ఆమె పని వ్యాపార ఫలితాలకు మాత్రమే పరిమితం కాదు: ఆమె ఆలోచనాత్మకమైన, నైతిక బ్రాండ్–నిర్మాణానికి కట్టుబడి ఉంది – ప్రామాణికత, స్థిరత్వం మరియు బాధ్యతాయుతమైన వృద్ధితో వాణిజ్య విజయాన్ని సమతుల్యం చేస్తుంది. ఆమె కొత్త ఉత్పత్తి శ్రేణి కోసం గో–టు–మార్కెట్ ప్లాన్‌ను రూపొందించినా లేదా సామాజిక ప్రభావంతో సమలేఖనం చేయబడిన బ్రాండ్ చొరవను ప్రారంభించినా, ఆమె తాదాత్మ్యం, ఉద్దేశ్యం మరియు స్పష్టతతో ముందుకు సాగుతుంది. ఆమె వ్యూహాత్మక దృష్టి, స్థిరమైన పనితీరు, జట్లను నడిపించే సామర్థ్యం మరియు కొలవగల వృద్ధిని అందించడం – వినియోగదారుల సత్యం మరియు నైతిక బ్రాండింగ్‌లో స్థిరంగా ఉంటూనే – నందిత "మార్కెటింగ్‌లో లీడర్‌షిప్" కోసం ఒక ప్రత్యేకమైన నామినీగా నిలుస్తోంది.

# తొలి వన్డేలో భారత్ ఉత్కంఠ విజయం

- కింగ్ కోహ్లీ సెంచరి
- రోహిత్ శర్మ, కెప్టెన్ కేఎల్ రాహుల్ అర్ధశతకాలు
- ఈ మ్యాచ్‌లో 57 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడిన రోహిత్
- అఫ్రిది కంటే 100 ఇన్నింగ్స్‌లు వేగంగా ఈ ఘనత సాధించిన హిట్మ్యాన్




దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. రాంచీలోని జేఎస్సీఏ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో భారత బ్యాటర్లు పరుగుల వరద పారించారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (135) అద్భుత శతకంతో కదం తొక్కగా, సీనియర్ ఓపెనర్ రోహిత్ శర్మ (57), కెప్టెన్ కేఎల్ రాహుల్ (60) బాధ్యతాయుతమైన అర్ధశతకాలతో రాణించారు. దీంతో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకోగా, భారత ఇన్నింగ్స్‌కు ఆశించిన ఆరంభం లభించలేదు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (18) దూకుడుగా ఆడే క్రమంలో నాలుగో ఓవర్లోనే ఔటయ్యాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, మరో ఓపెనర్ రోహిత్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ సఫారీ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలో రోహిత్ 51 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 57 పరుగులు చేసి కీలక భాగస్వామ్యానికి పునాది వేశాడు. రెండో వికెట్కు వీరిద్దరూ కలిసి 136 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.రోహిత్ ఔటైన తర్వాత వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ (8), వాషింగ్టన్ సుందర్ (13) తక్కువ స్కోర్లకే వెనుదిరిగడంతో భారత్ కాస్త తడబడినట్లు కనిపించింది. అయితే, క్రీజులో పాతుకుపోయిన విరాట్ కోహ్లీ.. కెప్టెన్ కేఎల్ రాహుల్తో కలిసి మరోసారి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. కోహ్లీ తన క్లాస్ బ్యాటింగ్తో అలరించి 120 బంతుల్లో 11 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 135 పరుగులు చేసి భారత స్కోరును 300కు చేరువ చేశాడు. మరోవైపు, కేఎల్ రాహుల్ 56 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 60 పరుగులు చేసి బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖర్లో రవీంద్ర జడేజా (20 బంతుల్లో 32) మెరుపులు మెరిపించడంతో టీమిండియా భారీ స్కోరు సాధించగలిగింది.దక్షిణాఫ్రికా బౌలర్లు భారత బ్యాటర్ల ధాటికి తేలిపోయారు. మార్కో యన్సెన్, నాండ్రే బర్గర్, కార్బిన్ బాష్, ఒట్నీల్ బార్ట్మన్ తలా రెండు వికెట్లు పడగొట్టినప్పటికీ, ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. స్పిన్నర్ ప్రిణెలన్ సుబ్రాయెన్ వికెట్ తీయకుండా 73 పరుగులు ఇచ్చాడు. టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ మరోసారి తన బ్యాటింగ్ పవర్ ఏంటో చూపించాడు. రాంచీ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో అద్భుత శతకంతో కదం తొక్కాడు. మైదానం నలువైపులా క్లాస్ షాట్లతో అలరించిన కోహ్లీ, సఫారీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్లో ఆరంభం నుంచే పూర్తి ఆత్మవిశ్వాసంతో కనిపించిన అతను, 112 బంతుల్లో 11 ఫోర్లు, 7 భారీ సిక్సర్ల సహాయంతో 132 పరుగులు చేసి క్రీజులో కొనసాగుతున్నాడు. కోహ్లీ వీరవిహారంతో టీమిండియా భారీ స్కోరు దిశగా పయనిస్తోంది.ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్కు దిగిన భారత్కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (18) దూకుడుగా ఆడే క్రమంలో త్వరగా ఔటయ్యాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ముఖ్యంగా రోహిత్ శర్మ (57) కేవలం 51 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో వేగంగా అర్ధశతకం పూర్తి చేశాడు. ఈ జోడి రెండో వికెట్కు 136 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది.అయితే, రోహిత్ ఔటైన తర్వాత భారత్ వెంటవెంటనే వికెట్లు కోల్పోయింది. రుతురాజ్ గైక్వాడ్ (8), వాషింగ్టన్ సుందర్ (13) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో జట్టుపై కాస్త ఒత్తిడి పెరిగింది. ఈ క్లిష్ట సమయంలో విరాట్ కోహ్లీ తన అనుభవాన్నంతా ఉపయోగించి మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్ (19 బ్యాటింగ్)తో కలిసి మరో కీలక భాగస్వామ్యాన్ని నిర్మించాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఏమాత్రం సంయమనం కోల్పోకుండా తన క్లాస్ బ్యాటింగ్తో స్కోరు వేగాన్ని కొనసాగించాడు.దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్మన్ రెండు వికెట్లు తీయగా, మార్కో యన్సెన్, నాండ్రే బర్గర్ చెరో వికెట్ పడగొట్టారు. ప్రస్తుతం 40 ఓవర్లు ముగిసేసరికి భారత్ 4 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. కోహ్లీ క్రీజులో ఉండటంతో టీమిండియా భారీ స్కోరు సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.

# రోహిత్ సిక్సర్ల వరల్డ్ రికార్డ్

టీమిండియా దిగ్గజ బ్యాటర్ రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. వన్డే క్రికెట్లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్గా ప్రపంచ రికార్డు సాధించాడు. ఈ క్రమంలో పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిన్ అఫ్రిది పేరిట ఉన్న రికార్డును హిట్మ్యాన్ బ్రేక్ చేశాడు. సౌతాఫ్రికాతో ఆదివారం నాటి తొలి వన్డే సందర్భంగా రోహిత్ శర్మ ఈ ఘనత సాధించాడు. మూడు వన్డేల సిరీస్లో భాగంగా సొంతగడ్డపై ప్రొటీస్ జట్టుతో రాంచి వేదికగా తొలి మ్యాచ్లో.. టాస్ ఓడిన భారత్ మొదట బ్యాటింగ్కు దిగింది . ఓపెనర్ యశస్వి జైస్వాల్ (18) నిరాశపరచగా.. మరో ఓపెనర్ రోహిత్ శర్మ నిలకడగా ఆడుతూ వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు.

ఈ క్రమంలో రోహిత్కు తోడైన వన్డౌన్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఆది నుంచే దూకుడు ప్రదర్శించాడు. వీరిద్దరు అదరగొట్టడంతో పవర్ ప్లేలో (10 ఓవర్లు) భారత్ వికెట్ నష్టానికి 80 పరుగులు సాధించింది.

తద్వారా వన్డే వరల్డ్కప్–2023 తర్వాత వన్డేల్లో తొలి పది ఓవర్లలో మొదటిసారి ఈమేర అత్యధిక స్కోరు సాధించింది. ఇక రోహిత్– కోహ్లి స్థాయికి తగ్గట్లు చెలరేగడంతో డ్రింక్స్ విరామ సమయానికి (16 ఓవర్లలో) మరో వికెట్ నష్టపోకుండా 122 పరుగులు సాధించింది.

రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు : రోహిత్ శర్మ 36 బంతుల్లో 45, కోహ్లి 44 బంతుల్లో 45 పరుగులతో క్రీజులో నిలిచారు. ఇక భారత ఇన్నింగ్స్ 15వ ఓవర్లో ప్రొటీస్ స్పిన్నర్ సుబ్రేయన్ రంగంలోకి దిగగా.. అతడి బౌలింగ్లో తొలి రెండు బంతుల్లో రోహిత్ వరుసగా సిక్సర్లు బాదాడు.

ఈ క్రమంలోనే వన్డేల్లో తన 352వ సిక్సర్ను రోహిత్ నమోదు చేశాడు. తద్వారా పాకిస్తాన్ మాజీ ఆటగాడు షాహిద్ అఫ్రిది (351 సిక్సర్లు) పేరిట ఉన్న వన్డే సిక్సర్ల రికార్డును రోహిత్ బ్రేక్ చేశాడు. అనంతరం రోహిత్ 57(51 బంతుల్లో) పరుగుల వద్ద మార్కో జాన్సెన్ బౌలింగ్లో ఎల్బీగా వెనుగదిరిగాడు.

కోహ్లి అర్ద శతకం : మరోవైపు... కోహ్లి అర్ద శతకం పూర్తి చేసుకున్నాడు. కార్బిన్ బాష్ బౌలింగ్లో వరుసగా రెండు సిక్సర్లు బాది కెరీర్లో 76వ వన్డే ఫిఫ్టీ సాధించాడు. ఈ క్రమంలోనే 26 ఓవర్లలో టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 182 పరుగులు స్కోరు చేసింది. కాగా 57 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రోహిత్ మార్కో యాన్సెన్ బౌలింగ్లో లెగ్ బిఫోర్ వికెట్గా వెనుదిరిగాడు. మొత్తంగా 51 బంతులు ఎదుర్కొన్న హిట్మ్యాన్




ఇన్నింగ్స్లో ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి.

# మాంచెస్టర్ సిటీని రక్షించిన ఫోడెన్




ప్రీమియర్ లీగ్ టైటిల్ ఛాలెంజర్స్ లీడ్స్ పై 3–2 తేడాతో రెండు గోల్స్ ఆధిక్యంలో ఉండటంతో ఫిల్ ఫోడెన్ మాంచెస్టర్ సిటీని అవమానాల నుంచి తప్పించగా, టోటెన్ హామ్ బాస్ థామస్ ఫ్రాంక్ శనివారం ఫుల్ హామ్ చేతిలో 2–1 తేడాతో ఓడిపోవడంతో సమస్యలు పెరిగాయి. ఎతిహాద్ స్టేడియంలో జరిగిన రెండవ అర్ధభాగం పతనం తర్వాత పెప్ గార్డియోలా జట్టు టైటిల్ రేసులో మరింత పట్టు కోల్పోయే ప్రమాదంలో ఉంది. ఫోడెన్ మరియు జోస్కో గ్వార్డియోల్ విరామానికి ముందు సిటీని రెండు ఆధిక్యంలోకి నెట్టారు, కానీ మూడవ స్థానంలో ఉన్న లీడ్స్ డొమినిక్ కాల్వర్ట్–లెవిన్ మరియు లూకాస్ న్మెచా ద్వారా తిరిగి దెబ్బలు తిన్నారు. ఫోడెన్ ఒక ఉత్కంఠభరితమైన విజయాన్ని సాధించాడు, ఇది సిటీని రెండవ స్థానానికి చేర్చింది, ఆదివారం మూడవ స్థానంలో ఉన్న ప్రయాణించే లీడర్స్ ఆర్సెనల్ కంటే నాలుగు పాయింట్లు వెనుకబడి ఉంది.గత వారాంతంలో న్యూకాజిల్ మరియు మంగళవారం బేయర్ లెవర్కుసెన్పై వరుస ఓటముల తర్వాత ఇది చాలా అవసరమైన విజయం."ఇది ఉపశమనం కలిగించింది" అని గార్డియోలా అన్నారు. "మొదటి అర్ధభాగంలో ఆట పరిపూర్ణంగా లేదు కానీ మాకు ఉన్న అవకాశాలతో అది ముగిసిపోవాలి."ఫుట్బాల్ భావోద్వేగాలు. మేము రెండవదాన్ని అంగీకరించాము మరియు మేము ఒక స్టెప్–అప్ చేసిన తర్వాత. చివరికి అది ఫిల్ యొక్క నాణ్యత."ఐదు సంవత్సరాలలో సిటీ తన ప్రచారాన్ని చెత్తగా ప్రారంభించింది మరియు గార్డియోలా నాయకత్వంలో వారి రెండవ చెత్తగా ఉంది.కానీ ఫోడెన్ బార్ నుండి క్లోజ్–రేంజ్ స్ట్రైక్ కొట్టడంతో వారు ముందుకు కదలడానికి కేవలం 59 సెకన్లు మాత్రమే తీసుకున్నారు.సిటీ యొక్క చక్కని ప్రారంభానికి లీడ్స్ సమాధానం లేదు మరియు గ్వార్డియోల్ 25వ నిమిషంలో నికో ఓ'రైల్లీ హెడర్ నుండి ట్యాప్–ఇన్తో ఆతిథ్య జట్టును పూర్తిగా నియంత్రణలో ఉంచినట్లు కనిపించింది. 49వ నిమిషంలో సిటీ ఏరియాలో మాథ్యూస్ నూన్స్ ఇచ్చిన దారుణమైన పాస్ను పౌన్స్ చేసిన తర్వాత బెంచ్ నుండి వచ్చిన తర్వాత కాల్వర్ట్–లెవిన్ తక్షణ ప్రభావం చూపాడు, క్లినికల్ ఫినిషింగ్తో లోటును తగ్గించాడు.68వ నిమిషంలో లీడ్స్ జట్టును సమం చేసింది – కాల్వర్ట్–లెవిన్పై గ్వార్డియోల్ చేసిన ఫౌల్కు లభించిన న్మెచా పెనాల్టీని – జియాన్లుయిగి డోనరుమ్మ సేవ్ చేశాడు, ఫార్వర్డ్ రీబౌండ్ నుండి కోలుకునే ముందు గోల్ చేశాడు.ఇన్ ఆట ముగిసే సమయానికి, గార్డియోలా ఊపిరి పీల్చుకోవడంతో ఫోడెన్ తెలివిగా ఆ ప్రాంతంలో ఐస్–కూల్ ఫినిషింగ్ కోసం స్థలం కల్పించాడు.స్పర్స్ స్లయిడ్ టోటెన్హామ్ హాట్స్పుర్ స్టేడియంలో, ఫ్రాంక్ బృందం వినాశకరమైన ఆరంభాన్ని ఇచ్చింది, కెన్నీ టెట్ ఫుల్హామ్ను ఆధిక్యంలోకి నెట్టాడు, హ్యారీ విల్సన్ అద్భుతమైన స్ట్రైక్ గోల్ కీపర్ గుగ్లియెల్మో వికారియో చేసిన విపత్కర తప్పిదానికి శిక్ష విధించింది.టోటెన్హామ్ను హాఫ్ టైమ్లో తిట్టారు మరియు విరామం తర్వాత మహమ్మద్ కుడస్ ఒకదాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, చివరి విజిల్ వద్ద మరిన్ని తిట్టారు.అన్ని పోటీలలో వారి చివరి 13 ఆటలలో కేవలం మూడు విజయాలతో, టోటెన్హామ్ 10వ స్థానానికి పడిపోయింది.సీజన్ ప్రారంభ వారాంతం నుండి టోటెన్హామ్ హోమ్ లీగ్ విజయం సాధించలేదు, ఈ సీజన్లోని అన్ని పోటీలలో వారి అభిమానుల ముందు వారి 10 మ్యాచ్లలో నాలుగు మాత్రమే గెలిచింది.వికారియోను ఎగతాళి చేసిన అభిమానులను ఫ్రాంక్ విమర్శిస్తూ ఇలా అన్నాడు: "మా అభిమానులు అతనిని ఎగతాళి చేయడం నాకు నచ్చలేదు. వారు నిజమైన టోటెన్హామ్ అభిమానులు కాలేరు ఎందుకంటే మైదానంలో ఉన్నప్పుడు అందరూ ఒకరినొకరు ఆదరిస్తారు మరియు మేము ప్రదర్శన ఇవ్వడానికి మా వంతు కృషి చేస్తాము."మ్యాచ్ తర్వాత వారు అరుస్తూ ఉండటం నాకు బాగానే ఉంది, సమస్య లేదు, కానీ సమయంలో కాదు. నా అభిప్రాయం ప్రకారం అది ఆమోదయోగ్యం కాదు."న్యూకాజిల్ బాస్ ఎడ్డీ హోవ్ 48వ పుట్టినరోజును హిల్ డికిన్సన్ స్టేడియంలో ఎవర్టన్పై 4–1 తేడాతో ఓడించి జరుపుకుంది.ఏప్రిల్ 7 తర్వాత తొలి అవే లీగ్ విజయం హోవ్కు సరైన బహుమతి, మాలిక్ థియావ్ కేవలం 52 సెకన్ల తర్వాత లూయిస్ మిలే కార్నర్ నుండి ఇంటికి హెడ్ చేయడంతో అతని జట్టు పేలుడు ఆరంభం చేసింది. 49వ నిమిషంలో సిటీ ఏరియాలో మాథ్యూస్ నూన్స్ ఇచ్చిన దారుణమైన పాస్ను పౌన్స్ చేసిన తర్వాత బెంచ్ నుండి వచ్చిన తర్వాత కాల్వర్ట్–లెవిన్ తక్షణ ప్రభావం చూపాడు, క్లినికల్ ఫినిషింగ్తో లోటును తగ్గించాడు.68వ నిమిషంలో లీడ్స్ జట్టును సమం చేసింది – కాల్వర్ట్–లెవిన్పై గ్వార్డియోల్ చేసిన ఫౌల్కు లభించిన న్మెచా పెనాల్టీని – జియాన్లుయిగి ఈ సీజన్లో ప్రీమియర్ లీగ్లో ఇది అత్యంత వేగవంతమైన గోల్.వారి మునుపటి నాలుగు అవే ఆటలలో ఓడిపోయిన న్యూకాజిల్, 25వ నిమిషంలో మళ్ళీ నెట్ కొట్టింది, ఎవర్టన్ గోల్ కీపర్ జోర్డాన్ పిక్ఫోర్డ్ మిలే షాట్ను తన దారుణమైన సేవ్ ప్రయత్నాన్ని దాటడానికి అనుమతించాడు.నిక్ వోల్టెమేడ్ 45వ నిమిషంలో పిక్ఫోర్డ్పై చీకీ చిప్తో మూడు గోల్స్ చేశాడు.థియావ్ 58వ నిమిషంలో హెడర్ కొట్టడం ఎవర్టన్ జట్టును మరింత కష్టాల్లోకి నెట్టగా, కియెర్నాన్ డ్యూస్బరీ–హాల్ 70వ నిమిషంలో అద్భుతమైన గోల్ కొట్టడం డేవిడ్ మోయెస్ జట్టుకు పెద్దగా ఊరట కలిగించలేదు.బ్రెంట్ఫోర్డ్ స్ట్రైకర్ ఇగోర్ థియాగో ఈ సీజన్లో 11 లీగ్ గోల్స్ సాధించాడు, అతని డబుల్ గోల్ పశ్చిమ లండన్లో రెండవ స్థానంలో ఉన్న బర్న్లీపై 3–1 తేడాతో విజయం సాధించింది.స్టేడియం ఆఫ్ లైట్లో బోర్న్మౌత్పై 3–2 తేడాతో ఓడించి రెండు గోల్స్ వెనుకబడిన తర్వాత సందర్లాండ్ నాల్గవ .

# హైదరాబాద్‌లో ఐఎస్ఆర్ఎల్ రేసింగ్




ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ (ఐఎస్ఆర్ఎల్) పోటీలకు హైదరాబాద్ వేదిక అవుతోంది. డిసెంబర్ 6 గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ఐఎస్ఆర్ఎల్ రౌండ్ 2 రేసింగ్ నిర్వహిస్తారు. దీనికి సంబంధించి పోస్టర్ను శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఎస్ఆర్ఎల్ వ్యవస్థాపకులు, నిర్వాహకులు అయిన ఇషాన్ లోఖండే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలి ఫ్రాంచైజీ బేస్డ్ రేసింగ్ లీగ్ అయిన సూపర్ క్రాస్ రేసింగ్ తెలంగాణలో జరగడం ఇదే మొదటిసారి. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కూడా దీనికి హాజరు కానుండటం విశేషం. ఐఎస్ఆర్ఎల్ నిర్వహణకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా తాము ప్రోత్సహిస్తున్న వివిధ క్రీడా, పర్యాటక కార్యక్రమాల్లో భాగంగా దీనిని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పలు అంతర్జాతీయ రేసర్లు పాల్గొంటున్న ఈ ఈవెంట్కు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. ఆసక్తి గల అభిమానులు బుక్ మై షో ద్వారా టికెట్లు కొనుగోలు చేయవచ్చు. ఐఎస్ఆర్ఎల్ ఫైనల్ రేసు డిసెంబర్ 21న కోల్కతాలో జరుగుతుంది.

# హాకీ ఫైనల్లో భారత్




టోర్నీ ఆసాంతం సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన భారత పురుషుల హాకీ జట్టు... సుల్తాన్ అజ్లాన్ షా కప్ టోర్నమెంట్ ఫైనల్కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్లో భారత జట్టు 14–3 గోల్స్ తేడాతో కెనడాపై విజయం సాధించింది. జుగ్రాజ్ సింగ్ నాలుగు గోల్స్తో జట్టు భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మరో మ్యాచ్లో బెల్జియం 5–1 గోల్స్ తేడాతో న్యూజిలాండ్పై విజయం సాధించింది. ఆదివారం బెల్జియంతో భారత్ ఫైనల్లో తలపడనుంది. చివరి పోరులో భారత జట్టు అదరగొట్టింది. జుగ్రాజ్ సింగ్ (12వ, 26వ, 39వ, 50వ నిమిషాల్లో) నాలుగు గోల్స్తో విజృంభించగా... రాజిందర్ (10వ, 24వ నిమిషాల్లో), అమిత్ రొహిదాస్ (15వ, 46వ నిమిషాల్లో), అభిషేక్ (57వ, 59వ నిమిషాల్లో) డబుల్ గోల్స్తో ఆకట్టుకున్నారు. నీలకంఠ శర్మ (4వ నిమిషంలో), దిల్ప్రీత్ సింగ్ (25వ నిమిషంలో), సెల్వం కార్తీ (43వ నిమిషంలో), సంజయ్ (56వ నిమిషంలో) తలా ఒక గోల్ చేశారు. కెనడా తరఫున బ్రెండన్ గురాలిక్ (11వ నిమిషంలో), మాథ్యూ సార్మెంటో (35వ నిమిషంలో), సిద్ధు (55వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. మ్యాచ్ ఆరంభమైన నాలుగో నిమిషంలోనే నీలకంఠ శర్మ గోల్ కొట్టడంతో భారత జట్టు ఆధిక్యంలో నిలిచింది. మంచి ఆరంభం దక్కించుకున్న భారత జట్టు అదే జోరు కొనసాగిస్తూ... తొలి క్వార్టర్ ముగిసే సరికి మరో రెండు గోల్స్ బాదింది. అదే సమయంలో కెనడా జట్టు కూడా బోణీ కొట్టడంతో తొలి క్వార్టర్ ముగిసేసరికి భారత్ 3%–%1తో ముందంజలో నిలిచింది. సీనియర్లకు విశ్రాంతినిచ్చి యువ ఆటగాళ్లతో బరిలోకి దిగిన టీమిండియా... రెండో క్వార్టర్లోనూ జోరు కొనసాగించింది. రాజిందర్, జుగ్రాజ్, దిల్ప్రీత్ గోల్స్ చేయడంతో రెండో క్వార్టర్ ముగిసే సరికి భారత్ 7%–%1తో ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. మూడో క్వార్టర్లో కెనడా తరఫున ఒక గోల్ నమోదు కాగా... భారత్ తరఫున జుగ్రాజ్ మూడో గోల్ సెల్వం కార్తి ఒక గోల్ చేశారు.

# కలర్ పార్ట్‌నర్‌గా ఏషియన్ పెయింట్స్

**భారత క్రికెట్ పురుషులు, మహిళల దేశీయ క్రికెట్‌తో ఎంఓయు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశవ్యాప్తంగా క్రికెట్ జోష్ శిఖరాలను తాకుతున్న వేళ ఏషియన్ పెయింట్స్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత క్రికెట్కు అధికారిక కలర్ పార్ట్నర్గా ఏషియన్ పెయింట్స్ ఎంపికైంది. మూడేళ్ల ఈ భాగస్వామ్యంలో భాగంగా భారత్లో జరిగే పురుషులు, మహిళల దేశీయ క్రికెట్ సిరీస్లన్ని కలిపి 110 పైగా మ్యాచ్లను కవర్ చేయనుంది. ఈ భాగస్వామ్యంతో ఏషియన్ పెయింట్స్ తన క్రికెట్ యాత్రను మరింత బలపరుస్తోంది. దశాబ్దాలుగా భారతీయల ఇళ్లలోని రంగులు సృజనాత్మకత, భావోద్వేగాలను ప్రతిష్టాత్మక వేడుకగా మారుస్తున్న ఏషియన్ పెయింట్స్ తన రంగుల ప్రస్థానాన్ని మరింతగా క్రికెట్కు విస్తరిస్తోంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ , సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ క్రికెట్ వన్ బిలియన్ హృదయాలను ఏకం చేస్తుందన్నారు. ఆ స్ఫూర్తిని సజీవంగా ఉంచే బీసీసీఐతో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ విధంగా బీసీసీఐతో మా భాగస్వామ్యం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తోందన్నారు. భారతీయుల క్రికెట్ హృదయాల్లోనే రంగుల ప్రపంచాన్ని తీసుకు రావడానికి, అధికారిక కలర్ పార్ట్నర్గా చేరడం మరువలేని అనుభూతి అని తెలిపారు. ఆ విధంగా క్రీడాభిమానులు, వినియోగదారులతో మరింత అర్థవంతమైన అనుబంధాలను పెంపొందించడానికి ఎదురు చూస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీసీసీఐ ప్రతినిధి దేవజిత్ సైకియా మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం క్రికెట్ గ్రౌండ్, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో అనేక ఆసక్తికర కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మరింత చైతన్యం రేపనుందన్నారు. ఈ విన్యాస్ ఫ్యానాయానా బ్రాండ్ స్టాయిలో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపనుందన్నారు. ఏదిమిది విశాలంగా పైగా భారతదేశంలో రంగులు, డిజైన్ అవసరాలకు ఏషియన్ పెయింట్స్ ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా మైదానంలో వెలుపల ఒక బిలియన్ భారతీయులతో బ్రాండ్ అనుబంధాన్ని మరింత బలపరుచుకునే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

# పెరిగింది వయసే... అందం అస్సలే తగ్గలే...!

**సినిమా ఇండస్ట్రీలో స్టార్‌డమ్ అనేది ఒక్కోసారి కొన్ని ఏళ్లకే పరిమితం అవుతుంది. కానీ, కొందరు హీరోయిన్స్ ఉన్నారు. వయసు పెరుగుతున్నా వారి ఫేమ్, గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు. అద్భుతమైన నటన, డ్యాన్స్‌తో పాటు, కాలానికి అతీతమైన అందంతో ఈ తరం హీరోయిన్స్‌కి సైతం గట్టి పోటీ ఇస్తున్నారు. 90ల నుంచి ఇప్పటిదాకా తమ నటనతో, స్క్రీన్ ప్రజెన్స్‌తో ఆడియన్స్‌ని ఇంప్రెస్ చేస్తూనే ఉన్నారు. బాలీవుడ్‌లో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్న ఆ బ్యూటీస్ లిస్ట్ చూద్దాం.**



49 ఏళ్ల వయసులోను ఐశ్వర్య రాయ్ బచ్చన్ అందం మాటల్లో వర్ణించలేం. మిస్ వరల్డ్ (ప్రపంచ సుందరి) కిరీటం నుంచి మొదలైన ఆమె ప్రయాణం ఇప్పటికీ కొనసాగుతోంది. ఆమె కేవలం బాలీవుడ్‌లోనే కాదు. సౌత్ ఇండియన్ సినిమాల్లోను ఇంపార్టెంట్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ముఖ్యంగా, 'పొన్నియిన్ సెల్వన్' సిరీస్‌లో ఆమె పోషించిన నందిని పాత్ర ఆమెకు మరింత క్రేజ్ తెచ్చిపెట్టింది.

50 ఏళ్లు దాటినా, మాధురీ దీక్షిత్ జోరు ఏమాత్రం తగ్గలేదు. డ్యాన్స్, ఎమోషన్స్, యాక్టింగ్ స్కిల్స్‌లో ఈ తరం యంగ్ హీరోయిన్స్‌ని సైతం డామినేట్ చేసే సత్తా ఆమె సొంతం. 90ల్లో ఆమె ఇన్‌ఫ్లుయెన్స్ ఒక రేంజ్‌లో ఉండేది. ఇప్పటికీ మాధురీ సిల్వర్‌స్క్రీన్‌పై, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో తన టాలెంట్‌ను ప్రూవ్ చేసుకుంటూనే ఉంది.

52 ఏళ్ల టబు, ఇప్పటికీ బాలీవు డ్‌లో మంచి డిమాండ్ ఉన్న నటి. లేడీ ఓరియెంటెడ్ రోల్స్ సైతం ఆమెను వెతుక్కుంటూ వస్తాయి. ముఖ్యంగా, హిందీ 'దృశ్యం 2' సినిమాలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి.

40ల్లో ఉన్న ప్రియాంక చోప్రా కెరీర్ గ్రాఫ్ ఇంకా పైకి ఎగురుతూనే ఉంది. హాలీవు డ్‌లో ఇప్పటికే చాలా సక్సెస్‌ఫుల్ ప్రాజెక్ట్స్ చేసింది. ఆమె ప్రొఫెషనల్ జర్నీ ఇంకా పీక్‌కి చేరలేదనే ఆమె అభిప్రాయం. గ్లోబల్ స్టార్‌గా ఆమె పేరు మారుమోగుతోంది.

47 ఏళ్ల వయసులోనూ సుస్మితా సేన్ స్క్రీన్ అట్రాక్షన్ తగ్గలేదు. మిస్ యూనివర్స్ (విశ్వ సుందరి) కిరీటం గెలిచిన ఆమె, వ్యక్తిగత జీవితంలో హెల్త్ ఇష్యూస్‌తో, రిలేషన్‌షిప్ సమస్యలతో పోరాడినా, ఆమె తన నటనతో, ఆటిట్యూడ్‌తో ఎప్పుడూ ఆకట్టుకుంటూనే ఉంటుంది. 'ఆర్య' వెబ్ సిరీస్ ఆమె కెరీర్‌కి కొత్త టర్న్ ఇచ్చింది.

90ల్లో స్టార్ హీరోయిన్‌గా అలరించిన రాణీ ముఖర్జీ ఇప్పటికీ తన పవర్ ఏంటో చూపిస్తోంది. ఆమె నటించిన 'మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే' సినిమాకు అద్భుతమైన స్పందన వచ్చింది. కథలో ఉండే ఎమోషనల్ గ్రిప్‌ను తన నటనతో చాలా బాగా చూపించారని విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె చిరునవ్వుకు అభిమానులు ఇప్పటికీ ఫిదా అవుతూనే ఉన్నారు.

42 ఏళ్ల వయసులోనూ కరీనా కపూర్ చాలా వైబ్రెంట్‌గా ఉంది. కెరీర్ చాలా బాగా సాగుతోంది. పెద్ద స్క్రీన్‌పై అద్భుతమైన నటనతో పాటు, సోషల్ మీడియాలో తన వర్కౌట్ వీడియోలను పంచుకుంటూ ఫిట్‌నెస్ ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుంది.

50 ఏళ్లకు చేరువైనా శిల్పా శెట్టి సినిమాల్లో, కొత్త ప్రాజెక్ట్స్‌లోనూ నిలకడగా ఉంది. త్వరలో వెబ్ సిరీస్‌ల ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి రెడీ అవుతుంది. ఆమె విజయం, ఉత్సాహం వయసుతో పాటు తగ్గకపోవడం ఆమె డైనమిజాన్ని చెబుతోంది. ఫిట్‌నెస్ విషయంలో ఆమె ఒక బెంచ్‌మార్క్ సెట్ చేసింది.

## 6నెలలు కనిపించని ప్రభాస్... అసలు ట్విస్ట్ ఇదే

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు పలు భారీ సినిమాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. తన చేతిలో ప్రస్తుతం 'కల్కి 2898 ఎడి', 'రాజా సాబ్' వంటి బడా ప్రాజెక్టులు ఉన్నాయి. అయితే, ఈ మధ్యనే అభిమానులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సెన్సేషనల్ ప్రాజెక్ట్ 'స్పిరిట్', దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో అధికారికంగా అనౌన్స్ అయ్యింది. ఈ కాంబినేషన్ అనౌన్స్ అయినప్పటి నుంచీ సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. మరి ఈ సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తుండగా, ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభాస్ ఒక షాకింగ్ స్టెప్ తీసుకున్నట్టు ఇప్పుడు సినీ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది.

వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం, 'స్పిరిట్' సినిమాలోని తన పాత్రకు సంబంధించిన లుక్ కోసం ప్రభాస్ సుమారు 6 నెలల పాటు బయట కనిపించకూడదు అని నిర్ణయించుకున్నారట. ఈ వార్త బయటకు రాగానే అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. సాధారణంగా హీరోలు సినిమా షూటింగ్‌ల మధ్య ఇతర ఈవెంట్లలో, ప్రైవేట్ వేడుకల్లో కనిపిస్తుంటారు. కానీ, ఒక పాత్ర కోసం ఏకంగా 6 నెలల పాటు ప్రజా సమక్షంలో కనిపించకుండా ఉండటం అనేది చాలా అరుదైన, కఠినమైన నిర్ణయం.

ఈ నిర్ణయం వెనుక ప్రధానంగా సందీప్ రెడ్డి వంగా విజన్ ఉందని అందరికీ తెలిసిందే. సందీప్ తన సినిమాల్లో హీరోలను చాలా ప్రత్యేకమైన, మునుపెన్నడూ చూడని విధంగా చూపించడంలో దిట్ట. 'స్పిరిట్' కోసం కూడా ప్రభాస్ లుక్‌ను చాలా స్పెషల్‌గా, విభిన్నంగా డిజైన్ చేశాడని, ఆ లుక్ పర్ఫెక్షన్ కోసం ప్రభాస్ ఈ త్యాగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా గత సినిమాలు చూస్తే.. ఆయన తన హీరోలకు ఇచ్చే మేకోవర్ ఎంత ప్రత్యేకంగా ఉంటుందో అర్థమవుతుంది. 'అర్జున్ రెడ్డి'లో విజయ్ దేవరకొండ, 'యానిమల్'లో రణబీర్ కపూర్ లుక్స్‌ను వంగా డిజైన్ చేసిన తీరు అద్భుతం. ఇప్పుడు ప్రభాస్‌కు కూడా ఒక స్పెషల్ లుక్‌ను లాక్ చేశాడట. ఆ లుక్‌కు సంబంధించిన సస్పెన్స్, దాని కోసం ప్రభాస్ తీసుకున్న ఈ స్టెప్ అభిమానుల్లో సినిమాపై మరింత ఉత్కంఠను పెంచుతోంది.



ప్రభాస్ తన కెరీర్ ప్రారంభం నుంచీ పాత్రల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడతారని తెలిసిందే. 'బాహుబలి' కోసం ఏళ్ల తరబడి ఒకే సినిమాకు అంకితమవ్వడం, దాని కోసం దేహాన్ని మార్చుకోవడం చూశాం. ఇప్పుడు 'స్పిరిట్' కోసం 6 నెలల పాటు బయట కనిపించకుండా ఉండాలనే నిర్ణయం అతని పాత్ర పట్ల డెడికేషన్, వృత్తి పట్ల అంకితభావానికి నిదర్శనం.

'స్పిరిట్' సినిమా ఒక పూర్తిస్థాయి యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. ప్రభాస్ ఒక పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. సందీప్ రెడ్డి వంగా మార్క్ ఇంటెన్స్ మేకింగ్, ప్రభాస్ స్టార్‌డమ్ కలిస్తే, ఈ సినిమా ఒక సరికొత్త అనుభూతిని అందిస్తుందని భావిస్తున్నారు. ఈ '6 నెలల అజ్ఞాతవాసం' అనే వార్త సినిమాకు సంబంధించిన క్రేజ్‌ను మరింత పెంచింది. ప్రభాస్ లుక్ ఎలా ఉండబోతోంది, సందీప్ రెడ్డి వంగా విజన్ ఏంటి అనే దానిపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## క్యూట్ లుక్స్‌లో ఇస్మార్ట్ బ్యూటీ



హిట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్న నిధి అగర్వాల్.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆమె లేటెస్ట్ ఫొటోస్ వైరల్ అవుతున్నాయి. తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ సోషల్ మీడియాను షేక్ చేయడంలో ముందువరుసలో ఉంటుంది ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్. ఎంతో అందంగా రెడీ అయి లేలేత ప్రాయాన్ని కెమెరాలో బంధించి ఆ ఫోటోలను తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేస్తూ నిత్యం ట్రెండ్ అవుతూ ఉంటుంది. అలా ఆమె షేర్ చేసిన ఫొటోల్లో అందాల నిధిని చూసి కుర్రకారు రెచ్చిపోతుంటారు. ఈ అందాన్ని, లేలేత ప్రాయాలు చూసి ఎంజాయ్ చేసేవారు బోలెడంత మంది. ప్రస్తుతం ఆమె ఫొటోస్ కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమా ఛాన్సుల కోసం తెగ కష్టపడుతున్న ఈ అందాల నిధి.. రీసెంట్ గా పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన హరిహర వీరమల్లు సినిమాతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ప్రస్తుతం మారుతీ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రాబోతున్న రాజాసాబ్ సినిమాలో కూడా నటిస్తోంది. మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత సినిమాల్లో అడుగుపెట్టింది నిధి అగర్వాల్. 2017లో 'మున్నా మైఖేల్' అనే హిందీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ తర్వాత 'సవ్యసాచి' సినిమాతో టాలీవుడ్ గడప తొక్కింది. నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమా ఆశించిన ఫలితం రాబట్టనప్పటికీ నిధి అందం, అభినయానికి తెలుగు ప్రేక్షక లోకం ఫిదా అయింది. దీంతో దర్శకనిర్మాతల కన్ను ఆమెపై పడింది. ఆ తర్వాత పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసి ఊహించని రేంజ్ లో క్రేజ్ కొట్టేసింది ఈ సోయగాల బుట్ట. ఈ మూవీ సక్సెస్ తో నిధి ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది. అయితే ఆ తర్వాత సినీ ఆఫర్స్ వచ్చినప్పటికీ ఆమె కెరీర్ పెద్దగా టర్న్ తీసుకోలేదు. దీంతో కెరీర్ పట్ల చాలా శ్రద్ధ తీసుకుంటూనే.. సోషల్ మీడియాలో కూడా తన అందాలతో హంగామా చేస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటోంది నిధి. నిధి అందాల ప్రవాహానికి సోషల్ మీడియా షేక్ అవుతోంది. అమ్మడి ఫొటోస్ వచ్చాయంటే చాలు నెటిజన్లు తెగ షేర్ చేసుకుంటున్నారు. అలా సినిమాల్లో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించింది ఈ ఇస్మార్ట్ బ్యూటీ. ఇప్పుడైతే ఈ భామ ఆశలన్నీ రాజాసాబ్ సినిమాపైనే ఉన్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044